ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

అమరావతి fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-9-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 219, పేజీలు : 12 వెల : 6.50


పోలీసుల అదుపులో చర్ల ఎల్‌ఓఎస్ రజిత

రామ్‌నాథ్ కోవింద్‌కు జడ్‌ప్లస్ భద్రత

9లో

# భారత్ జోడో ఘుయా

## దేశాన్ని బలికానివ్వను

కాంగ్రెస్ శ్రేణులను ఉత్తేజపరచి, దేశంలో పార్టీకి కొత్త జవసత్వాలు కల్పించే లక్ష్యంతో అగ్రనేత రాహుల్ గాంధీ 'భారత్ జోడో' సుదీర్ఘ పాదయాత్ర కన్యాకుమారిలో ప్రారంభించారు. పార్టీ అధ్యక్ష ఎన్నికలు రానున్న తరుణంలో ఆరంభించిన ఈ యాత్ర విశేషమైన ఆదరణ పొందవచ్చని భావిస్తున్నారు.



కన్యాకుమారిలో బుధవారం 'భారత్ జోడో' యాత్రను ప్రారంభిస్తున్న రాహుల్ గాంధీ. చిత్రంలో తమిళ సిఎం స్టాలిన్, రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లోట్ తదితరులు

విద్వేషం, హింసను కట్టడిచేసే తరుణం ఇదే

**భారత్‌జోడోయాత్రను కన్యాకుమారిలో ప్రారంభించిన రాహుల్**

**తొలుత శ్రీపెరంబుదూరులో రాజీవ్‌గాంధీకి ఘనంగా నివాళులు**

పౌర సంఘాల అణచివేతను అరికడదాం

పాల్గొన్న తమిళ సిఎం స్టాలిన్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రులు, చిదంబరం, శశిథరూర్ ప్రభృతులు

12 రాష్ట్రాలు, రెండు యుటిల మీదుగా సాగనున్న యాత్ర

**కన్యాకుమారి, సెప్టెంబరు 7:** దేశవ్యాప్తంగా 12రాష్ట్రాలపరిధిలో 3570 కిలోమీటర్లమేర నిర్వహించనున్న భారత్‌జోడో యాత్రను కాంగ్రెస్ పార్టీ అట్టహాసంగా ప్రారంభించింది. వచ్చే సార్వత్రిక ఎన్నికలకుగాను పార్టీ కేడర్‌ను మొత్తం ఉత్తేజపరిచేదిశగా ఈ భారత్‌జోడో యాత్రను తమిళనాడులోని కన్యాకుమారినుంచి జమ్ముకాశ్మీర్‌వరకూ నిర్వహించ నున్న సంగతి తెలిసిందే. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్, రాజస్థాన్‌ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, చత్తీస్‌ఘర్ ముఖ్యమంత్రి భూపేష్‌భాగెల్‌లు ఖాదీతో తయారుచేసిన జాతీయ జెండాను కాంగ్రెస్‌నేత ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి అందచేయడంద్వారా భారత్‌జోడో యాత్రను ప్రారంభించారు. గాంధీ ఈ జాతీయ పతాకాన్ని సేవాదళ్ కార్యకర్తలకు అందచేసారు. సేవాదళ్ ≫2

# మంత్రుల తీరు ఇలాగేనా?



- అసంతృప్తి ప్రకటించిన సిఎం జగన్
- అవసరమైతే కొందరిని తొలగిస్తానని హెచ్చరిక
- మంచిని చెప్పలేనివారికి మంత్రి పదవులెందుకని చురకలు
- 15 నుంచి అసెంబ్లీ సమావేశాలు
- నెల్లూరు, కర్నూలు, విజయనగరం, ప.గో జిల్లాల్లో శాశ్వత లోక్ అదాలత్‌లు

**విజయవాడ,సెప్టెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి చిత్తశుద్ధితో పని చేస్తోందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఆయా మంత్రిత్వశాఖలు ద్వారా మనం చేస్తున్న పనులు గత మూడేళ్ల ప్రభుత్వ పరిపాలనలో ప్రజాసంక్షేమానికేనన్నారు. జాతీయ స్థాయిలో సంక్షేమాభివృద్ధిలో మనం ముందున్నామన్నారు. ఇటువంటి సందర్భంలో విపక్షాలు ప్రజలను పక్కదోవ పట్టించేందుకు అనేక కువిమర్శలు చేస్తున్నాయన్నారు.వారి విష్ప్రచారంపై తిరిగి దీటైన స్థితిలో మంత్రులు ప్రతి విమర్శలు చేయాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచినుంచి ప్రజలదృష్టి మరలించేందుకు లిక్కరు సిండికేట్లో మంత్రుల పాత్ర ఉందని,సంక్షేమ కార్యక్రమాలు అమలు కావడం లేదని విపక్షాలు ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తున్నాయన్నారు.మంత్రులపై ఆరోపణలు వచ్చినా స్పందించరా అని ప్రశ్నించారు.మద్యం దుకాణాల నిర్వహణకు సంబంధించి అసంబద్ధ ప్రచారం చేస్తుంటే మీరు మాట్లాడరా? అంటూ సీఎం జగన్ మంత్రులపై మండిపడ్డారు.అవసరమైతే ఇద్దరు,ముగ్గురు మంత్రులను మార్చడంలో ఏ మాత్రం వెనుకంజవేయనని హెచ్చరించారు.ప్రతి విషయంలోను నేనే స్పందించాలా? మీకు బాధ్యతలేదా అంటూ మండిపడ్డారు.
మనం ప్రజలకు మంచి చేస్తున్నామన్నారు.నిస్వార్ధంగా,అవినీతికి తావులేకుండా, పారదర్శకంగా పనిచేస్తున్నామన్నారు. ఆ నిజాన్నే మంత్రులు నిర్భయంగా ప్రజలకు చెప్పాలన్నారు.ఈ విషయంలో మంత్రులు నోరు మెదపాలని,మౌనంగా ఉంటే ఉపేక్షించేది లేదన్నారు.చేసిన మంచిని చెప్పలేని వారికి మంత్రి పదవులేందుకని ప్రశ్నించారు.మంత్రులు కచ్చితంగా ప్రజల మధ్యకు వెళ్లి ప్రభుత్వ విధానాలు, పథకాలు గురించి వివరించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రిమండలి సమావేశం జరిగింది.ఈ సమావేశ ప్రారంభ సందర్భంలో మంత్రులకు సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు. మంత్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు ప్రతిపక్షాలు చేస్తుంటే ఇద్దరు, ముగ్గురుతప్పించి ఎందుకు కౌంటర్ ఇవ్వరని ప్రశ్నించారు.ప్రతి ≫2

# పోలీస్‌స్టేషన్‌లో ఆత్మహత్యపై మెజిస్టీరియల్ విచారణ

మహేష్‌ది ఆత్మహత్యేనని నిర్ధారించిన పోలీసులు

నిజానిజాలపై స్పష్టత లేదన్న బంధువులు

సంచలనంగా మారిన మహేష్ డెత్ మిస్టరీ

**పాలకొండ, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజకవర్గం బూర్జ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం జరిగిన ఆత్మహత్యా సంఘటన ఇంకనూ అనుమానాలకు తావిస్తోంది. ఎల్‌ఎన్‌పేట మండలం కొమ్మువలస గ్రామానికి చెందిన మురపాక మహేష్ బూర్జ పోలీస్‌స్టేషన్‌లో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పాఠకులకు విదితమే. అయితే ఈ ఆత్మహత్యకాదని, పోలీస్ స్టేషన్‌లో ఏదో జరిగి వుంటుందన్న ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో జిల్లా అధికారులు ద్వారా బుధవారం మెజిస్టీరియల్ విచారణ జరిపించారు. ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు శ్రీకాకుళం ఆర్‌డిఓ బి.శాంతిశ్రీ, ఎస్సీఎస్టీ సెల్ డిఎస్‌పి బాలరాజు, శ్రీకాకుళం డిఎస్‌పి జివి.ప్రసాదరావులు ఈ విచారణకోసం పాలకొండ ఏరియా ఆసుపత్రికి చేరారు. మృతుడు మహేష్ తల్లితో మొదటిగా మాట్లాడి అనంతరం పోస్టుమార్టం నిర్వహిస్తున్న వైద్యాధికారులు, ఇతర మహేష్‌కుటుంబీకుల ద్వారా ఆరా తీశారు. అలాగే బూర్జ పోలీస్ సిబ్బందిని కూడా ప్రశ్నించినట్టు తెలిసింది. అయితే ఈ విచారణ సమయంలో ఎవరినీ అనుమతించకపోవడం సంచలనం రేపిన పోలీస్‌స్టేషన్ ఆత్మహత్య వుదంతం వెలుగుచూడలేదు. రోజుకోలా మిస్టరీలా మారుతోంది. ఇదిలా వుండగా పోలీస్ విచారణ చేపట్టి బయటకు వెల్లడించిన విషయాలు ఒకటి కాగ, బూర్జ పోలీస్ స్టేషన్‌లో జరిగిన విషయం మరోవిధంగా వున్నట్టు తేటతెల్లమవుతోంది.

**మహేష్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు : డిఎస్‌పి బాలరాజు**

పాలకొండ ఏరియా ఆసుపత్రిలో డిఎస్‌పి బాలరాజు కాసేపు విలేకర్లు అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. మహేష్ భార్య శ్రీదేవి ఈనెల 4వ తేదీన ఆత్మహత్యకు పాల్పడడం, శ్రీదేవి తల్లిదండ్రులు భర్త మహేష్‌కారణంగా మరణించిందని ఫిర్యాదు చేసిందని తెలిపారు. ఈ కోణంలో మహేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. ఈనెల 6వ తేదీ మంగళవారం మహేష్ తన తల్లితో పాటు కేసు ఏమైందో తెలుసుకుందామని వచ్చాడని, కాసేపు పోలీసులు విచారణ చేపట్టిన తరువాత తన తల్లికి చెప్పి బాత్‌రూంకు వెళ్లి, పోలీస్‌స్టేషన్‌లో వున్న బాత్‌రూం శ్లాబ్‌హుక్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని స్పష్టం చేశారు. అయితే విషమపరిస్థితిలో వున్న మహేష్‌ను పాలకొండ ఏరియా ఆసుపత్రికి తల్లితో పాటు పోలీస్ సిబ్బంది తీసుకువచ్చారని చికిత్స పొందుతూ మరణించినట్టుగా డిఎస్‌పి తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నామన్నారు. మిగిలిన వివరాలు త్వరలో ప్రకటిస్తామని చెప్పి వెళ్లిపోయారు.

**పోలీస్‌స్టేషన్‌లో ఏం జరిగినట్టు?**

అసలు మిస్టరీ ఇక్కడే మొదలైంది. మృతుడు మహేష్‌పై కేసు నమోదు చేసి రెండు రోజుల పాటు విచారణ చేస్తున్నట్టుగా బంధువుల ద్వారా తెలిసింది. అయితే ఈ విచారణలో తల్లి లేనట్టుగా ముందు తెలిసింది. కానీ పోలీసులు మహేష్‌తో పాటు తల్లి అక్కడే వుందని వెల్లడించారు. ఏది నిజం..ఏది అబద్ధం. సంపూర్తిగా స్పష్టత ఇవ్వలేకున్న పోలీసుల వాంగ్మూలాలపై ఇప్పటికీ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరణించిన మహేష్ దళితుడు కావడంతో పోలీసులు ఎక్కడ ఉద్రిక్తత వాతావరణ నెలకొంటుందోనన్న ముందస్తు జాగ్రత్తతో మొత్తం పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం పోలీస్ బలగాలను ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేయడం ఈ ఆత్మహత్య ఉదంతంపై మరింత అనుమానాలకు బలం చేకూరుతున్నాయి.

# ట్రిపుల్ ఐటి విద్యార్థిని ఆత్మహత్య

**శ్రీకాకుళం క్రైం, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం ఎస్.ఎం. పురంలోని ట్రిపుల్ ఐటీలో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. పియుసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని బవిరి వశిష్ట రోషిణి (17) మధ్యాహ్నం పన్నెండున్నర సమయంలో వసతి గృహంలో ఫ్యాన్‌కి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తోటి విద్యార్థినులు తెలిపారు. పరీక్షలు సక్రమంగా రాయనందున తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు స్నేహితులు చెబుతున్నారు. విద్యార్థిని స్వస్థలం విజయనగరం జిల్లా సాలూరుగా పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు.

# తరగతి గదిలో విద్యార్థిని దుర్మరణం

## గుండెపోటే కారణం

**వింజమూరు,సెప్టెంబరు 7,ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరులోని జడ్పీ హైస్కూల్లో తరగతిగదిలోనే ఒక విద్యార్థిని గుండెపోటుతో దుర్మరణం చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలిపిన వివరాల మేరకు సాజిదా (12) 7వ తరగతి సి సెక్షన్‌లో చదువుతోంది. మధ్యాహ్నం భోజనం అనంతరం తరగతిగదిలో ఉపాధ్యాయుడు పాఠం చెబుతు ప్రశ్నలను అడుగుతున్న సమయంలో అకస్మాత్తుగా సాజిదా పిడికిలి భిగిస్తూ కనిగుడ్లు తేలవేసి కిందపడిపోవడంతో ఫిట్స్ వచ్చాయనే ఉద్దేశంతో ఉపాధ్యాయులు తాళం చేవులను విద్యార్థిచేతిలో పెట్టి హుటా ≫2

# అక్టోబర్ 2 నుండి గ్రామ పంచాయతీ ఉద్యోగుల నిరవధిక సమ్మె

**విజయవాడ,సెప్టెంబరు 7,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో గ్రామ పంచాయితీ ఉద్యోగులు సమ్మెకు సంసిద్ధమయ్యారు. అక్టోబరు 2వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు ప్రకటించారు. 9 ప్రధాన డిమాండ్లతో పంచాయితీరాజ్ శాఖ కమీషనర్‌కు ఉద్యోగుల సంఘం సమ్మె నోటీసును పంపించింది.దీర్ఘకాలం నుంచి తాము న్యాయసమ్మతంగా చేస్తున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలేదని ఈ నోటీసులో పంచాయతీ ఉద్యోగుల సంఘం పేర్కొంది.సమస్యలను తక్షణపరిష్కారం చేయని పక్షంలో సమ్మెకు దిగుతామని హెచ్చరించింది.తమకు రావాల్సిన బకాయి జీతాలు చెల్లించి కార్మికుల కుటుంబాలను కాపాడాలని కోరింది,పంచాయితీ కార్మికులు,గ్రీన్ అంబాసిడర్లకు రూ.20వేల కనీసవేతనం చెల్లించాలని, నెలకు రూ.6వేల చొప్పున ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్స్‌ను ఇవ్వాలని,రక్షణ పరికరాలు, ఏకరూప దుస్తులు సకాలంలో అందించాలని,ప్రమాదంలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు రూ.10లక్షలు, సాధారణ మృతికి రూ.5 లక్షలు అందించాలని, పంచాయితీ కార్మికులను తొలగించడం ఆపేయాలని, ఉద్యోగ భద్రత కల్పించి, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది.ఈ సమ్మె విషయంలో ఎట్టి పరిస్థితుల్లో వెనక్కి తగ్గేది లేదని పంచాయతీ ఉద్యోగుల సంఘం హెచ్చరించింది.



ఉద్యోగ సంఘాల నాయకులతో మంత్రుల కమిటీ

# ఫలించని చర్చలు


## జిపిఎస్ పట్టుపైనే రాష్ట్ర ప్రభుత్వం, అంగీకరించని ఉద్యోగ సంఘాలు

**విజయవాడ,సెప్టెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** సిపిఎస్ రద్దుపై అసాధ్యాసాధ్యాలను గమనించకుండా తప్పు చేసామని విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, పురపాలకశాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ స్పష్టం చేసారు. సిపిఎస్‌కు వాగ్దానం చేసిన మాట వాస్తవమని,హామీ ఇవ్వలేదని బుకాయించే పని లేదన్నారు. అయితే ఈ హామీ ఆచరణలో సాధ్యం కావడం లేదని స్పష్టం చేసారు. సిపిఎస్ రద్దు అంశంపై ఏర్పాటైన మంత్రులకమిటీ అదే అంశంపై ఉద్యోగ సంఘాల నేతలతో చర్చలు జరిపింది. ఓపీఎస్ అమలుకు అంగీకరిస్తేనే తాము ఉద్యోగ సంఘాలు తెగేసి చెప్పాయి. ఉద్యోగ సంఘాలు చర్చలకు రాకుంటే వారు సిపిఎస్‌నే కోరుకుంటున్నారని భావించాల్సి వుంటుందని మంత్రి బొత్సా సత్యనారాయణ స్పష్టం చేసారు.
ఈ విషయంలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని తాను తీసుకుంటానని తెలిపారు.దాంతో ఏపీజెఎసి అమరావతి, ఎపిసిపిఎస్ యూఎస్.ఏపీ సిపిఎస్ ఈఏ సంఘాలు సమావేశాలు ప్రభుత్వంతో చర్చలకు రాలేదు. సమావేశం ముగిసిన తరువాత మంత్రి బొత్స మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగి రిటైర్ట్అయ్యాక కనీసంరూ.10వేలు పెన్షన్ ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఉద్యోగివారి భాగస్వామికి ప్రమాదబీమా, హెల్త్‌కార్డు సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఉద్యోగి చనిపోయినా స్పౌజ్‌కు ఫించను సదుపాయం ఇస్తామని ఉద్యోగులతో చెప్పామన్నారు. అయితే ≫2

## కరోనా సమాచారం

| |
|---|
| ప్రపంచంలో |
| మొత్తం బాధితులు 61.15 కోట్లు |
| మరణాలు-65.07 లక్షలు |
| దేశంలో |
| తాజా కేసులు - 5368 |
| మరణాలు - 16 |
| తెలంగాణలో |
| తాజా కేసులు- 152 |
| మృతులు -0 |

# దళితుల ప్రాణాలకు ఏదీ రక్షణ?




మృతుడు కరుణాకర్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న లోకేష్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ విమర్శ

ముసునూరు ఘటనలో మృతుడు కరుణాకర్ కుటుంబానికి పరామర్శ

ఆస్తి తాకట్టుపెట్టిన దస్తావేజులు విడిపించి మృతుని భార్యకు అప్పగింత

**అమరావతి,సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని సిఎం జగన్‌ను ప్రశ్నిస్తున్న ఎస్సీలు తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. పేదలెందరినో హతమార్చిన రాజారెడ్డి రాజ్యాంగాన్ని ఎపిలో ఇపుడు ప్రభుత్వం అమలు చేస్తోందని ఆయన దుయ్యబట్టారు.. బుధవారం నెల్లూరుజిల్లా కావలిలో నారా లోకేష్ పర్యటించారు.. అధికారపార్టీ నేతలవేధింపులతో ముసునూరులో దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ ఆత్మహత్య చేసుకున్న విషాదం తెలిసిందే.
దీంతో మృతుడు కరుణాకర్ కుటుంబాన్ని లోకేష్ బుధవారం పరామర్శించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రానికే నేర రాజధానిగా నెల్లూరును ఇప్పటి ప్రభుత్వం తయారు చేస్తోందన్నారు. సిఎం జగన్ పాలనలో రాష్ట్రంలో దళితుల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందన్నారు.. దళితులను హతమార్చి, హింసించిన ఏ ఒక్క కేసులోనూ వైఎస్సార్సీ నేతలకు శిక్ష పడలేదని అన్నారు. పైగా దళితులను చంపేవారికే వైఎస్సార్సీలో ఉన్నత పదవులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత నెల్లూరులో క్రైమ్ రేటు పెరిగిందన్నారు. మృతుడు కరుణా ≫2



# షార్ నుంచి ఇక ప్రైవేటు రాకెట్లు

## రెండు కంపెనీలతో ఇస్రో ఒప్పందం

**శ్రీహరికోట (తడ), సెప్టెంబరు7 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రైవేటు రాకెట్ల ప్రయోగాలకు అతి త్వరలోనే శ్రీకారంచుట్టనుంది. ఇస్రో అనుబంధ సంస్థ న్యూ స్పేస్ ఇండియా తాజాగా హెచ్‌ఎఎల్, ఎల్‌అండ్‌టీ సంస్థలతో ఏకంగా ఐదు పీఎస్‌ఎల్‌వీ రాకెట్ల తయారీ, ప్రయోగాల కాంట్రాక్టు కుదుర్చుకుంది. రూ.860 కోట్ల వాణిజ్య ఒప్పందం ఖరారైనట్లు తెలుస్తోంది. పూర్తి స్థాయిలో పీఎస్‌ఎల్‌వీ రాకెట్ల తయారీని ప్రైవేటు సంస్థలు చేపట్టడం ఇదే మొదటిసారి కానుంది. గతంలోనూ ఇస్రో పలురాకెట్ల తయారీలో ప్రైవేటు సహకారాన్ని తీసుకున్న సందర్భాలు ఉన్నాయి. అయితే కేవలం ప్రైవేటు సంస్థలతోనే రాకెట్లు తయారు చేసి మన అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి ప్రయోగించడాన్ని కీలక మలుపుగా పేర్కొంటున్నారు. 2023 రెండో భాగంలో తొలి ప్రైవేటు రాకెట్ ప్రయోగం జరిపే అవకాశాలు ఉన్నాయి. అంటే ఏడాదిలోగానే ఈ కీలక పరిణామం చోటుచేసుకోనుంది. అనంతరం ప్రతి ఆరు నెలల్లోగా ఒక్కో పీఎస్‌ఎల్‌వీ రాకెట్‌ను ప్రయోగించవచ్చని భావిస్తున్నారు. అవసరమైతే ఎస్ఎస్ఎల్వీ ≫2



రాహుల్ గాంధీ, తమిళ సిఎం స్టాలిన్



కన్యాకుమారిలో బుధవారం 'భారత్ జోడో' యాత్ర ప్రారంభోత్సవంలో పాల్గొన్న నేతలు

# భారత్ జోడో షురూ

≫ ఆధ్వర్యంలోనే ఈ యాత్రను దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోను పాలు పంచుకుంటారు. పార్టీలో అంతర్గతంగా కుమ్ములాటలుపెరిగిన తరుణంలో ఈ యాత్రను పార్టీ హైకమాండ్ నిర్ణయించింది. పార్టీ అధ్యక్ష ఎన్నికలు మరోవైపు అక్టోబరు 17వ తేదీ నిర్వహించనున్న తరుణంలో ప్రారంభించిన భారత్‌జోడో యాత్ర కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపింది. 12 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలమీదుగా ఐదునెలల పాటు ఈ యాత్రసాగుతుంది. తిరిగి ఎనిమిదవ తేదీ ఉదయం నుంచి గాంధీతోపాటు మరికొందరు సీనియర్ నాయకులు ఈ యాత్రనుప్రారంభిస్తారు. యాత్రకుముందు రాహుల్ శ్రీపెరం బూదూరులోని రాజీవ్‌గాంధీ స్మృతిస్థల్‌వద్ద నివాళి అర్పించారు. క్షేత్రస్థాయిలో పదికిలోమీటర్లమేర పాదయాత్రలు జరుగుతాయి. ఈనెల 11వ తేదీ కేరళకు యాత్ర చేరుతుంది. 18 రోజులపాటు రాష్ట్రంలోపర్యటించిన తర్వాత కర్ణాటకకు 30వ తేదీచేరుతుంది. 21రోజులపాటు కర్ణాటకలో పాదయాత్రనిర్వహించిన తర్వాత ఉత్తరాది రాష్ట్రాలకు బయలుదేరుతుంది. తిరువనంతపురం, కోచి నీలంబూర్, మైసూరు, బెళ్లారి, రాయ్‌చూరు, వికారాబాద్, నాందేడ్, జలగావ్, ఇండోర్, కోట, దౌసా, ఆల్వార్, బులంద్‌షహర్, ఢిల్లీ, అంబాలా, పఠాన్‌కోట్, జమ్ములలో నిర్వహించిన తర్వాత చివరిగా శ్రీనగర్‌కు చేరుతుంది. ర్యాలీప్రారంభం సందర్భంగా కన్యాకుమారిలో రాహుల్ మాట్లాడుతూ విద్వేషం, హింస పెచ్చుమీరిన తరుణంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, ప్రజల్లో అసహనం రెచ్చగొడుతున్నారని, ద్రవ్యోల్బణంపెరిగిందని, నిత్యావసర ధరలు చుక్కలనంటుతున్నాయని, ఈతరుణంలో ఎన్‌డిఎ పాలన యంత్రాంగం చేస్తున్న లోపాలను, తప్పులను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు, ప్రజాసమస్యలను కూడా అవగానచేసుకుని సమస్యలు పరిష్కరించేదిశగా పార్టీని కార్యోన్ముఖులను చేయాలన్నదే ప్రధాన లక్ష్యమని రాహుల్‌పేర్కొన్నారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్‌మాట్లాడుతూ ప్రధానిమోడీ దేశప్రజలను ప్రేమించాలని, సోదరసమానత్వం పెంపొందించాలని, శాంతిసామరస్యాలను పెంచాలని, హింసను ప్రోత్సహించవద్దని సూచించారు. అయితే ఇప్పటివరకూ ప్రధాని ఆదిశగా చర్యలుచేపట్టలేదని, విభజన విద్వేష రాజకీయాలే కొనసాగుతున్నాయన్నారు. మతంపేరిట, కులంపేరిట రాజకీయాలు తగదన్నారు. ఈ తీరును కట్టడిచేయకపోతే అంతర్యుద్ధానికి బీజం పడుతుందని గెహ్లోత్ అన్నారు. మన మూడురంగుల జాతీయ జెండా సర్వమత సమానత్వాన్ని ప్రతిపాదిస్తోందని, అయితే ఈనాడు ఈ జెండాపైనా దాడులకు పాల్పడుతున్నారని రాహుల్ కన్యాకుమారి ర్యాలీలో అన్నారు. భారత్‌ను సమిష్టిగా సమైక్యంగా ఏకతాటిపైకి తెచ్చేందుకు ఒక శక్తి రూపొందిందని, లక్షలాది మంది ప్రజలు కూడా నేడు అదే కోరుతున్నారని తగిన కార్యాచరణను తక్షణమే అమలు చేయాలని కోరుతున్నారని రాహుల్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారత్‌జోడోయాత్ర దేశంలో జరుగుతున్న రెండో స్వాతంత్ర్య సంగ్రామం అని మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరం అన్నారు.



గాంధీ మండపం వద్ద ర్యాలీనుద్దేశించి మాట్లాడుతూ భారత్‌జోడో యాత్రను విమర్శించే ప్రబుద్ధులకు స్వాతంత్ర్యసంగ్రామంలో పాల్గొన్న సందర్భాలు లేవని, పనిచేయి లేదా చావు అన్న సిద్ధాంతంతో ముందుకుపోతున్నామని అన్నారు. విభజనశక్తులు ఓటమి పాలయ్యేంతవరకూ మా పోరాటం ఆగేదిలేదన్నారు. కాంగ్రెస్‌నేత శశిథరూర్ మాట్లాడుతూ ఈ యాత్ర భారత్‌జోడో యాత్రమాత్రమే కాదని, కాంగ్రెస్‌ను కూడా ఉత్తేజపరిచి కాంగ్రెస్‌జోడో యాత్రగా రెండువిధాలుగా దేశంలో కొనసాగుతుందని పేర్కొన్నారు. పార్టీని క్షేత్రస్థాయినుంచి పునరుత్తేజపరిచేందుకు ఈ యాత్ర తోడ్పాటునిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా 200కిపైగా ఉన్న పౌరసంఘాలు కాంగ్రెస్ నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్రకు మద్దతివ్వాలనికోరాయి. స్వరాజ్ ఇండియా యోగేంద్ర యాదవ్, చిత్రనిర్మాత ఆనంద్‌పట్వర్ధన్, సెక్యూరల్‌ఫ్రంట్‌ప్రతినిధి అనల్ సద్‌గోపాల్; హక్కుల కార్యకర్త అంజలి భరద్వాజ్, థియేటర్ నిర్మాత అనురాధాకపూర్, ప్రముఖ జర్నలిస్టు మృణాల్ పాండే, మాజీ ఎంపి ధరమ్‌వీర్‌గాంధీ, మాజీ ఐఎఎస్ అధికారులు అభిజిత్ సేన్‌గుప్తా, సుజాతారావులు కూడా ఈ విజ్ఞప్తిచేసారు. రాజ్యాంగ విలువలను పరిరక్షించేందుకు , ప్రజాస్వామ్య ప్రమాణాలను సంరక్షించుకునేందుకే ఈ యాత్రను కొనసాగిస్తున్నామని, పౌరహక్కుల సంఘాలపై ఒక వ్యూహాత్మకమైన దాడి జరుగుతోందని వీరంతా తమ ప్రకటనలో ధ్వజమెత్తారు. యాత్రలో పాల్గొంటున్న వారిని భారత్ యాత్రీస్, అతిథి యాత్రాస్, ప్రదేశ్ యాత్రీస్, వలంటీర్‌యాత్రీస్‌గా వర్గీకరించారు. 'అడుగులో అడుగేద్దాం దేశాన్ని రక్షించుకుందాం' అన్న నినాదంతో ఈ యాత్రను ప్రారంభిస్తున్నట్లు రాహుల్ వెల్లడించారు. యాత్రలో సీనియర్‌కాంగ్రెస్ నాయకులు ఆనంద్‌శర్మ, చిదంబరం, జైరామ్‌రమేష్, సి.వేణుగోపాల్, శశిథరూర్, ముఖ్యమంత్రులు భూపేష్ భాగెల్, అశోక్‌గెహ్లోత్‌లతోపాటు పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, పిసిసి అధ్యక్షులు పలువురు పాల్గొన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:07/09/22

| DAY - SINGAM SERIES Dr No:151 | DAY - KUIL SERIES Dr No:151 |
|---|---|
| 1st Prize Rs.100000/- 157979 | 1st Prize Rs.100000/- 926582 |
| 2nd Prize Rs.7000/- 05230 | 2nd Prize Rs.7000/- 57785 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09432 12907 21214 34098 36816 | 18057 22267 27685 34258 47242 |
| 50265 59406 66631 69147 83605 | 73273 74500 75156 92501 94844 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1331 2661 2841 4340 5308 5641 6082 | 0750 2092 3099 3766 5316 5462 5839 |
| 6770 7581 7652 | 6131 7274 9060 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0278 1134 2303 5782 6840 7349 7382 | 4335 4685 5436 5987 6585 6811 7422 |
| 7431 8123 8735 | 7841 8466 9867 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0001 0841 2219 3728 5505 7260 8916 | 0070 1553 3102 4352 5375 6782 8433 |
| 0052 0912 2278 4352 6008 7268 8946 | 0121 1924 3298 4368 5448 6889 8439 |
| 0119 0935 2366 4417 6012 7379 8991 | 0297 1965 3459 4369 5488 7044 8447 |
| 0268 0968 2567 4424 6019 7449 9141 | 0342 2073 3487 4450 5576 7123 8707 |
| 0290 0979 2858 4431 6026 7493 9348 | 0436 2216 3504 4694 5796 7192 8735 |
| 0394 1002 2893 4623 6145 7540 9599 | 0501 2335 3613 4702 5860 7459 8774 |
| 0435 1272 2988 4643 6161 7619 9658 | 0557 2532 3812 4733 5883 7584 9136 |
| 0535 1493 3138 4951 6230 7639 9782 | 0574 2533 3819 4878 5975 7598 9142 |
| 0592 1505 3208 4982 6237 7683 9845 | 0596 2563 3910 4890 6236 7813 9322 |
| 0692 1534 3223 5051 6319 8198 9962 | 1189 2574 3982 4902 6349 8020 9626 |
| 0718 1547 3225 5247 6538 8292 | 1309 2654 4053 4915 6440 8051 |
| 0726 1892 3291 5326 6688 8335 | 1469 2657 4090 4970 6453 8196 |
| 0768 2066 3422 5366 6707 8371 | 1482 2954 4158 5084 6459 8302 |
| 0806 2137 3477 5400 6737 8518 | 1506 2962 4177 5246 6499 8324 |
| 0831 2217 3714 5503 6852 8788 | 1515 3044 4272 5251 6657 8415 |

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:07/09/22

| DAY - ROSA SERIES Dr No:151 | DAY - DEER SERIES Dr No:151 |
|---|---|
| 1st Prize Rs.100000/- 412495 | 1st Prize Rs.100000/- 723243 |
| 2nd Prize Rs.7000/- 85815 | 2nd Prize Rs.7000/- 37282 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14991 31573 46252 53561 57335 | 16049 33327 52548 64587 66110 |
| 67458 71459 80549 84416 89882 | 70703 81231 89188 92826 94561 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2558 3641 3916 4104 4491 4598 5391 | 2265 3178 3637 4060 4756 7032 7233 |
| 6353 6528 9329 | 7540 8452 8507 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0658 1496 1654 2382 6570 7022 7941 | 0642 0823 1244 1606 2040 2323 3618 |
| 8043 9063 9347 | 5012 8544 8779 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0052 1394 2994 4486 5796 7620 9384 | 0109 1257 3236 4584 5870 7378 9058 |
| 0180 1583 3036 4893 5835 7683 9408 | 0322 1319 3269 4620 6302 7387 9255 |
| 0181 1653 3309 4967 5912 7794 9419 | 0375 1443 3334 4686 6410 7421 9292 |
| 0203 1754 3605 5189 5947 7945 9452 | 0625 1623 3339 4826 6420 7495 9306 |
| 0368 1772 3759 5215 6101 8293 9601 | 0700 1778 3424 4855 6602 7531 9390 |
| 0496 1807 3787 5242 6161 8305 9645 | 0747 1798 3489 5147 6624 7740 9419 |
| 0620 1843 3875 5303 6496 8618 9667 | 0836 1957 3609 5280 6628 7903 9479 |
| 0634 2129 4112 5317 6861 8669 9767 | 0841 1967 3702 5291 6662 7963 9517 |
| 0735 2200 4220 5340 6874 8682 9858 | 0873 2257 3871 5322 6743 7979 9852 |
| 0869 2203 4241 5400 7033 8810 9880 | 0892 2303 4004 5372 6760 8138 9911 |
| 0959 2480 4248 5418 7081 8860 | 0981 2477 4062 5456 6924 8196 |
| 1022 2506 4273 5425 7113 8869 | 1016 2554 4199 5699 6986 8385 |
| 1190 2706 4342 5566 7145 8887 | 1137 2834 4290 5712 7183 8443 |
| 1271 2742 4367 5653 7423 8989 | 1140 3083 4472 5727 7296 8644 |
| 1301 2765 4454 5677 7594 8991 | 1178 3132 4546 5825 7330 8986 |

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:07/09/22

| DAY - THANGAM SERIES Dr No:151 | DAY - VAIRAM SERIES Dr No:10 |
|---|---|
| 1st Prize Rs.100000/- 274187 | 1st Prize Rs.50000/- 682754 |
| 2nd Prize Rs.7000/- 36921 | 2nd Prize Rs.7000/- 04239 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00840 03764 06389 07107 33332 | 11107 30773 37761 44846 82121 |
| 39030 86297 89920 98161 98906 | 82128 93711 96098 98760 99658 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0040 0394 4160 4592 5154 5535 7331 | 0029 1334 2351 2685 3637 4140 5695 |
| 7437 7645 9962 | 6807 7609 8610 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0774 2210 2266 3792 4217 4757 6369 | 0227 1021 1238 4245 5726 5786 7823 |
| 8191 9954 9981 | 8063 8933 9446 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0071 1611 2840 4015 5311 7011 8956 | 0004 2148 3137 4035 5787 7266 9158 |
| 0186 1789 2987 4044 5354 7287 9098 | 0020 2152 3184 4228 5956 7291 9173 |
| 0301 1864 3066 4067 5755 7434 9144 | 0070 2318 3213 4242 5970 7364 9274 |
| 0523 1876 3172 4121 5814 7442 9402 | 0321 2353 3259 4277 6083 7457 9355 |
| 0602 1877 3241 4150 5876 7536 9427 | 0515 2484 3322 4343 6178 7470 9409 |
| 0753 1929 3286 4469 5899 7726 9537 | 0669 2502 3379 4415 6240 7888 9413 |
| 0773 1965 3339 4496 5934 7786 9897 | 0681 2716 3401 4566 6254 7913 9688 |
| 0854 1990 3401 4565 5977 8017 9901 | 0839 2762 3404 4659 6313 8000 9691 |
| 0869 2052 3551 4716 6114 8051 9925 | 1063 2768 3611 4676 6360 8236 9843 |
| 0934 2053 3623 4860 6608 8144 9928 | 1067 2858 3631 4715 6578 8582 9989 |
| 0999 2407 3680 4927 6704 8345 | 1126 2876 3652 4776 6943 8592 |
| 1023 2556 3692 4959 6715 8380 | 1247 2904 3844 5169 7141 8807 |
| 1073 2610 3776 5001 6755 8772 | 1252 2935 3881 5401 7142 8810 |
| 1186 2677 3902 5197 6761 8817 | 1704 3049 3931 5403 7147 8835 |
| 1360 2769 3990 5230 6898 8922 | 2147 3094 4016 5629 7181 9056 |

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:07/09/22

| DAY - NALLANERAM SERIES Dr No:151 | DAY - MANI SERIES Dr No:10 |
|---|---|
| 1st Prize Rs.50000/- 168288 | 1st Prize Rs.50000/- 573745 |
| 2nd Prize Rs.7000/- 08068 | 2nd Prize Rs.7000/- 40541 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04589 29615 36723 43885 45352 | 10784 14445 24129 47271 53704 |
| 55865 59505 60177 80138 97844 | 58005 72120 76203 83863 91323 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0580 0892 2106 2723 4121 5141 6898 | 0218 0317 0820 4600 4947 5568 7459 |
| 8231 8841 8938 | 7569 8748 9802 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2105 2353 2501 3513 4758 5631 5926 | 0326 2204 2805 4145 5599 7019 7230 |
| 6816 7506 7750 | 7311 7500 9823 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0052 2100 3347 4706 5915 7578 8966 | 0008 1010 3075 4178 5647 7753 9150 |
| 0080 2146 3349 4715 6121 7723 9098 | 0072 1113 3084 4280 5852 7775 9158 |
| 0367 2185 3528 4723 6202 7759 9501 | 0115 1215 3101 4354 5991 7912 9202 |
| 0567 2232 3535 4898 6245 7889 9520 | 0128 1261 3130 4358 6254 8050 9209 |
| 0658 2310 3583 4974 6359 7934 9601 | 0186 1364 3210 4435 6422 8065 9383 |
| 0778 2384 3666 5056 6364 7964 9652 | 0207 1634 3222 4586 6752 8110 9522 |
| 0799 2494 4014 5110 6415 7988 9665 | 0316 1977 3243 4669 7012 8319 9813 |
| 0849 2608 4119 5125 6448 8030 9744 | 0368 2033 3262 4733 7102 8359 9819 |
| 1018 2843 4299 5308 6597 8034 9802 | 0389 2060 3377 4743 7184 8433 9854 |
| 1152 3082 4338 5486 6649 8156 9813 | 0409 2140 3388 4877 7237 8453 9895 |
| 1710 3083 4341 5492 6812 8498 | 0416 2247 3531 4930 7379 8822 |
| 1979 3099 4574 5539 6813 8701 | 0433 2428 3633 4958 7481 8836 |
| 1996 3116 4618 5605 6909 8733 | 0628 2438 3712 4976 7555 8853 |
| 2072 3154 4687 5804 7055 8782 | 0739 2488 3732 5031 7576 8861 |
| 2097 3163 4692 5825 7398 8849 | 0854 2797 3815 5617 7598 9052 |

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:07/09/22

| DAY - KUMARAN SERIES Dr No:151 | DAY - VISHNU SERIES Dr No:151 |
|---|---|
| 1st Prize Rs.50000/- 934960 | 1st Prize Rs.50000/- 934458 |
| 2nd Prize Rs.7000/- 24113 | 2nd Prize Rs.7000/- 52714 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02659 15806 32025 61308 61727 | 10265 38862 40738 43096 57562 |
| 80138 83123 90843 92130 94900 | 70734 73749 79752 83525 85976 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0200 1069 2144 2410 3271 3531 5482 | 0700 1174 3131 4479 5504 7785 7854 |
| 6965 7826 9026 | 8100 8912 8958 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0095 0895 1320 1485 2399 3321 3860 | 0990 2531 2609 3663 4240 5768 7091 |
| 6416 7185 7277 | 7405 8273 9260 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0016 0967 1966 3521 6251 7558 9134 | 0033 2382 3536 4707 5908 7307 8939 |
| 0019 1013 2186 3762 6263 7785 9314 | 0366 2424 3626 4755 6128 7395 9298 |
| 0081 1084 2231 4004 6347 7928 9348 | 0504 2433 3843 4792 6138 7531 9325 |
| 0083 1147 2657 4512 6618 7944 9490 | 0520 2436 3916 4979 6200 7566 9442 |
| 0134 1193 2680 4565 6650 8036 9538 | 0626 2461 4077 5011 6395 7704 9455 |
| 0236 1204 2746 4599 6719 8048 9569 | 0847 2673 4135 5089 6530 7716 9673 |
| 0348 1294 2755 4617 6762 8237 9624 | 0937 2675 4158 5124 6609 7914 9712 |
| 0424 1343 2770 4663 6808 8263 9755 | 0949 2692 4241 5244 6621 8005 9925 |
| 0517 1499 2976 4736 6991 8280 9865 | 1146 2716 4245 5408 6646 8218 9947 |
| 0524 1515 3019 5105 7174 8447 9927 | 1385 3026 4332 5493 6675 8406 9963 |
| 0574 1595 3063 5369 7258 8535 | 1579 3033 4407 5549 6904 8513 |
| 0685 1646 3204 5441 7264 8614 | 2144 3134 4462 5612 6957 8595 |
| 0696 1738 3236 6008 7303 8660 | 2215 3209 4492 5618 7154 8597 |
| 0847 1878 3432 6070 7437 8880 | 2362 3231 4560 5760 7191 8717 |
| 0923 1948 3481 6118 7552 9102 | 2364 3293 4687 5767 7243 8766 |

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:07/09/22

| SWARNALAXMI SERIES Dr No:151 | DAY - LION SERIES Dr No:10 |
|---|---|
| 1st Prize Rs.50000/- 258875 | 1st Prize Rs.50000/- 357889 |
| 2nd Prize Rs.7000/- 82831 | 2nd Prize Rs.7000/- 68132 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14371 14747 25504 36686 47201 | 13452 24784 35993 46125 57391 |
| 58105 69418 71813 82298 93795 | 68473 79228 79685 81883 92739 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1784 1876 2734 4627 5130 5932 7864 | 0767 1008 2627 3282 4843 6324 7491 |
| 9489 9493 9563 | 8556 8615 9571 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0695 1495 2772 4108 5616 6768 7034 | 1514 1884 4130 5933 7619 8148 8272 |
| 7427 8824 9484 | 8428 9212 9622 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0105 1503 3231 4100 6082 7439 8682 | 0104 1612 2955 4774 5943 7431 8874 |
| 0233 1535 3268 4253 6184 7579 8683 | 0176 1628 3224 4855 5944 7468 8915 |
| 0255 1553 3307 4391 6344 7693 8799 | 0287 1639 3226 4874 6063 7531 8974 |
| 0305 1675 3366 4464 6484 7881 9243 | 0693 1695 3258 4929 6276 7609 9040 |
| 0654 1694 3372 4709 6597 7935 9430 | 0741 1734 3283 5015 6538 7714 9145 |
| 0723 1699 3645 4757 6651 7983 9533 | 0833 1903 3704 5079 6610 7878 9203 |
| 0757 1838 3648 4763 6657 8194 9611 | 0937 1929 3731 5096 6739 7996 9471 |
| 1068 1858 3759 4872 6695 8330 9797 | 0995 1978 3935 5298 6848 8066 9704 |
| 1102 2031 3762 4901 6781 8342 9905 | 0996 2031 4152 5533 6871 8110 9852 |
| 1121 2180 3801 5084 7002 8354 9942 | 1152 2412 4172 5542 7005 8249 9931 |
| 1239 2346 3929 5094 7103 8412 | 1273 2458 4195 5588 7082 8550 |
| 1284 2580 3961 5157 7145 8426 | 1318 2653 4204 5634 7162 8586 |
| 1391 2651 3986 5193 7237 8491 | 1367 2693 4327 5676 7165 8642 |
| 1468 2665 4011 5768 7392 8529 | 1579 2861 4338 5696 7195 8735 |
| 1473 3186 4088 5901 7410 8634 | 1600 2930 4526 5759 7383 8817 |

# ఏదీ రక్షణ?

≫కర్ తన ఆస్తి పత్రాలు తాకట్టు పెట్టి చేపల చెరువుకు రూ.20లక్షలు పెట్టుబడి పెట్టాడని, అయితే కరుణాకర్ మృతికి షాడో ఎమ్మెల్యే సుకుమార్‌రెడ్డి కారణమని అన్నారు.. వైఎస్సార్సీ దురాగతాల కారణంగా మృతుల కుటుంబాలను పరామర్శించేందుకు మినీ మహానాడు తర్వాత జిల్లా నేతలు పాదయాత్ర చేస్తారని అన్నారు.. మృతుడు కరుణాకర్ ఇంటికి వెళ్లి ఆయనకుటుంబ సభ్యులను లోకేష్ పరామర్శించారు.. కరుణాకర్ చిత్రపటానికి నివాళులర్పించారు..ఈసందర్భంగా కరుణాకర్ ఆస్తులు తాకట్టు పెట్టుకుని వడ్డీకి డబ్బులిచ్చిన వారి వద్ద నుంచి దస్తావేజులను లోకేష్ విడిపించారు. ఇద్దరు పిల్లల చదువుకు సహాయం చేస్తానని లోకేష్ హామీనిచ్చారు.

# తెలంగాణలో తాజా కేసులు 152

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు7:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి.బుధవారం సాయం త్రం వరకు ఒక్క రోజులో 152కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,35,489పాజిటీవ్ కేసులు నమో దయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 12,820మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,74,49,260మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,30,367మంది కోలుకోగా (99.39 శాతం)బుధవారం 145 మంది కోలుకున్నారు. మొత్తంయాక్టీవ్ కేసులసంఖ్య 1011కు చేరింది. బుధవారం నమోదైనకేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 60 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.



అంతర్జాతీయ స్థాయిలో రాణించిన పివి సింధు, కిదాంబి శ్రీకాంత్, సాత్విక్, జ్యోతి సురేఖలతో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

# క్రీడాకారులు రాష్ట్రానికి, దేశానికి గర్వకారణం

## రాజ్‌భవన్‌లో అంతర్జాతీయ క్రీడాకారులను సత్కరించిన గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

**విజయవాడ,సెప్టెంబరు7,ప్రభాతవార్త ప్రతినిధి:** అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు రాణించడం అభినందనీయం,అద్భుతమని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర,దేశ ప్రతిష్టలను విశ్వవ్యాప్తంగా ఇనుమడింపచేసేలా క్రీడాకారులు తమ ప్రతిభను చాటుతూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు, రాష్ట్రం,దేశం వారిని చూసి గర్వపడుతున్నాయన్నారు, కామన్వెల్త్ క్రీడలు-2022,ఆర్చరీ ప్రపంచకప్, ప్రపంచ క్రీడలు-2022లో పతకాలు సాధించిన ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులను బుధవారం రాజ్‌భవన్ దర్బార్ హాల్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సత్కరించారు. కామన్వెల్త్ మహిళల బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో బంగారు పతకం సాధించిన పీవీ సింధు,బ్యాడ్మింటిన్ పురుషుల సింగిల్స్ లో కాంస్య పతకం సాధించిన కిదాంబి శ్రీకాంత్, పురుషుల బ్యాడ్మింటన్ డబుల్స్ లో బంగారు పతకం సాధించిన సాత్విక్ సాయిరాజ్, చిరాగ్‌శెట్టిలను ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ జ్ఞాపికలు, శాలువాలు అందించి సత్కరించారు. ఆర్చరీ వరల్డ్ కప్ 2022 వ్యక్తిగత ఈవెంట్‌లో రజతపతకం,మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో బంగారు పతకం సాధించిన జ్యోతి సురేఖను జ్ఞాపిక.శాలువాతోను గవర్నర్‌బిశ్వభూషణ్ హరిచందన్ సత్కరించారు.ఈ నలుగురు క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో వారు జాతీయ,అంతర్జాతీయ క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు.గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, యువజన వ్యవహారాలు, సాంస్కృతిక, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ వాణిమోహన్,క్రీడా ప్రాధికార సంస్థ ఉపాధ్యక్షుడు ఎండి ప్రభాకర రెడ్డి,రాజభవన్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాష్, క్రీడాకారుల కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇలాగేనా?

≫ మంత్రి తన మంత్రిత్వశాఖలపై వచ్చే విమర్శలను సమర్ధవంతంగా ఎదుర్కోవాలన్నారు. అనంతరం కేబినేట్ సమావేశం ఆరంభమైంది,57 అంశాలతో కేబినెట్ అజెండా రూపొందించారు. వీటిలో కీలక అంశాలపై చర్చించి మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఈ నెల15 నుంచి అయిదు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. గ్రీన్ ఎనర్జీలో రూ.81వేల కోట్ల పెట్టుబడుల ప్రాజెక్ట్‌లకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. దీంతో పాటు 21వేల ఉద్యోగాలు కల్పించే ప్రాజెక్ట్‌లకు ఆమోదం తెలిపింది. గ్రీన్ ఎనర్జీరంగంలో ఆరు ప్రాజెక్ట్‌ల కోసం పెట్టుబడులకు మంత్రి మండలి అంగీకరించింది. రూ.8.200 కోట్లు పెట్టుబడితో ఆస్తా గ్రీన్ ఎనర్జీ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటు చేసే ప్రాజెక్ట్‌కు మంత్రిమండలి ఆమోద తెలిపింది. సోమశిల, ఎర్రవరం వద్ద పంప్డ్ హైడ్రోస్టోరేజీ పవర్ ప్లాంట్లుకు, అవుకు, సింగనమల వద్ద రెండు పంప్డ్‌స్టోరేజీ ప్లాంట్లుకు మంత్రి మండలి సుముఖతను తెలిపింది. వైఎస్సార్ కడప జిల్లా కొప్పర్తిలో కాసిస్ ఇ-మొబిలిటీ ప్రైవేటు లిమిటెడ్ రూ.386.23 కోట్లు పెట్టుబడులకు కెబినేట్ ఆమోదం తెలిపింది. ఇందులో ఎలక్ట్రికల్ బస్సుల తయారీ కోసం రూ.286.23కోట్లు,ఛార్జింగ్ మౌలిక సదుపాయాల కోసం రూ.100కోట్లు పెట్టుబడి పెడతారు.తొలి విడుతలో 1000 ఎలక్ట్రికల్ బస్సులు తయారు చేస్తారు.1200 మందికి ఇక్కడ ప్రత్యక్ష ఉద్యోగవకాశాలు కల్పిస్తారు. కాకినాడలో ఎస్ఇజెడ్‌ను లైఫీజ్ ఫార్మా ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదించింది. ఈ ప్రాజెక్ట్ వలన రెండువేల మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు కల్పిస్తారు. నెల్లూరు జిల్లా రామాయపట్నంలో ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ 5,147 ఎకరాల్లో మెటలార్జికల్ గ్రేడ్ సిలికాన్,పాలీ సిలికాన్.ఫ్లోల్,రోల్డ్ గ్లాసెస్ తదితర తయారీ కోసం పరిశ్రమతో ఏర్పాటు చేస్తోంది.సోలార్ విద్యుత్తు ప్రాజెక్టరు ఏర్పాటు చేస్తోంది. మూడు విడుతల్లో 43,143 కోట్లు పెట్టుబడి పెడుతుంది.11,500కి ప్రత్యక్షంగా 11వేలమంది పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి.ఇందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. కృష్ణాజిల్లా మల్లవెల్లి పుడ్‌పార్క్‌లో రూ.150కోట్లతో అనిసా పుడ్స్ ప్రయివేట్ లిమిటెడ్ పెట్టనున్న రొయ్యల ప్రాసెసింగ్ పరిశ్రమకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. 2500 మందికి దీని వలన ప్రత్యక్ష ఉద్యోగాలు లభించే అవకాశాలున్నాయి.ఈ ప్రాజెక్ట్‌కు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.భావనపాడు పోర్టు విస్తరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది.మొత్తంగా రూ.1.26 లక్షల కోట్ల పెట్టుబడులకు మంత్రిమండలి ఒకే చెప్పింది.వైఎస్సా ఆర్ చేయూత స్టేటస్ నివేదికను మంత్రి మండలి ఆమోదించింది. గ్రేటర్ విశాఖ, అనకాపల్లి జిల్లాలో లక్ష ఇళ్ల నిర్మాణానిక పాలనా అనుమతులు ఇస్తూ ఆమోద ముద్ర వేసింది. ఉద్యోగ నియామకాలు, పదోన్నతుల్లో దివ్యాంగులు (డిజేబుల్) వ్యక్తులకు నాలుగుశాతం రిజర్వేషన్‌కు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. సచివాలయంలో వివిధ క్యాటగిరిల్లో 85 అదనపు పోస్టుల ఏర్పాటుకు మంత్రి మండలి అంగీకరించింది. సీఆర్డీఏ చట్టంలో కొన్ని సవరణలపై చర్చించింది. నాలుగు జిల్లాల్లో శాశ్వత లోక్ అదాలత్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలను మంత్రిమండలి అంగీకరించింది.

నెల్లూరు, కర్నూలు, విజయ నగరం, పశ్చిమ గోదావరిజిలాల్లో శాశ్వత లోక్అదాలత్‌ల ఏర్పాటుకు ఆమోదముద్ర వేసింబది. ఒక్కో అదాలత్‌కు 10 పోస్టులను ఆమోదించింది. కియా ఇండియా ప్రైవేటు లిమిటెడ్‌కు స్టాంప్ డ్యూటీ, ట్రాన్స్ ఫర్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీ మినహా యింపును ర్యాటీపై చేసేందుకు మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. తిరుపతి పేరూరు గ్రామంలో నోవోటెల్ బ్రాండ్ కింద ఫైవ్ స్టార్ హోటల్, ఇంటర్నేషన్ కన్వెన్షన్ సెంటర్, ఫ్యామిలీ ఎంటర్‌టైన్ మెంట్ సెంటర్ ఏర్పాటుకు ఆమోద ముద్రవేసింది. ఏపీ ఛారిటబుల్ అండ్ హిందు మత సంస్థలు, ఎండోమెంట్స్ చట్ట సవరణ బిల్లు ప్రతిపాదనకు సుముఖత తెలిపింది. ఏపీజీసీఎల్ ద్వారా సోలార్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి రుద్రసముద్రం గ్రామంలో 1454 ఎకరాల భూకేటాయింపు అంశాన్ని మంత్రిమండలి ర్యాటీపై చేసింది.అల్లూరి సీతారామరాజు జిల్లాలో చింతూరు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, ఎపీ టెనాన్సీ చట్టం 1956 రిపీల్ చేయటానికి డ్రాఫ్ట్ బిల్లు ప్రతిపాద నను మంత్రిమండలి అంగీకరించింది.రెన్యూవబుల్ ఎక్స్ పోర్ట్ పాలసీ 2020లో సవరణల ప్రతిపాదన లను మంత్రి మండలి ఆమోదించింది.

# దుర్మరణం

≫హుటిన ఉపాధ్యాయులు స్థానిక ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే సాజిదా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం బాలిక నివాసానికి వెళ్లిన కొద్దిసేపటిక మంచినీరు పోయగా ఆమెతాగిందని మళ్లీ డాక్టర్ మాశిలామణి వైద్యశాలకు తీసుకురాగా పరిక్షించిన డాక్టర్ మాశిలామణి విద్యార్థి మృతిచెందినట్లు నిర్ధారిం చారు. దాంతో తల్లిదండులు ఒక్కసారిగా బోరున విలపించారు. వింజమూరు బిసికాలనీకి చెందిన ఖాజాహుసేన్-రియాన్ దంపతులకు ఒక కుమా రుడు, కుమార్తె సాజిదాకాగావారు ఎంతో హుషారుగా ఉండేవారని, పాఠశాలలో కూడా చదువులో కూడా ముందంజలో ఉండేదని తోటివిద్యార్థులు తెలిపారు. సాజిదా మృతితో కుటుంబ సభ్యులతో పాటు ఉపాధ్యాయులు, సహచర విద్యార్థిని, విద్యార్థులు బోరున విలపించారు. బిసికాలనీలో విషాదచాయలు అలుముకున్నాయి. విద్యార్థిని సాజిదా మృతి విషయం తెలుసుకున్న రాజకీయపార్టీ నాయకులు జడ్పీటిసి సభ్యులు గణపంబాలకృష్ణారెడ్డి, ఎంపిపి ఇనగనూరి మోహన్‌రెడ్డి, సర్పంచ్ నల్లగొండ్ల సృజన, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, మండల వైఎస్సార్సీ కన్వీనర్ రేవనూరి శ్రీనివాసులు రెడ్డి, టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ స్వరూప రాణి, ఎంఇఒ మాలకొండలరావ్, హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు మాలకొండయ్య తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

# ప్రైవేటు రాకెట్లు

≫ సిరీస్‌ను కూడా ప్రైవేటు వారికే అప్పగించే అవకాశం లేకపోలేదని అంటున్నారు. ఈ స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్ తడబడుతూ మొదలైంది. ఇటీవల ఈ చిన్న తరహా రాకెట్ ప్రయోగాన్ని శాస్త్రవేత్తలు విజయవంతంగా ప్రయోగించలేకపోయారు. అతి త్వరలోనే సిరీస్‌లో మొదటి విజయాన్ని దక్కించుకుంటామని ఇస్రో ధీమాగా ఉంది. అయితే ఈ సిరీస్‌ను ప్రైవేటు వారికి అప్పగించి పలు విదేశీ, స్వదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చే అవకాశం లేకపోలేదు. జీఎస్ఎల్‌వీ మార్క్3 భారీ రాకెట్ల తయారీకి కూడా కాంట్రాక్టు దక్కించుకునేందుకు కొన్ని సంస్థలు ప్రయత్నిస్తున్నాయి.

అయితే ప్రస్తుతానికి జీఎస్ఎల్‌వీ మార్క్3 రాకెట్ గగన్‌యాన్ ప్రయోగాలకు వేదిక కానుంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ గగన్‌యాన్ ప్రాజెక్టును చేపడుతున్న కారణంగా జీఎస్ఎల్‌వీ మార్క్3 ఒప్పందం ప్రైవేటు వారికి ఇప్పట్లో ఇవ్వకపోవచ్చని చెప్తున్నారు.

మొత్తంమీద భారత శాస్త్రవేత్తలకు ప్రపంచ ఖ్యాతి తీసుకొచ్చిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పీఎస్ఎల్‌వీ)లను ప్రైవేటు వారు తయారు చేయడం విశేషంగా మారింది.

# ఫలించని చర్చలు

≫ జిపిఎస్‌కు అంగీకరించేది లేదని ఉద్యోగసంఘాలు చెప్పాయన్నారు.మరో సారి వారిక వివరిస్తామని జిపిఎస్‌పై సిఎం జగన్‌తో చర్చించి తుది నిర్ణయం ప్రకటిస్తామన్నారు. సిపిఎస్ రద్దు మిగిలిన 5శాతంలో ఉందన్నారు.

# భారత్ జోడో యాత్ర ఎపికి ప్రచార కో ఆర్డినేటర్‌గా రోహిత్

**హైదరాబాద్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** హైదరాబాద్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోత రోహిత్‌ను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్ర కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్‌లో జరిగే రాహుల్‌గాంధీ పాదయాత్రకు మీడియా, పబ్లిసిటీ కో ఆర్డినేటర్‌గా నియమించింది. ఈ మేరకు ఏఐసిసి మీడియా అండ్ పబ్లిసిటీ చైర్మన్ పవన్ ఖేరా ప్రకటన విడుదల చేశారు.

## వారం - వర్జ్యం

8-9-2022 గురువారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తి పుబ్బ

త్రయోదశి రా.7-30; శ్రవణం మ.01-08

వర్జ్యం సా.4-53 ల 6-23

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు పై అధికారుల ప్రశంసలు లభిస్తాయి. వాహన యోగం.

**వృషభం:** చిరు వ్యాపారులకు బ్యాంకు రుణాలు లభిస్తాయి. గృహ ప్రాప్తి.

**మిథునం:** స్త్రీలకు శుభ యోగం. ఆకస్మిక సంఘటనలు జరిగే అవకాశాలున్నాయి.

**కర్కాటకం:** సమయస్ఫూర్తితో వ్యవహరించి అన్ని పనులు పూర్తి చేస్తారు.

**సింహం:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**కన్య:** చిరు వ్యాపారులకు పోటీ ఏర్పడుతుంది. వివాదాలకు దూరంగా వుండండి.

**తుల:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**వృశ్చికం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలు. శత్రువులు మిత్రులవుతారు.

**ధనుస్సు:** మొండి బకాయిలు వసూలు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**మకరం:** సామాన్యంగా ఉంటుంది. ప్రత్యర్థుల వ్యూహాలను తిప్పికొడతారు.

**కుంభం:** దేవాలయాలు సందర్శిస్తారు. శుభ వర్తమానం అందుతుంది.

**మీనం:** దూర ప్రాంతాల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు. గృహ ప్రాప్తి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# కల్యాణవేదికలో బాల్యవివాహాలు నిషేధంపై బోర్డులు ఏర్పాటు చేయండి

## - ఒత్తిడిలేని క్రమశిక్షణ విద్య అందించండి
## - తిరుమలలో రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషన్

**తిరుమల,సెప్టెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి చెంత యువతీయువకులు ఒక్కటిచేసే వివాహం తంతు ఉచితంగా నిర్వహించే కల్యాణవేదికలో బాల్యవివాహాలు జరపబోమని బోర్డులు ఏర్పాటుచేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు ఆదేశించారు. ధర్మగిరిలో టిటిడి నిర్వహిస్తున్న వేదపాఠశాలలో విద్యార్థులకు ఒత్తిడి లేని క్రమశిక్షణతో కూడిన విద్య అందిం చాలని సూచిం చారు. కల్యాణ వేదికలో బాల్య వివాహాలు నిషేధంపై అవ గాహన



కల్పిస్తూ తక్షణం బోర్డులు ఏర్పాటు చేయా లని సూచించారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు, సభ్యులు త్రిపర్ణ ఆదిలక్ష్మి, ముడి మేల లక్ష్మీదేవి బుధవారం ఉదయం తిరుమలలోని వేదపాఠశాల, కల్యాణవేదికలను సందర్శించారు. వేదపాఠశాలలో తరగతి గదులను, విద్యార్థుల వసతి గమనించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం శ్రీవారి ఆలయ పరిసరాలు. ముఖ్యకూడళ్ళలో భిక్షాటన చేస్తున్న బాలలను గుర్తించి వారికి పునరావాసం కల్పించాలని అధికారులకు సూచించారు. తిరుమలను బాలకార్మిక రహిత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలని ,అందుకు టిటిడి అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అంతకుముందు కొండపై ఉన్న షాపింగ్‌కాంప్లెక్స్, అతిధి గృహాల నిర్మాణాలు జరుగుతున్న తీరును కమిషన్ పరిశీలించింది. కమిషన్ వెంట టిటిడి ఎస్‌ఇ 2 జగదీశ్వరరెడ్డి, డిసిపిఓ సురేష్, ఆరోగ్యఅధికారి డాక్టర్ శ్రీదేవి,లైజాన్ ఆఫీసర్ ఆనందరాజు, డిప్యూటీ ఇఓ సెల్వం, విజిఓ బాలిరెడ్డి, కల్యాణకట్ట ఎఇఓ రమాకాంత్ తదితరులు ఉన్నారు.

# సాలకట్ల బ్రహ్మోత్సవాల తరువాత

## సామాన్యభక్తులకు వేగంగా వెంకన్న దర్శనం!

### స్లాటెడ్ సర్వదర్శనంపై కీలక నిర్ణయం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు చేరుకుంటున్న సామాన్యభక్తులకు వీలైనంత త్వరగా స్వామివారి దర్శనం చేయించాలనే ఆలోచనలో టిటిడి పెద్దలు భావిస్తున్నారు. ఇందుకు అవసరమైన కార్యాచరణ కూడా సిద్ధంచేసే దిశగా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆన్‌లైన్‌లో ఆర్జితసేవా టిక్కెట్లు ,సిఫార్సు లేఖలపై విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు కలిగిన భక్తులు గంటవ్యవధిలోపే సంతృప్తికరంగా, తోపులాట లేకుండా ఆలయంలోనికి చేరుకుని ప్రశాంతంగా దర్శనం చేసుకుంటున్నారు. రానున్న రోజుల్లో ఆన్‌లైన్‌లో 300రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు పొందిన భక్తులతోబాటు సిఫార్సు లేఖలపై జారీచేసే 300 రూపాయలు సుపథం ప్రత్యేక ప్రవేశ దర్శనాల భక్తుల తరహాలో సామాన్యభక్తులకు కూడా మరింత వేగంగా దేవదేవుని దర్శనం చేయించాలనే కోణంలో టిటిడి అధికారులు యోచిస్తున్నారు. గత వేసవిసెలవుల్లో సాధారణరోజులతోబాటు వారాంతంలోనూ అశేషసంఖ్యలో భక్తులు తిరుమలకు చేరుకోవడం, విపరీతమైన రద్దీతో వైకుంఠం క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లు నిండిపోయి, క్యూలైన్లు సుమారు మూడు నాలుగు కిలోమీటర్లు ఆలయం వెలుపలకు చేరాయి. కొన్నిరోజుల్లో ఏకంగా పాపవినాశనం మార్గంవరకు భక్తుల లైన్లు చేరిన విషయం విదితమే. ఆ రోజుల్లో సర్వదర్శనం కోసం 36గంటలు వేచివుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. భక్తుల రద్దీ పెరిగినా గంటన్నర సమయంలోపే సామాన్యభక్తులకు దర్శనం చేయించాలనే ఆలోచన ఉంది. ఇందుకు సర్వదర్శనం స్లాటెడ్ టోకెన్లు జారీపై కూడా పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తున్నారు. ఈ స్లాటెడ్ దర్శనం టోకెన్లు జారీచేస్తే ఆయా రోజుల్లో సమయానికి అర్ధగంటముందు భక్తులు తిరుమలకు చేరుకుంటే గంటన్నరలోపు దర్శనం చేయించాలనే ఉద్దేశ్యంతో అధికారులు, పాలకమండలి కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం సరాసరి రోజువారీగా 80వేలమంది వరకు భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారు. రోజువారీగా ఇష్టదైవాన్ని భక్తులు దర్శించుకుని సంతోషం వ్యక్తంచేస్తున్నారు. గత నాలుగునెలలు గమనిస్తే సరాసరి 23లక్షలమంది వరకు భక్తులకు దర్శనం చేయించారు. రోజువారీగా 80వేలమందికి తక్కువ లేకుండా వెంకన్న మహాలఘు దర్శనం చేయించి పంపుతున్నారు. రానున్న రోజుల్లో ఈ సంఖ్య రెట్టింపయినా సామాన్యభక్తులకు వీలైనంత వరకు త్వరగా స్వామివారి దర్శనం చేయించాలనే ఆలోచనతో ఉన్నారు.

**-స్లాటెడ్ సర్వదర్శనంపై సమాలోచనలు:** దేశవిదేశాల నుంచి ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య పెరిగింది. రోజువారీగా 95వేలమంది వరకు భక్తులు వస్తున్నా సరాసరి 80వేలమంది వరకు భక్తులకు దర్శనం చేయిస్తున్నారు. కొండకు వస్తున్న భక్తుల రద్దీకి తగ్గట్లు మరింత వేగంగా ,సౌకర్యవంతంగా స్వామివారి దర్శనం చేయించేందుకు పాలకమండలి కూడా యోచిస్తోంది. ఇందుకు ఈనెల 27నుంచి జరగనున్న స్వామివారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత సమయనిర్ధేశిత సర్వదర్శనం టోకెన్లు జారీచేసి త్వరితగతిన భక్తులకు దేవదేవుని దర్శనం చేయించే విధంగా కసరత్తు చేయనున్నారు. టిటిడి అధికారులు, ఆలయ వర్గాలు సమన్వయంతో అధ్యయనం చేస్తున్నారు. రానున్న రోజుల్లో సామాన్యభక్తులకు సులభంగా శ్రీవారి దర్శనం, సౌకర్యాలు మెరుగు, వసతి కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించారు.

## అక్టోబర్ 25న సూర్యగ్రహణం
## నవంబర్ 8న చంద్రగ్రహణం

### రెండు రోజులు 12గంటలు ఆలయం తలుపులు మూత

**తిరుమల,సెప్టెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** అఃలాండకోటిబ్రహ్మాండనాయకుడు...దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం తలుపులు అక్టోబర్ 25వతేదీ, నవంబర్ 8వతేదీ రెండు రోజులు దాదాపు 12గంటలు పాటు మూతబడనున్నాయి. ఆ రోజుల్లో అన్ని దర్శనాలు రద్దుచేసి తక్కువ సమయంలో సర్వదర్శనం భక్తులను మాత్రమే అనుమతించనున్నారు. ఇందుకు తిరుమల తిరుపతి దేవస్థానం బుధవారం కీలక ప్రకటన చేసింది. రానున్న అక్టోబర్ 25వతేదీ మంగళవారం సూర్యగ్రహణం, నవంబర్ 8వతేదీ మంగళవారం చంద్రగ్రహణం కారణంగా ఆ రోజుల్లో ఏకంగా 12గంటలు శ్రీవారి ఆలయం తలుపులు మూతబడతాయి. అక్టోబర్ 25వతేదీ సాయంత్రం 5.11గంటల నుంచి 6.27గంటల వరకు సూర్యగ్రహణం ఉంటుంది. ఈ కారణంగా ఉదయం 8.11గంటల నుంచి రాత్రి 7.30గంటల వరకు ఆలయాన్ని మూసివేస్తారు. బ్రేక్‌దర్శనం, శ్రీవాణి, 300రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం, వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులు, రక్షణ సిబ్బంది, ఎన్ఆర్ఐల దర్శనంతోబాటు ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకారసేవలను రద్దుచేసింది. తక్కువ సమయంలో సర్వదర్శనం భక్తులను మాత్రమే అనుమతినిస్తారు. నవంబర్8వతేదీ మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 6.27గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుంది. ఈ కారణంగా ఆరోజు ఉదయం 8.40గంటల నుంచి రాత్రి 7.20గంటల వరకు ఆలయ తలుపులు మూసివేయనున్నారు. అన్ని రకాల దర్శనాలు టిటిడి రద్దుచేసింది. సర్వదర్శనం భక్తులను మాత్రమే అనుమతినిస్తారు.

# తెలుగు ప్రజలకు విశిష్టమైన వ్యక్తి వెంకయ్యనాయుడు

### టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** తెలుగు ప్రజలకు విశిష్టమైన వ్యక్తి, ఆంధ్రుల ముద్దు బిడ్డ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు గారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పలాస నియోజకవర్గ ఇన్‌చార్జి గౌతు శిరీష కొనియాడారు. బుధవారం విశాఖపట్నంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు గారి ఆత్మీయ సమావేశానికి ఆమె హాజరై ఆయన్ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ నేటి రాజకీయాలు, అందులో మహిళల పాత్ర, పరిస్థితులు గూర్చి అడిగి తెలుసుకున్నారు. పలాస ప్రజల యోగక్షేమాలు, ప్రధాన పరిశ్రమలైన జీడిపప్పు విశిష్టత గుర్తు చేసుకున్నారు. మాజీ మంత్రి గౌతు శిరీష తండ్రి గౌటు శివాజీ ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గౌతు శిరీష మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ఎప్పటికీ వెంకయ్యనాయుడు ఆదర్శప్రాయులని పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతిగా పనిచేసి ఆంధ్రుల కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపచేశారని, ఆయన దేశానికే గర్వించదగ్గ వ్యక్తిగా అభివర్ణించారు. ఈ ఆత్మీయ సమావేశానికి పలువురు ప్రముఖులు హాజరు కాగ వీరిలో యార్లగడ్డ వెంకన్న చౌదరి(విసి) కూడా వున్నారు.

## ఎంపి రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ప్రభుత్వాన్ని ప్రతివాదిగా చేర్చాలి

**విజయవాడ,సెప్టెంబర్7,ప్రభాతవార్తప్రతినిధి:** ఎంపీ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసుపై సుప్రీం కోర్టు బుధవారం విచారణ నిర్వహించింది.ఈ కేసులో ఏపీ ప్రభుత్వాన్ని ప్రతివాదిగా చేర్చాలని సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఎంపీ రఘురామ కుమారుడు భరత్ తన తండ్రిని కస్టోడియల్ టార్చర్‌కు గురి చేసారని.దీనిపై విచారణ జరిపించాలని సుప్రీం కోర్టులో పిటిషన్ వేసారు.ఈ పిటిషన్‌పై సుప్రీం కోర్టు ధరా మ్రసనం విచారణ సందర్భంలో ఏపీ ప్రభుత్వాన్ని ప్రతివాదిగా చేర్చాలని ఆదేశించింది.అందుకు రెండు వారాలు వ్యవధి కావాలని భరత్ తరపు న్యాయవాది ఆదినారాయణరావు ధర్మాసనాన్ని కోరారు. ఏపీ ప్రభుత్వాన్ని ప్రతివాదిగా చేర్చిన తరువాత సీబీఐ విచారణకు ఈ కేసును ఆదేశించే విషయాన్ని పరిశీలిస్తామన్నారు.

# మైనర్ బాలిక దాడి కేసులో నిందితుడి అరెస్ట్

### వివరాలను వెల్లడించిన ఎస్పీ విజయారావు



**నెల్లూరు సెప్టెంబర్ 7 ప్రభాతవార్త-హరనాధపురం:** శ్రీ పొట్టిశ్రీరాములునెల్లూరు జిల్లాలో ఈనెల 5న వెంకటాచలం మండలం నక్కలగుంట కాలనీలో మైనర్ బాలికపై యాసిడ్‌తో దాడి చేసి, కత్తితో గొంతు కోసిన నిందితుడు నాగరాజును పోలీసులు అరెస్ట్ చేసి మీడియా ముందు హాజరుపరిచారు. బుధవారం స్ధానిక ఉమేష్‌చంద్ర సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ విజయారావు మైనర్ బాలికపై దాడి ఘటనకు సంబందించిన వివరాలను తెలియజేశారు. మైనర్ బాలిక వరుసకు మేనమామయిన నాగరాజు ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తు చెడు వ్యసనాలకు బానిసయ్యాడన్నారు. అక్రమ మార్గంలో డబ్బు సంపాదించే క్రమంలో మైనర్ బాలికపై దాడికి పాల్పడి నగదు, చెవికమ్మలను దొంగిలించాడన్నారు. ఈక్రమంలో బాలిక ఇంటి సమీపంలోనే అతని నివాసముందని తెలియజేశారు. ఈనేపధ్యంలో ఈనెల 5వ తేది మద్యాహ్నం 3.30గంటల సమయంలో బాలిక ఇంటిలో ఉండగా నిందితుడు నాగరాజు మరుగుదొడ్లు శుబ్రపరిచే యాసిడ్‌తో బాలికపై దాడి చేశారదని, మెడ, గొంతు భాగాలను కత్తితో తీవ్రంగా గాయపరిచాడని వివరించారు. దాడి అనంతరం తమకు సమాచారం అందిన వెంటనే బాలికను జిజిహెచ్‌కు తరలించామన్నారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం తొలుత నెల్లూరు అపోలో ఆసుపత్రికి, అక్కడ నుండి చెన్నై అపోలో ఆసుపత్రికి తరలించి వైద్యమందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం బాలిక ప్రాణాపాయం నుండి బయటపడిందన్నారు. యిలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని, మేనమామ తండ్రితో సమానమన్నారు. నిందితుడు నాగరాజు దుర్మార్గంగా వ్యవహరించాడన్నారు. బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చెయ్యడం జరిగిందన్నారు. నిందితుడు నాగరాజు బాలిక చెవిపోగు, రూ.4వేలు దొంగిలించాడని, ఇది తీవ్రమైన నేరంగా పరిగణిస్తు దొంగతనం, ఫోక్సో, హత్నాయత్నంతోపాటు నాగరాజుపై షీట్ ఓపెన్ చేశామని చెప్పారు. ఈకేసులో నిందితుడు నాగరాజును అరెస్ట్ చేసి సాక్ష్యాలను సేకరించడంలో ప్రతిభ కనబరిచిన వెంకటాచలం సిఐ గంగాధర్‌రావు, ఎస్ఐ అయ్యప్ప నాంచారయ్య, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# విద్యుత్ సౌకర్యం లేని గ్రామాలకు సోలార్ పవర్ : కలెక్టర్ ప్రసన్న వెంకటేశ

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** విద్యుత్ సౌకర్యం లేని గ్రామాలకు సోలార్ విద్యుత్‌ను అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఏలూరు జిల్లా కలెక్టర్ వై.ప్రసన్నవెంకటేష్ అధికారులను




ఆదేశించారు. బుట్టాయగూడెం మండలం కోటరామచంద్రపురం ఐటీడీఏ కార్యాలయంలో బుధవారం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ పాలకవర్గ సమావేశం జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. వేలేరుపాడు మండలం మోదేలు, గుళ్ళమడుగు తదితర గ్రామాల్లో విద్యుత్, తాగునీటి సౌకర్యం లేదని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ గిరిజన ప్రాంతాల్లో తాగునీటికి ఎటువంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, పైపు లైన్లు వేసేందుకు అవకాశం లేని ప్రదేశాల్లో హ్యాండ్ బోరు వేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సౌకర్యం లేని గ్రామాల్లో సోలార్ విధానం ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. గిరిజన గ్రామాల్లో అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేయాలని, స్వచ్ఛమైన తాగునీరు, విద్యుత్, రోడ్లు, విద్య, వైద్య సదుపాయం వంటి సౌకర్యాలకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని, మంజూరైన పనులను నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన గ్రామాల్లో తాగునీటి పథకం పనులు వెంటనే పూర్తిచేయాలన్నారు. గ్రామ సచివాలయాలు, ఆర్బీకే, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్, భవన నిర్మాణ పనులను అక్టోబరు నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. నాడు-నేడు కార్యక్ర మం కింద చేపట్టిన పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలన్నారు. వర్షాకాలంలో దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్లపై చెత్త లేకుండా చూడాలని, డ్రెయినేజీ పూడిక తీయాలని, ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చల్లించడం, దోమల నిర్మూలనకు మలాథియన్ ఫాగింగ్ చేయించాలని పంచాయతీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు 45వ కాంటూరు నిర్వాసితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు పూర్తి స్థాయిలో పునరావాస ప్రాజెక్టు అందించి కాలనీలకు తరలించాలన్నారు. సమావేశానికి కొంతమంది అధికారులు హాజరు కాకపోవడంపై కలెక్టర్ స్పందిస్తూ సమావేశానికి హాజరు కాని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులకు ఆదేశించారు. పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మాట్లాడుతూగిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. గిరిజన ప్రాంతాలలో తాగునీరు, రోడ్లు, విద్యుత్, విద్య, వైద్య రంగాలకు సంబంధించి మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బుట్టాయగూడెం మండలంలో డిగ్రీ కళాశాల, జీలుగుమిల్లి మండలంలో ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేసి, ప్రారంభించేలా చూడాలన్నారు.

# గిరిజన ప్రాంత అభివృద్ధికి సిఎం జగన్ శాశ్వత ప్రణాళిక

### ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయ కర్త : వైవీ సుబ్బారెడ్డి

**అరకులోయ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** గిరిజన ప్రాంతం అభివృద్ధికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శాశ్వత ప్రణాళిక రూపొందించారని తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్, ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయ కర్త వైవీ సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అధ్యక్షతన అరకులోయ పర్యాటక శాఖకు చెందిన ఇష్టాగోష్టి సమావేశం



మందిరంలో ఉత్తరాంధ్ర వైయస్ఆర్సిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ పరియచ కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ గిరిజన ప్రాంతం అభివృద్ధికి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కృషి జరిపితే, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శాశ్వత ప్రణాళిక రూపొందించారని చెప్పారు. దీనిలో బాగంగానే గిరిజనులకు మెరుగైన వైద్యం అందివ్వాలన్న ఉద్ధేశ్యంతో పాడేరు లో 500 కోట్లు రూపాయిలతో మెడికల్ కాలేజి ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. అలాగే గిరిజన ప్రాంతంలో గిరిజన జీవితాల్లో వెలుగులు నింపాలన్న ఉద్ధేశ్యంతో నాడు రాజశేఖర్ రెడ్డి ఆలోచించారని, నేడు ఆయన తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంతకు రెండింతలు ఆలోచిస్తున్నారని తెలియజేసారు. ఆదివాసీల సంక్షేమం కోరుతూ రెండు జిల్లాలను ఏర్పాటు చేసారని చెప్పారు. అదే విదంగా ముఖ్యమంత్రి గా పదవీ భాద్యతలు చేపట్టిన 45 రోజుల్లోనే గిరిజనుల మనుగడకు ముప్పుతెచ్చే బాక్సైట్ జిఓ ను రద్దు చేసారన్నారు. గిరిజనుల కోసం అటవీ హక్కు చట్టాన్ని తీసుకువచ్చారని, ఆదివాసీల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. సిఎం విద్య, వైద్యం కు పెద్ద పీఠ వేసారని తెలియజేసారు. సిఎం కృషితో నేడు ఆదివాసీలందరూ వైసీపీ వైపు ఉన్నారని, భవిష్యత్ లో ప్రజల మద్దతులో వైసీపీ విజయం తధ్యమని చెప్పారు. ఏ ఎన్నికలు జరిగినా వైయస్సార్‌సీపీ అభ్యర్థులు గెలుపు ఖాయమని చెప్పారు.

**అరకులోయ లో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మిస్తాం;** అరకులోయ లో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ఏర్పాటు చేస్తే బాగుంటుందని స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ చెప్పడం జరిగిందని, త్వరలోనే దీనిపై నిర్నయం తీసుకుని ఇక్కడ స్వామి వారి దేవాలయం నిర్మిస్తామన్నారు. అదే విదంగా గిరిజన గ్రామాల్లో ఆద్యాత్మిక కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న అరకు ఎంపి జి మాదవి, అరకులోయ, పాడేరు ఎమ్మెల్యే లు చెట్టి ఫాల్గుణ, కె భాగ్యలక్ష్మి, ప్రభుత్వ విప్ ధర్మశ్రీ, మాజీ మంత్రి పి బాలరాజు, జెడ్పీచైర్మన్ సుభద్ర, బ్రాహ్మణ కార్పోరేషన్ ఛైర్మన్ సుధాకర్, జిసిసి ఛైర్మన్ స్వాతిరాణి, ట్రైకార్ ఛైర్మన్ బుల్లిబాబు, ఎస్టీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ నర్సింగరావు లు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం ఉందని, సిఎం ముఖ్యమంత్రి నాయకత్వంను కోరుకుంటున్నారన్నారు. గిరిజన ప్రాంతం గత ప్రభుత్వం హయంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు.

నేడు గిరిజన సంక్షేమం కోరుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి రెండు జిల్లాను ఏర్పాటు చేసారన్నారు. అల్లూరి జిల్లా కు వైవీ సుబ్బారెడ్డిని ఇన్‌ఛార్జ్‌గా నియమించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

భవిష్యత్ లో జరిగే ఎన్నికల్లో గిరిజన ప్రాంతంలో విజయం సాదించి జగనన్నకు కానుకగా ఇవ్వనున్నామని స్పష్టం చేసారు. అంతకు ముందు అరకులోయ కు ప్రపదంగా విచ్చేసిన వైవీ సుబ్బారెడ్డికి స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ నేతృత్వంలో నాయకులు ఘన స్వాగతం పలికారు.

ఇదిలా ఉండగా వైవీ సుబ్బారెడ్డి అరకు పర్యటన సందర్భంగా స్థానిక సిఐ జిడి బాబు నేతృత్వంలో ఎస్ఐ లు సతీష్, సంతోష్, రాము లు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేసారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, మన్య ప్రగతి చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ చెట్టి వికాష్, పలువురు జెడ్పీటీసీలు, ఎంపిటీసీలు, వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాధవ్ డర్టీ పిక్చర్‌పై .. వైఎస్సార్సీ డర్టీ పాలిటిక్స

### మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం, సెప్టెంబర్ 7 ( ప్రభాతవార్త)** హిందూపురం ఎంపీ గోరంట్ల మాదవ్ డర్టీ ఫిక్చర్ ఉదంతంలో నిజాలు నిగ్గు తేల్చకుండా జగన్ ప్రభుత్వం సిగ్గుగా వ్యవహారిస్తోందని మాజీ మంత్రి టిడిపి పొల్యూట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు విమర్శించారు. బుదవారం రాయదుర్గంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎంపి మాధవ్ న్యూడ్ వీడియో వ్యవహారంపై రా ష్ట్రంలో న్యూడ వీడియాఓ వ్యవహారంపై రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు, , ప్రజా సంఘాలు, మహిళలు పెద్ద అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు, మహిళలు పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేశారు. బాధ్యయుతమైన ఎంపి పదవిలో మాదవ్ అసహ్యకరమైన న్యూడ్ వీడియోతో పట్టుబడితే పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని ప్రశ్నించారు. నైతిక బాధ్యత వమించాలన్న ఆలోచన ఉంటే వెంటనే పార్లమెంట్ సభ్యత్వానికి మాధవ్ రాజీనామా చేయాలన్నారు. ఇవేవీ చేయకుండా జగన్ సర్కార్ కాలయాపన చేస్తోందన్నారు. న్యూడ్ వీడియోలో ఉన్నది గోరంట్ల మాధవా ? కాదా ? అన్న దానిపై ఎందుకు విచారణ చేయలేదని కాలవ నిలదీశారు. స్వయంగా జిల్లా ఎస్పీ పక్కిరప్ప వైసీపీ సర్కార్ తప్పుడు స్టేట్ మెంట్ ఇప్పించిందన్నారు. నెల రోజుల తరువాత తీరిగ్గా ఎంపి. మాధవ్ సి.ఐ డికి ఫిర్యాదు చేయడంలో అంత్యర్యమేమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి హోం మంత్రి వనిత ఇరువురు మాధవ్ న్యూడ్ వీడియోను ఫొరెన్సిక్ ల్యాబ్‌కు పంపిచ్చామని మీడియా ముందు చెప్పినా, ఇంత వరకు ఎందుకు సదరు నివేదికను బయటపెట్టలేదని ప్రశ్నించారు. మాధవ్ డర్టీ ఫిక్చర్‌ను పరిశీలించిన అమెరికాలోని ప్రైవేట్ ఫోరెన్సిక్ నిపుణులు ఆ న్యూడ్ వీడియోలో ఉన్నది ఎంపీ మాధవ్ అని స్పష్టంగా తేల్చి చెప్పారన్నారు. మాధవ్ తన న్యూడ్ వీడియోపై సి.ఐ.డి కి ఫిర్యాదు చేయకముందే సిఐడి చీఫ్ సునీల్‌కుమార్ ఎందుకు మీడియా ముందుకు వచ్చి వివరణ ఇచ్చారన్నారు. న్యూడ్ వీడియోలో ఉన్నది ఎంపి గోరట్ల మాధవ్ కాదనీ, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు చెప్పడం లేదని కాలవ శ్రీనివాసులు సూటిగా ప్రశ్నించారు. పచ్చి నిజాన్ని దాచి నగ్న సతా ్యన్ని సమాధి చేసి ప్రతి పక్షాలపై బురద జేల్లే ప్రయత్నం వైసీపీ సర్కార్ చేస్తోందని మండిపడ్డారు.

వార్త

గ్రంథాలయాలు ప్రపంచానికి కిటికీలు. గ్రంథాయాల్లేని ఊళ్లు అజ్ఞానాంధకార కూపాలు.

-చిలకమర్తి

# పెరుగుతున్న పౌష్టికాహారలోపం!


ప్రజలు తీసుకుంటున్న పోషక విలువలతో కూడిన ఆహారాన్నిబట్టే ఆ దేశఆర్థిక పరిస్థితి సంకేతాలు ఇస్తుంది. ప్రపంచ జనాభాలో పౌష్టికాహారం లోపంతో బాధపడుతున్న బాలల్లో నాలుగోవంతు భారత్‌లో ఉన్నారని ఐక్యరాజ్య సమితి నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. భారత్‌లో గత మూడు దశాబ్దాలుగా ప్రజలఆర్థిక పరిస్థితుల్లో వచ్చిన మార్పులు, ఆహారఅలవాట్లను మార్చివేశాయి. వాస్తవంగా చూస్తే భారత్‌లో ఎవరెన్ని చెప్పినా ఎన్ని అడ్డంకులున్నా దాటుకుంటూ వ్యవసాయరంగం పురోగామిస్తుందనే చెప్పొచ్చు. అందుకు పెరుగుతున్న విస్తీర్ణం, దిగుబడులు సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నాయి. అయితే ఒకపక్క రైతులు పండించిన పంటలు కొనేవారు లేక, కొన్నా నిల్వచేసుకునే పరిస్థితులు లేక దేశవ్యాప్తంగా లక్షలాది క్వింటాళ్ల ధాన్యం మక్కిపోతున్నాయి. ప్రభుత్వ గోదాముల్లో ఇలా మక్కిపోతున్న ఆహార దినుసులు లెక్కపెట్టలేని పరిస్థితి. ఇంకొకపక్క పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. రెండు పూటల తిండిలేక అర్థాకలితో అల్లాడుతున్న నిరుపేదలు కోట్లల్లో ఉన్నారు. ఆమాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. మనిషి ఆకలితో అలమటించే పరిస్థితులు రూపుమాపాలనే లక్ష్యాన్ని అందుకోవడం కష్టసాధ్యమని ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక స్పష్టం చేసింది. 2030 నాటికి ఆకలి సమస్యను అధిగమించాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయించుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి కేవలం మరోఎనిమిదేళ్ల మాత్రమే మిగిలి ఉన్నాయి. కానీ కరోనా రక్కసి, ఇతర విషజ్వరాలు తదితర కారణాలతోపాటు మరెన్నోసమస్యలు పెరిగిపోవడంతో యేటా ఆకలితో అలమటించేవారి సంఖ్య ఆందోళనకరంగా పెరుగుతున్నదని ఐక్యరాజ్యసమితే స్పష్టం చేస్తున్నది. గత యేడాది ప్రపంచవ్యాప్తంగా ఎనభైరెండు కోట్ల ఎనభైలక్షల మంది ఆకలి సమస్యను ఎదుర్కొన్నట్లు సర్వేలో బయటపడింది. 2019లో కరోనా రక్కసి సృష్టించిన బీభత్సం తర్వాత పదిహేను కోట్లమంది అధికమయ్యారు. అంతేకాదు దీంతోపాటు ప్రపంచవ్యాప్తంగా ప్రతి ముగ్గురులోనూ ఒకరు అంటేదాదాపు 231 కోట్లకుపైగా మంది ఆహారభద్రతా సమస్యను ఎదుర్కొంటున్నారు. పౌష్టిక విలువలతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారాన్ని సమకూర్చుకునే స్థితిలో లేనివారిసంఖ్య కూడా క్రమేపీ పెరుగుతున్నది. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ)తాజాగా ప్రచురించిన ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ 2022 పేరుతో విడుదల చేసిన నివేదిక స్పష్టం చేసింది. ఇదే పరిస్థితి కొనసాగితే 2030నాటికి ప్రపంచ జనాభాలో ఎనిమిది శాతంమంది పౌష్టికాహార లోపానికి గురవుతారని ఆ నివేదిక వెల్లడించింది. ప్రపంచంలోనేకాదు భారత దేశంలోకూడా సమస్య తీవ్రంగా ఉన్నట్లు నివేదిక స్పష్టం చేసింది. మొత్తానికి కరోనా తర్వాత పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఆర్థిక అసమానతలు, సరఫరా వ్యవస్థ దెబ్బతినడం, ఆహారం, ఎరువులు, ఇంధనం ధరలు ఊహించనిరీతిలో పెరగడం ద్రవ్యోల్బణాన్ని మరింతగా పెంచాయి. ఇప్పటికీ దేశంలోదాదాపు పది హేనుశాతం జనాభా ఆకలిబాధలు తప్పడంలేదు. మొత్తం 117 దేశాల నుంచి సేకరించిన సమాచారంతో రూపొందించిన ప్రపంచ ఆకలి సూచీలో భారత్‌ది 102వస్థానం. భారతదేశం వరకే తీసుకుంటే దాదాపు పంతొమ్మిది కోట్లమంది పౌష్టికాహార సమస్యతో బాధపడుతున్నారు. ఇందులో పదిహేనునుంచి నలభైతొమ్మిదేళ్ల లోపు వయసు ఉన్న మహిళల్లో యాభైఒక్క శాతం అత్యంత బలహీనంగా ఉంటున్నారని ఆహార, వ్యవసాయ సంస్థ ఎఫ్ఏఓ నివేదిక పేర్కొంది. అందులో అధికశాతం రక్తహీనత సమస్యలు ఎదుర్కొంటున్నారు. అన్నింటికంటే 2019లో చిన్నారుల ఆరోగ్యపరిస్థితిపై యునిసెఫ్ నివేదిక ప్రకారంచనిపోతున్న ఐదేళ్లపిల్లల్లో అరవైతొమ్మిదిశాతం సరైన పౌష్టికాహారం లేక ప్రాణాలు వీడిస్తుండడం ఆందోళన కలిగించేఅంశం. నాలుగున్నర కోట్లమందిపిల్లలు వారివయసుకు తగినట్లు పెరగడంలేదు. రెండున్నర కోట్ల మంది పిల్లలు ఎత్తుకు తగిన బరువు ఉండడం లేదు. ఇవన్నీ పరిశీలిస్తే దేశ ప్రజలకు సంపూర్ణ పౌష్టికాహారం లభ్యతసాధ్యమేనా అనే అనుమానాలు కలగక తప్పదు. తక్కువ బరువుతో పుడుతున్నపిల్లలో ఏడున్నరశాతం పుట్టిన ఐదేళ్లలోనే మరణిస్తున్నారని గతంలో ఒక నివేదిక వెల్లడించింది. మరి ఈభూమ్మీద పుట్టినవారి ఎవరికైనా రాజ్యాంగం కల్పించిన హక్కే జీవించే హక్కు. అలాంటిది కన్నులైనాతెరవని పసిగుడ్డులకు సరైనఆహారం అందక చనిపోతేదానికి బాధ్యత వహించాల్సింది పాలకులే. తల్లీబిడ్డకు పోషకాహారం అందివ్వలేకపోతే ఆ పాపం ప్రభుత్వాలదే అవుతుంది. అందుకోసం కొత్తపథకాలగురించి ఆలోచించకపోయినా ఉన్నపథకాలు ఏమేరకు త్రికరణ శుద్ధిగా అమలు చేస్తున్నారో, ఎంతవరకు ఉపయోగపడుతున్నాయనే విషయంపై సమగ్రపరిశీలన చేయాల్సిన అవసరంఉంది. పట్టణాలు, నగరాలు అపరిశుభ్ర వాతావరణంలో నివసించేవారిలో కూడా అనారోగ్యాలు వ్యాప్తి చెందడంవల్లన అక్కడ పెరుగుతున్న పిల్లలు బాధితులవుతున్నారని ప్రపంచ ఆరోగ్యసంస్థ యునిసెఫ్ నిర్వహించిన అనేకసర్వేల్లో బయటపడింది. వాతావరణం, నీరు కలుషితం కావడంతో డయేరియా వంటి రోగాల బారినపడి అసువులు బాసే వారిసంఖ్య కోకొల్లలు. పిల్లల్లో పౌష్టికాహార లోపం లేకుండా చేయడానికి వారికి బలవర్ధపు ఆహారం అందివ్వాలని ప్రభుత్వాలు ఐసిడిఎస్ వంటి పథకాల కోసం కోట్లాదిరూపాయలు వెచ్చిస్తున్నా వాటి ఫలితాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు అంచనా వేసుకొని లక్ష్య సాధన దిశలో ప్రభుత్వాలు త్రికరణశుద్ధి అడుగులు వేయాలి. కేంద్రప్రభుత్వం ప్రత్యేకించి దీనిపై పటిష్టమైన ప్రణాళికతో కొత్త కార్యాచరణకు నడుంకట్టాలి.

ఈ ప్రపంచంలో సాధ్యం కానిదంటూ ఏదీ ఉండదు. అయితే అందుకు అవలంబించే విధానం లోపభూయిష్టంగా ఉండరాదు.



ఎలెన్ గ్లాస్గో

గౌరవం అన్నది పదవులు, హోదాలు పొందడంలో లేదు. పదవులు, గౌరవవాదులకు మనం అర్హులం అనే భావనలోనే గౌరవం ఉంటుంది. అదే అసలైన హోదా.



అరిస్టాటిల్

# నిరక్షరాస్యతపై అక్షర సమరభేరి మోగించాలి

అక్షరాస్యత లేకపోవడమే సమాజానికి శాపం. యునెస్కో వారి గణాంకాల ప్రకారం ఇప్పటికీ అగ్రరాజ్యమైన అమెరికాతో సహాపలుదేశాల్లో చాలా మంది నిరక్షరాస్యులుగా మిగలడం బాధాకరం. సౌత్ సహారన్ ఆఫ్రికా గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రపంచమంతా ఈ ఆధునిక యుగంలో ఇంకా నిరక్షరాస్యులుగా మిగలడం శోచనీయం. నిరక్షరాస్యత వలన కలిగే అనర్థాలను తెలియచెప్పి, ప్రజలను చైతన్యపరచడం ద్వారా అక్షరాస్యతా శాతం పెంచాలనేది యునెస్కో తపన.



సుంకవల్లి సత్తిరాజు

మారుతున్న కాలానికి అనుగుణంగా మన విద్యా విధానం మారాలి. అభివృద్ధి చెందిన దేశాల విద్యావిధానాన్ని పరిశీలించి, మన దేశానికి అనుగుణంగా ఉన్నత ప్రమాణాలతో కూడిన సొంత విద్యా విధానం రూపొందించుకోవాలి. ఒక వైపు విద్యావంతుల శాతం పెరుగుతున్నా, మరొకవైపు కనీసఅక్షరజ్ఞానం లేక, ప్రపంచ స్థితిగతులను తెలుసుకునే మార్గం కానరాక, బతుకు తెరువుకు చోటులేక అలమటిస్తున్నవారెందరో ప్రపంచంలో ఈనాటికీ దిక్కుతోచని సంకట స్థితిలోఉన్నారు. స్త్రీవిద్యకు పలు దేశాల్లో అవాంతరాలు ఏర్పడుతున్నాయి. తాలిబన్ల ఏలుబడిలో అఫ్ఘానిస్థాన్‌లో జరుగుతున్న అరాచకం స్త్రీ విద్యను సమాధి చేసింది. ఇకనైనా ప్రపంచం మారాలి. మూఢత్వ భావాలు అక్షరాస్యతకు అడ్డంకి కారాదు. అక్షరాస్యత విలువను గుర్తించి ప్రపంచంలోని పలు దేశాలు అందరికీ విద్యావకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నాయి. అనంతమైన విజ్ఞానం అక్షరంతోనే ప్రారంభం. అక్షరం చైతన్యానికి ఆలంబన. అక్షరం ప్రగతికిమూలం. అజ్ఞాన హరణానికి, విజ్ఞాన సముపార్జనకు అక్షరం అత్యంత శక్తివంతమైన ఆయుధం. ఆక్షరజ్ఞానం లేకపోవడం ఆధునిక సమాజానికి గొడ్డలిపెట్టు. 'చదువు' అనంతమైన సాగరం. అలాంటి చదువుల సాగరాన్ని, లవలేశమైనా మధించి, తద్వారా కొంతైనా జ్ఞానాన్ని మస్తిష్కంలోకి ప్రవేశపెట్టి, మేధస్సును వికసింపచేసుకోవడానికి ఒక భాష కావాలి. ఆ భాషకు లిపి కావాలి. లిపికి అక్షరం మూలం. కొన్ని అక్షరాల సముదాయాలే మన భావ వ్యక్తీకరణకు మూలాధారాలు. కాబట్టి ప్రతీ ఒక్కరూ నడుస్తున్న చరిత్రను గమనించి, తద్వారా సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, శాస్త్ర, సాంకేతిక, సమాచార రంగాల్లో అవగాహన పెంపొందించుకోవాలి. అందుకు విద్యఅవసరం. అలాంటి విద్యకు అక్షరజ్ఞానం అవసరం. ప్రపంచం పలురంగాల్లో ముందుకు దూసుకుపోతున్నది. అయితే కొన్ని దేశాల్లో, కొన్ని ప్రాంతాల్లో ఇంకా కొంతమంది ప్రజలు కనీస అక్షరజ్ఞానానికి నోచుకోకపోవడం అత్యంత దురదృష్టకరం. ఒకప్పుడు చదవడం, రాయడం మాత్రమే అక్షరాస్యతగా నిర్వచించడం జరిగింది. అయితే నేటిఆధునిక ప్రపంచంలో అక్షరాస్యత అంటే నాలుగు అక్షరాలు దిద్దుకుని, సంతకం నేర్చుకుని, అదే చదువనుకోవడం కేవలం అపోహ మాత్రమే. గతానికి, వర్తమానానికి ప్రపంచ పోకడలో హస్తిమశకాంతమంత వ్యత్యాసముంది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అక్షరాస్యత నిర్వచనం కూడా మారాలి. సమాజాన్ని అవగాహన చేసుకుని, మోసాలకు దోపిడీకి గురి కాకుండా అందివచ్చిన అవకాశాలు చేజారిపోకుండా వినియోగించుకోవడం, రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడం కోసం కుటుంబాలను సమర్థవంతంగా పోషించుకోవడం కోసం, ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలి. తమ పిల్లలకు సరైన విద్య అందించడం వంటి విషయాల్లో తగిన పరిజ్ఞానం, అవగాహన అవసరం. అందుకోసం ప్రతీ ఒక్కరూ తమ శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి అనువైన తెలివితేటలు అవసరం. అక్షరాస్యత అందుకు ప్రోద్బలమిస్తుంది. గతంలో జనాభా తక్కువ. ప్రతీ ఒక్కరు తమవృత్తుల్లో స్థిరపడి జీవనోపాధి పొందేవారు. ఉద్యోగావకాశాలు ఏ కొద్ది మందికో పరిమితమయ్యేవి. ఇప్పుడు ఆ పరిస్థితులు మారిపోయాయి. అనేక వృత్తులు అదృశ్యమైపోయాయి. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ చదువుకుని, ఉపాధి పొందవలసి ఉంది. ప్రతీ చిరు ఉద్యోగానికి సైతం విద్య కొలబద్ధగా మారింది. కాబట్టి అక్షరాస్యతకు విశేష ప్రాధాన్యత పెరిగింది. ప్రపంచ అక్షరాస్యతాశాతం 86.3 శాతంగా నమోదు కాబడింది. 15సంవత్సరాల కనీస వయసు గల బాల బాలికలు ఈ అక్షరాస్యతా శాతంలో ఉన్నారు. 15 సంవత్సరాలు దాటిన పురుషుల అక్షరాస్యతా శాతం 90శాతం, స్త్రీ అక్షరాస్యత 82శాతంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఇంకా 781 మిలియన్ల మంది ప్రజలకు కనీసం చదవడం, రాయడం రాదు. అభివృద్ధి చెందిన దేశాల్లో అక్షరాస్యతా శాతం 99.2శాతంగా ఉంది. అమె



రికాలో 88శాతం, చైనాలో సుమారు 97 శాతం అక్షరాస్యత నమోదు కాబడింది. ఆఫ్రికా దేశాల అక్షరాస్యత సుమారు 70 శాతం. ప్రపంచంలో అత్యధిక అక్షరాస్యత గల దేశంగా ఫిన్లాండ్‌ను పేర్కొంటున్నారు. ఉజ్బెకిస్థాన్, ఉక్రెయిన్, లాత్వియా, చెక్ రిపబ్లిక్ వంటిదేశాలు అధిక అక్షరాస్యత గల దేశాలుగా పరిగణింపబడుతున్నాయి. ఈ దేశాలు దాదాపుగా నూటికి నూరుశాతం అక్షరాస్యత సాధించాయి. శాన్ మారినో, ఎస్టోనియా, లిథువేనియా, బెలారస్, తజికిస్థాన్, అజర్బైజాన్, క్యూబా లాంటి దేశాలు 99 శాతానికిపైగా అక్షరాస్యత సాధించాయి. ఛాద్, గునియా, దక్షిణ సుడాన్, నైగర్ దేశాలు ప్రపంచంలో అతి తక్కువ అక్షరాస్యతగల దేశాలుగా పరిగణించబడుతున్నాయి. 19 శాతం అక్షరాస్యతతో అట్టడుగు స్థానంలో ఉండే నైగర్‌లో ప్రస్తుతం 35శాతం అక్షరాస్యత నమోదైంది. ప్రపంచంలో అత్యల్ప అక్షరాస్యత గల దేశాలుగా దక్షిణ సుడాన్, నైగర్‌లుపిలవబడుతున్నాయి. పశ్చిమ దక్షిణ ఆసియాలోను సబ్ సహారన్ ఆఫ్రికాలోను అక్షరాస్యులు అధికంగా ఉన్నారు. భారతదేశానికి పొరుగున ఉన్న బంగ్లాదేశ్ 78 శాతం, పాకిస్థాన్ 58 శాతం, అక్షరాస్యత కలిగి ఉన్నాయి. ఇక ఇతర దేశాల విషయానికి వస్తే యు.ఎ.ఇ 95 శాతం అక్షరాస్యత కలిగి ఉంది. భారతదేశంలో అక్షరాస్యతా శాతం 77.7గానమోదు కాబడింది. కేరళ 96.2 శాతంతో భారత్‌లో అత్యధిక అక్షరాస్యత గల రాష్ట్రంగా అవతరించబడింది. ఢిల్లీ 88.7శాతం, ఉత్తరాఖండ్ 84.4 శాతం, హిమాచల్‌ప్రదేశ్ 92.2 శాతంతో అక్షరాస్యతతో దేశంలో అగ్రగామి అక్షరాస్యతగల ప్రాంతాలుగా కొన్నిసర్వే ఫలితాలు సూచిస్తున్నాయి. బీహార్, అరుణాచల్‌ప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాలు 60-66 శాతం మధ్య తక్కువ అక్షరాస్యత 73.4 శాతంగా మహిళలఅక్షరాస్యత 59.5శాతంగా, తెలంగాణలో పురుషుల అక్షరాస్యత 80శాతంగా, మహిళల అక్షరాస్యత 65శాతంగా ఉన్నట్లు కొన్నినివేదికలు సూచిస్తున్నాయి. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేటప్పటికి దేశ అక్షరాస్యతా శాతం కేవలం 12 శాతం మాత్రమే. అయితే ఇంకా దేశం అక్షరాస్యతలో పరిపూర్ణత సాధించలేదు. భారతీయసగటు అక్షరాస్యత 77.7శాతం. రాబోవు సంవత్సరాల్లో సగటు అక్షరాస్యతా శాతం గణనీయంగా పెరగడానికి ఇంకా విశేషమైన కృషిజరగాలి. నవీన కాలంలో ప్రపంచం ఇంకా అక్షరాస్యతకు దూరంగాఉండడం క్షంతవ్యంకాదు. ప్రపంచంవేగంగా పరుగెడుతున్నా ఇంకా కొంతమంది మూర్ఖభావజాలంతో చదువు పట్ల వెనుకంజ వేయడం అవమానకరం. ఇకనైనా ప్రజల్లో చాందసవాద భావాలు మారాలి. తాలిబన్ల తరహా భావాలు అభివృద్ధికి ఆటంకం. లింగ వివక్షత లేని విద్యకు శ్రీకారం చుట్టాలి. అందరికీ విద్యఅందాలి. ప్రపంచం పరిపూర్ణమైన అక్షరాస్యత దిశగా సాగాలి. అక్షరాస్యత ప్రాధాన్యతను గుర్తించి, ప్రతీ సంవత్సరం సెప్టెంబరు 8వతేదీన యునెస్కో చొరవతో 1966వ సంవత్సరం నుండి జరుగుతున్న అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం 2022వ సంవత్సరంలో అధిక ప్రాధాన్యత సంతరించుకుంది. కొవిడ్ నేపథ్యంలో విద్యారంగం అత్యధికంగా నష్టపోయింది. ఈ దృష్ట్యా రాబోవు కాలంలో విద్యారంగాన్ని డిజిటలైజ్ చేయకతప్పదు. ఈ దిశగా సాగే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో అక్షరాస్యతకు సరైన నిర్వచనం ఇవ్వాలి. వేలాది వ్యర్థమైన మాయమాటలకంటే విలువైన ఒక్కమాటే విశ్వాన్ని చైతన్య పరుస్తుంది. అలాంటి మాటల తూటాలే ధరిత్రినేలి చరిత్ర సృష్టించిన సంఘటనలు కోకొల్లలు. రవిగాంచని చోటు కవి గాంచునన్న భావం అక్షరసత్యం. కవుల కావ్యాక్షరాలే సంఘ సంస్కరణలకు, స్వాతంత్ర్య కాంక్షకు ఆజ్యంపోసిన బీజాక్షరాలైన సందర్భాలెన్నో. అక్షరానికున్న శక్తిఅలాంటిది. అక్షరమంటే నాశనం కానిది. అలాంటి అక్షరసమూహాలే పదాల పొందికగా మారి చిందరవందరగా పడి ఉన్న పూలన్నింటినీ ఒకే దారంతో పూలమాలగా మార్చేందుకు ఆధారం. అలాగే అక్షరసమూహం అనంతమైన విజ్ఞానంగా మారేందుకు సోపానం. అక్షరాల మహిమ అనన్య సామాన్యం. అక్షరం ఒక ఆయుధం, అక్షరమే అనంతకోటిని నడిపేఆధారం. అక్షరాలను నేర్చుకుని ప్రపంచగతినే మార్చే మేధస్సు మానవుల సొంతం. అక్షరంలోనే అనంతవిశ్వం ఇమిడి ఉంది. అక్షర సమూహాలే పదాలు, పదాల కలయికలే వాక్యాలై, వాక్య సమూహాలే పాఠాలై, అధ్యాయాలై, పుస్తకాలై, మహాగ్రంథాలై మానవాళిని నడిపించగలవు. అక్షర జ్ఞానం లేకపోతే సమాజంలో ఛీత్కారాలే తప్ప సత్కారాలు మిగలవు. అంతటి విలువైన అక్షరసంపదను తృణీకరించవద్దు. అక్షరాస్యత లేకపోవడమే సమాజానికి శాపం. యునెస్కో వారి గణాంకాల ప్రకారం ఇప్పటికీ అగ్రరాజ్యమైన అమెరికాతో సహాపలుదేశాల్లో చాలా మంది నిరక్షరాస్యులుగా మిగలడం బాధాకరం. సౌత్ సహారన్ ఆఫ్రికా గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రపంచమంతా ఈ ఆధునిక యుగంలో ఇంకా నిరక్షరాస్యులుగా మిగలడం శోచనీయం. నిరక్షరాస్యత వలన కలిగే అనర్థాలను తెలియచెప్పి, ప్రజలను చైతన్యపరచడం ద్వారా అక్షరాస్యతా శాతం పెంచాలనేది యునెస్కో తపన. ●

# వర్సిటీల్లో ప్రమాణాలు దిగజారుతున్నాయా?

కె.రమేశ్ యాదవ్

విద్యావ్యవస్థలో నిధుల కేటాయింపులు, విశ్వవిద్యాలయాల్లో నియామకాల ప్రస్తుత పరిస్థితులను చర్చించినట్లయితే తెలంగాణ ఒక ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడితే కామన్ విద్యావిధానం ద్వారా ముఖ్యమంత్రి కొడుకైనా, అటెండర్ కొడుకైనా ఒకే బడిలో పక్కన పక్కన కూర్చొని చదువుకునే సౌకర్యాలుంటాయని, యూనివర్సిటీలను ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్ హార్వర్డ్ యూనివర్సిటీల సరసన నిలిపే విధంగా వర్సిటీలను తయారు చేద్దామని విద్యార్థులను, విద్యార్థి నాయకులను ఆనాడు ఊహల్లో ముంచిన నేటి పాలకులకు వర్సిటీల పట్ల పట్టింపు ఎందుకులేకపోయిందో అర్థంకాని అవమానకర పరిస్థితి నేడు దాపురించింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో దాదాపుగా మొత్తం 2979 ప్రొఫెసర్ పోస్టులు ఉండగా అందులో ప్రస్తుతం 2152 ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంటే దాదాపు మూడువంతుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ 75 శాతం ఖాళీలలో కొన్ని శాఖల్లో ఒకే ఒక ఆచార్యుడితో నెట్టుకొస్తున్న శాఖలు కొన్ని ఉన్నాయి. 60ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ఉద్యమానికి ఊపిరిలూదిన, ఉస్మానియా విశ్వవిద్యాలయం వంటి 100 ఏళ్లు నిండిన యూనివర్సిటీలో ఉండాల్సిన ప్రొఫెసర్లు 1280మంది. ఇందులో ప్రస్తుతం ఉన్నది కేవలం 325 మంది ప్రొఫెసర్‌లు మాత్రమే. అంటే 955 ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఒక్క ఉస్మానియా విశ్వవిద్యాలయంలోనే దర్శనమిస్తున్నాయి. అంటే మిగతా వర్సిటీల పరిస్థితి, డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, పాఠశాల విద్యావ్యవస్థ రాష్ట్రంలో ఎంతగా కుంటుపడిందో, పడుతుందో, పట్టిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్ర వర్సిటీలపై నిర్లక్ష్యానికి ప్రధాన కారణం లేకపోలేదు. నాడు కే.జి నుంచి పీ.జి వరకు ఉచిత విద్య అని నినాదించిన వారే. నేడు గ్రామీణ ప్రాంత ప్రాథమిక విద్య నుండి యూనివర్సిటీ విద్య వరకు అన్నింటిని ఎత్తేస్తు కొన్నింటిని నిర్లక్ష్యం చేస్తూ, కొన్నింటిని ప్రభుత్వ విద్యను నిండాముంచి ప్రైవేట్ విద్యాసంస్థలకు దోచిపెట్టే ప్రణాళికలే అమలవుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రభుత్వ వర్సిటీలను పట్టించుకోకపోవడం, నిధుల కేటాయింపులు చేయకుండా, బోధన బోధనేతర సిబ్బంది పోస్టుల భర్తీ చేయకుండా వర్సిటీల భూములను కబ్జాలకు కేంద్రంగా చేస్తూ నిర్లక్ష్యం చేయడం మూలంగా తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ విద్యాసంస్థలే దిక్కుఅనే ఆలోచన కల్పించడం జరుగుతుంది. ప్రభుత్వ వర్సిటీలను పట్టించుకోకపోవడానికి నిధుల కొరత సృష్టించడానికి గలకారణాల్లో ప్రధానమైంది నేడు యూనివర్సిటీల్లో పల్లెటూర్లకు చెందిన పేద, బడుగు, బలహీన వర్గాల నుండి వచ్చేవారే నూటికి 95 శాతం వరకు ఉంటున్నారు. అంటే పాలకుల వర్గాలు ఎవరు కూడా ప్రభుత్వ వర్సిటీల్లోకి రావడం లేదు. ఇదే సమయంలో వారు ప్రైవేట్ ప్రముఖ విద్యాసంస్థలు లేదావిదేశాల్లో ఉన్నత చదువులకు వెళ్తున్నారు. కాబట్టి పాలకుల నిర్లక్ష్యానికి ఇది ప్రధాన కారణంగానూ గ్రహించవచ్చు. ఇప్పటికేరాష్ట్ర వర్సిటీలు కేవలం ప్రభుత్వ కొలువుల ప్రిపరేషన్‌కు ఆవాస కేంద్రంగా నిలుస్తున్నాయితప్ప ఎటువంటి తరగతుల నిర్వహణ గాని, పరిశోధనలుగాని, చర్చలు గాని, సదస్సుగాని, సమావేశాలు గాని నిర్వహించబడడం లేదు. కొన్ని శాఖల్లో కొంత మంది ప్రొఫెసర్లకు ఆసక్తి ఉన్నా నిర్వహణ సౌకర్యాలు లేవు. ●

# యుద్ధం తీవ్రతలో చైనా హస్తం!

కనుమ ఎల్లారెడ్డి

తూర్పు ఆసియాలో ఉత్తర కొరియా ఒకటి. చైనాకు మిత్రదేశం. రెండు దేశాల రక్షణ వ్యవస్థ అత్యంత బలోపేతం. ఉక్రెయిన్ యుద్ధంవల్ల రష్యాకు చైనా దగ్గర అయింది. వాస్తవంగా రష్యాకు అమెరికాకు పోసాగదు. ఈ నేపథ్యంలో అగ్రదేశం అటు తైవాన్‌కు, ఇటు ఉక్రెయిన్‌కు ఆయుధ సరఫరా చేస్తుండటంతో చైనా కలవరపాటుకు గురైంది. ముఖ్యంగా తైవాన్‌కు ఆయుధ సరఫరా చేయడం చైనాకు ఆగ్రహం తెప్పించింది. ఇవన్ని అగ్రదేశం ఏమాత్రం పట్టించుకోలేదు. అయితే ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు ఆయుధాలు సరఫరా చేయాలని తద్వారా అమెరికాకు చెక్‌పట్టాలని ఉత్తర కొరియా కూడా తలుస్తోంది. అందుకే ఉత్తర కొరియా రష్యాకు ఆయుధాలు ఇవ్వాలని నిర్ణయించుకుంది. ఒక అగ్ర దేశానికి (రష్యా) మరో దేశం ఆయుధాలు సరఫరా చేయడం ఇదే ప్రథమం. ఉత్తర కొరియా ఒకప్పుడు రష్యా ప్రాపకంలోనే ఉండేది. 1948 సెప్టెంబర్ 9న కమ్యూనిస్టు దేశంగా మారింది. ఈ దేశం ఎక్కువగా ఖనిజాలు, లోహ ఉత్పత్తులు ప్రధానంగా ఎగుమతులు చేస్తున్నది. ఉక్రెయిన్‌తో రష్యానెలల తరబడి యుద్ధం చేస్తున్నా ఉక్రెయిన్ పూర్తిగా రష్యా హస్తగతం చేసుకోలేకపోతోంది. అందుకు కారణం ఉక్రెయిన్‌కు అమెరికా అణు సహాయం చేస్తోంది. అందుకే ఉక్రెయిన్ రష్యాకు ఏమాత్రం లొంగకుండా యుద్ధం చేస్తోంది. అది తెలిసే చైనా ప్రోద్బలంతో రష్యాముందడుగువేసింది. ఉత్తర కొరియాను అణుసహాయం కోరమని రష్యాను అభ్యర్థించినట్లు తెలుస్తోంది. రష్యా కూడా చైనా మాటలలోని అంతర్యాన్ని గ్రహించి ఉక్రెయిన్‌కు అమెరికా ఎలాఆయుధాలు సరఫరాచేస్తుందో తెలుసుకొని, ఇప్పుడు రష్యాకు ఉత్తరకొరియా దేశం నుంచి ఆయుధాలు సరఫరా చేసుకోవాలని తలంచింది. అందుకు తడవుగా రష్యా ఉత్తర కొరియా నుంచి ఆయుధాలు దిగుమతి చేసుకుంటున్నదని అమెరికాలోని వార్తసంస్థ న్యూయార్క్ టైమ్స్ ఓ నివేదిక వెల్లడించింది. చాలా శక్తి పాటవం గల ఆయుధాలు ఉత్తరకొరియా నుంచి రష్యా దిగుమతి చేసుకుంటున్నది. అయిన ఉక్రెయిన్ బెదరలేదు. ఉత్తరకొరియా నుంచి రష్యా ఎన్నిఆయుధాలు దిగుమతి చేసుకున్నదనేది స్పష్టంగా తెలియడం లేదు. మొత్తానికి రష్యా ఉత్తరకొరియా నుంచి ఆయుధాలు దిగుమతి చేసుకుంటున్నట్లు భోగట్టా. రష్యా, ఉత్తరకొరియా నుండి రాకెట్లు, ఫిరంగులు కొనుగోలు చేస్తోంది. దీన్నిబట్టి చూస్తే రష్యాదగ్గర ఉన్న ఆయుధాలు ఏవి కూడా ఉక్రెయిన్‌పై ప్రభావం చూపడం లేదనేది సుస్పష్టం. అయితే రష్యా దగ్గర ఉన్న ఆయుధాలు నిస్సారమైనవా! అనే అనుమానం కలుగుతోంది. అందుకు నిదర్శనంగారష్యా, ఇరాన్ నుండి డ్రోన్లను తెప్పించుకుంది. అవి సమర్థవంతంగా పనిచేయకపోవడంతో రష్యా కలవరం చెంది ఉత్తర కొరియా నుంచి ఆయుధాలు దిగుమతి చేసుకోవాలని నిర్ణయించుకుంది. ఉక్రెయిన్‌ను నిలువరించాలంటే రష్యాఆయుధాలు సరైన ఫలితాలు ఇవ్వడం లేదని ఓసమాచారం. ఉక్రెయిన్ ఇంతకాలం లొంగకపోవడానికి బలమైన కారణం



అమెరికా నుంచి ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరా కావడమే. అది రష్యాకు ఆగ్రహం తెప్పించినట్లు అయింది. అది చైనా పసిగట్టి కమ్యూనిస్ట్ దేశమైన ఉత్తరకొరియాను రష్యా దగ్గరకు చేర్చింది. ఎందుకంటే రష్యాలో ఉన్నది కమ్యూనిస్ట్ పార్టీనే. రష్యాకు, ఉత్తర కొరియా చెలిమికి చైనా మధ్యవర్తిత్వం వహించి రెండు దేశాలను దగ్గరకు చేర్చింది. నిజానికి ఉత్తరకొరియాకు, దక్షిణ కొరియాకు ఏ మాత్రం సరిపోదు. అయితే ఉత్తర కొరియా చాలా బలమైన దేశం. దక్షిణ కొరియా ఆ స్థాయిలో లేదు. అందుకే చైనా ప్రోద్బలంతో రష్యా ఉత్తర కొరియా నుంచి ఆయుధాలు సరఫరా చేసుకోమని సూచించినట్లు తెలుస్తోంది. ఇవన్నీ అగ్రదేశమైన అమెరికాకుతెలుసు. అందుకే ఉక్రెయిన్‌కు సహాయం అందిస్తోంది. యుద్ధం ఇంతవరకు కొనసాగడమంటే అమెరికా సమకూర్చిన ఆయుధాలే. ఇదే రష్యాకు కంటగింపుగా ఉంది. అందుకే అమెరికాకు శత్రుదేశాలైన అటుచైనా, ఇటు ఉత్తర కొరియాతో సన్నిహితంగా రష్యా మెలగుతోంది. దీని వెనుక అంతా చైనాహస్తం ఉందని తెలుస్తోంది. మామూలుగా రష్యాకు, ఉత్తర కొరియాకు స్నేహ సంబంధాలు అంతంతమాత్రమే. రష్యాను ఉత్తర కొరియాను బలోపేతం చేస్తే అమెరికాను నిలువరించవచ్చని చైనా తలుస్తోంది. అందుకే విశ్వంలోని కమ్యూనిస్ట్ ప్రభుత్వాలను ఏకం చేయాలనే ధోరణి కానవస్తోంది. రష్యా యూరోప్, ఆసియా ఖండాలలో వ్యాపించి ఉంది. యూరోప్‌లో రష్యాబలమైన దేశాలలో ఒకటి. అందుకే చైనా ఆసియా ఖండంలోని ఉత్తరకొరియాకు, రష్యాకు స్నేహహస్తం అందించడానికిపూనుకుంది. దాని ఫలితమే రష్యా, ఉత్తర కొరియా నుంచి ఆయుధాలు కొనుగోలుకు ముందుకు వచ్చింది. ఇదంతా గమనిస్తే రష్యాఅణు పాటవంపై అనుమానాలు కలుగుతున్నాయి. రష్యాలోని ఆయుధ సామాగ్రి, క్షిపణులు నిస్సారమా! అనే సందేహం కలుగుతోంది. కేవలం సైనికులు మాత్రమే ఎదురొడ్డి పోరాడుతున్నారు. వారి చేతిలో బలమైన ఆయుధాలు లేవని స్పష్టమవుతోంది. రష్యా, ఉక్రెయిన్ దేశంలోని కీలకమైన నగరాలను ధ్వంసం చేసినా అది ఇంకా అత్యంత కీలకం. దుర్భేద్యమైన కీవ్ నగరాన్ని స్వాధీనం చేసుకోలేకపోతున్నది. దీనికి బలమైన కారణం అమెరికా అందిస్తున్న ఆయుధాలే ఇందులో సందేహంలేదు. దీన్ని బట్టి చూస్తే అమెరికా, తైవాన్‌కు ఉక్రెయిన్‌కు కేవలం సరఫరా చేసిన ఆయుధాలే ఇంత బలోపేతమైతే, ఇంకా అమెరికా ఎంత బలమైన అణు పాటవం కలదో అర్థమవుతోంది. ఒకవేళ రష్యా ఆగ్రహించి అమెరికాపై కాలుదువ్వితే మాత్రం పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. అందుకే రష్యా వెనకడుగు వేస్తోంది. అమెరికా, రష్యా యుద్ధం వస్తే చైనా, ఉత్తర కొరియా రష్యాకు మద్దతు పలకవచ్చని వాటి ఉద్దేశంగా ఉంది. ఇది ఏమాత్రం అమెరికా పరిగణనలోకి కూడా తీసుకోదు. అమెరికాపై కాలు దువ్వడానికి ఉత్తర కొరియా సాహసించదు. చైనా, రష్యా మద్దతు ఇస్తున్న అంత తెలివి తక్కువ పని చేయదు. చైనా మాత్రం అమెరికాతో యుద్ధం చేయాలనే ధోరణిలో ఉంది. అందుకు అమెరికా ఏమాత్రం బెదరకుండా తైవాన్‌కుభారీ ఆయుధ సరఫరా చేసింది. ఇది చైనాకు సహించడం లేదు. అందుకే రష్యాకు ఉత్తరకొరియా ఆయుధాలు సరఫరా చేయండని, వాటిని కొనుగోలు చేయమని రష్యాకు తెలియపరచి తద్వారా రెండు దేశాలు పరస్పరం దగ్గరవుతాయని చైనా ఎత్తుగడగా ఉంది. ఇప్పుడు ఉత్తర కొరియా అందించిన ఆయుధాలతో రష్యా ఏమాత్రం ఉక్రెయిన్‌ను నిలువరిస్తుందో తెలుస్తుంది. యుద్ధం ఆగిపోయి ప్రపంచ శాంతి నెలకొనాలని అన్ని ఖండాలలోని దేశాలు కోరుకుంటున్నాయి. ●

# ప్రజావాక్కు



## విజృంభిస్తున్న వ్యాధులు

ఇటీవలి వర్షాలకు శ్రీకాకుళం జిల్లాలో పలు సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా అన్ని చోట్లా రోగపీడితులు కనిపిస్తున్నారు. జలుబు, జ్వరం, ఒళ్లనొప్పులతో బాధపడుతున్న వారు దాదాపుగా ప్రతీ ఇంటిలో కనిపిస్తున్నారు. దీనికితోడు దేశవ్యాప్తంగా కరోనా కేసులు కూడా పెరుగుతుండడంతో రోగులకు కరోనాభయం కూడా తోడయింది. విషజ్వరాలు, మలేరియా, డయేరియా, డెంగ్యూ, ఫైలేరియా వంటి వ్యాధులబారిన వేలాది మంది పడి ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సిబ్బందితోపాటు మందుల కొరత కూడా వేధిస్తుండడంతో రోగులు ప్రైవేట్ ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కావాల్సిన రక్తపరీక్షలకు పరికరాలు పనిచేయకపోవడం వలన తప్పనిసరిగా ప్రైవేట్ ల్యాబ్‌లకు వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వర్షాకాలంలో ముందస్తు నివారణా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ముందుగా ఆదేశించినా తదనుగుణంగా పటిష్టమైన కార్యాచరణ చేపట్టడంలో జిల్లావైద్యఆరోగ్య శాఖవిఫలమైందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## వారసత్వ కట్టడాలను కాపాడుకోవాలి

తెలంగాణ రాష్ట్రంలోనే హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరంగా, విద్యాబాండాగారంగా, వైద్యరంగంలో, సాంస్కృతి రంగంలో పురోగమిస్తున్న ఓరుగల్లు నగరానికి యునెస్కో గుర్తించిన అభ్యసన నగరాల ప్రపంచ నెట్‌వర్క్‌లో భాగస్వామి కావడం అభినందనీయం. చారిత్రకంగా సుప్రసిద్ధమైన ఓరుగల్లు నగరానికి గుర్తింపు రావడం పట్ల ఉమ్మడి వరంగల్ జిల్లావాసుల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. యునెస్కో సుస్థిర సమగ్ర అభివృద్ధికి కార్యక్రమాలు చేపట్టడానికి వీలుకలిగే ఈ గుర్తింపు వల్ల మరోసారి ఓరుగల్లు నగరం కీర్తిప్రతిష్టలు ప్రపంచవ్యాప్తంగా అయ్యే అవకాశం ఉంది.

-కామిడి సతీష్‌రెడ్డి, గోపాల్‌పూర్, హన్మకొండజిల్లా

## చరవాణిని దూరం చేయాలి

అత్యధిక నేరాలకు చరవాణిలే కారణమని ఓ అధ్యయనంలో తేలింది. నేరాల సంఖ్య గణనీయంగా పెరగడానికి, ప్రపంచం ఇంతదారుణంగా తయారవ్వటానికి చరవాణులే కారణమవుతున్నాయి. చరవాణులను దూరం చేసి, పుస్తకాలకే పిల్లల్ని చేరువ చేయాలి. పుస్తకాలు మాత్రమే మనిషికి జ్ఞానాన్ని ఇస్తాయి అన్నసత్యంఅందరికి తెలుసుకాబట్టి పుస్తకాలకే అందరూ ప్రాముఖ్యం ఇవ్వాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## విశ్వాస తీర్మానాల సీజన్

దేశంలో ఇప్పుడు విశ్వాస తీర్మానాల సీజన్ నడుస్తున్నట్లుంది. బిజెపియేతర పార్టీ పాలిత రాష్ట్రాల్లో వారం క్రితం ఢిల్లీలో ఆప్ సర్కారు విశ్వాసతీర్మానం పెట్టుకుని నెగ్గింది. నిన్న జార్ఖండ్‌లో యూపిఏ సర్కారు కూడా అదే బాట పట్టింది. రెండు చోట్లా అధికారంలో ఉన్న బిజెపి వ్యతిరేక పక్షాలు తమ తమ పార్టీల్లో కేంద్ర ప్రాయోజిత చీలికల్ని నివారించడానికి ఈ మార్గాన్ని ఎన్నుకున్నాయి. ప్రమాదబీమా, జీవితబీమాల కోసం ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకొని అదనపు ప్రీమియం కట్టుకున్నట్టు ప్రజల విశ్వాసం పొంది పూర్తి మెజారిటీతో ఐదేళ్లకోసం వారి నుండి లైఫ్ గ్యారెంటీ పొందిన పార్టీలు, మళ్లీ మధ్య మధ్యలో ఇలా విశ్వాస తీర్మానాలద్వారా గ్యారంటీలు పొందాల్సి రావడం విడ్డూరం. కేంద్రంలో అధికారం ఉన్న పార్టీ తనకు అస్మదీయులు కానీ పార్టీల్నినిరంతరం అభద్రతా భావంలో ఉండేలా చూడడం అంటే అదిఅనైతికం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## వ్యాసెక్టమీకి ముందుకు రావాలి

ఒకరిద్దరు పిల్లలు తర్వాత సంతాన నిరోధానికి దంపతులకు శస్త్రచికిత్స శాశ్వత పరిష్కారం. ఇందుకోసం పురుషులకు చేసే వ్యాసెక్టమీ, మహిళలకు చేసే ట్యూబెక్టమీ అందుబాటులో ఉన్నాయి. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ మహిళలే చేయించుకోవాలనే పాతతరం సంప్రదాయం నేటికీ కొనసాగుతుంది. మగవారి ఆలోచన తీరు మారాలి. తాము ఆపరేషన్ చేయించుకొనేందుకు ముందుకు రావాలి. వైద్యులు వ్యాసెక్టమీ గురించి అవగాహన కల్పించాలి. దీనిపైఉన్నసందేహాలను నివృత్తిచేయాలి. వ్యాసెక్టమీ శస్త్రచికిత్సలు ఒక చిన్నపాటి గాటుతో చేస్తారు. ఆపరేషన్ అయిన వెంటనే ఇంటికి వెళ్లిపోవచ్చు. మూడు రోజుల తర్వాత పనులను యథావిధిగా చేసుకోవచ్చు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఈ శస్త్రచికిత్సలు ఉచితంగా చేస్తారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ఎవరిని మభ్యపెడుతున్నారు?

సిపిఎస్‌పై మూడు సంవత్సరాల తర్వాత పరిష్కారం వెదుకుతున్నానని ముఖ్యమంత్రిగారు చెప్పడం హాస్యాస్పదంగాఉంది. అవగాహనలేక హామీ ఇచ్చామన్నారు. నిజానికి అగ్రిగోల్డ్ బాధితుల నుంచి ఏ ఒక్కరికి ఇచ్చిన హామీని సక్రమంగా, సమగ్రంగా అమలు చేసింది లేదు. పాదయాత్రలో చెప్పిన దానికి పూర్తి విరుద్ధంగా పాలన సాగుతుంది. విభజన హామీలు కేంద్రం మెడలు వంచి మరీ సాధిస్తామని చెప్పి, ఇప్పుడు బాధ్యత అధికారులదే అంటున్నారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విధుల్లో అశ్రద్ధ వహిస్తే చర్యలు : కలెక్టర్ ఢిల్లీరావు

విజయవాడ,సెప్టెంబరు 7,ప్రభాతవార్త: గృహ నిర్మాణాలపై అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడంలో వెనుకాడనని,తన సహనాన్ని పరీక్షించవద్దని, అప్పగించిన పనులను గడువులోపు పూర్తి చేయాలని,లేకపోతే చర్యలు తప్పవని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు అధికారులను హెచ్చరించారు. కలెక్టరేట్ నుండి గృహ నిర్మాణ ప్రగతిపై బుధవారం ఆయన ఎంపీడీఓలు,తహశీల్దార్లు,మున్సిపల్ కమిషనర్లు,గృహ నిర్మాణ శాఖ ఏఈలు,మండల స్పెషల్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలపై



ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని,నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాల్సి భాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. ప్రతి వారం సమావేశాలు నిర్వహించి గృహ నిర్మాణ ప్రగతిపై లక్ష్యాలను నిర్దేశిస్తున్నామని, నిర్మాణాలకు అవసరమైన సామాగ్రిని సమకూరుస్తున్నప్పటికీ లక్ష్యాలను సాధించలేక పోవడం సహించరానిదన్నారు. డిసెంబరు మాసాంతానికి 15వేల గృహ నిర్మాణాలను పూర్తి చేయాలన్న లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకోవాలన్నారు. బిలో బేస్మెంట్ లెవల్,బేస్మెంట్ లెవల్,రూఫ్ లెవల్,రూఫ్ కాస్టింగ్ లెవల్ కు తీసుకువచ్చి నిర్మాణాలను పూర్తి చేసేందుకు లక్ష్యాలను నిర్దేశించుకొని అమలు చేయాలన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కొండపల్లి,తిరువూరు,నందిగామ,జగ్గయ్యపేట మున్సిపాలిటీలలో బేస్మెంట్ లెవల్,రూఫ్ లెవల్,రూఫ్ కాస్టింగ్ లెవల్ లో ఉన్న సుమారు 5వేల గృహాలను పూర్తి చేయాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని 3వేల గృహాలను,కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో సుమారు 1300 గృహాలను,తిరువూరు మున్సిపాలిటీ పరిధిలో 160 గృహాలను,నందిగామ మున్సిపాలిటీ పరిధిలో 220 గృహాలను,జగ్గయ్యపేట మున్సిపాలిటీ పరిధిలో 2వేల గృహాలను పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 11 మండలాలకు సంబంధించి బేస్మెంట్ లెవల్,రూఫ్‌లెవల్,రూఫ్ కాస్టింగ్ లెవల్‌లో ఉన్న 10 వేల గృహాలను పూర్తి చేయాలన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్,డీఆర్ఓ కె.మోహన కుమార్,హౌసింగ్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శ్రీదేవి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రవికాంత్, విజయబాబు, ఖాజావలి,రాంప్రసాద్,మల్లేశ్వరరావు,మున్సిపల్ కమిషనర్లు,యంపిడిఓలు పాల్గొన్నారు.

## ప్రభుత్వవైద్యశాలలో అంతర్గత సిసి రోడ్లు ఏర్పాటు చేయాలి



జగ్గయ్యపేట, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :జగ్గయ్యపేట పట్టణంలోని ప్రభుత్వవైద్యశాలను సందర్శించిన ఏపి మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ సిఇ కూనపరెడ్డి శ్రీనివాసరావును కలుసుకున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ఆసుపత్రి కమిటి సభ్యులు ప్రభుత్వవైద్యశాలలో అంతర్గత సిసి రోడ్లు,డ్రైనేజ్, మార్చురీ గదులను ఏర్పాటుచెయ్యాలని ఈమేరకు ప్రతిపాదనలు పంపిస్తున్నామని కోరారు. బుధవారం పట్టణానికి విచ్చేసిన సిఇ శ్రీనివాసరావు ఆసుపత్రిలో రూ.3.25 కోట్ల నిధులతో నిర్మిస్తున్న ఆసుపత్రి అదనపు గదుల నిర్మాణ పనులు, మౌళిక వసతులను పరిశీలించి, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, త్వరగా గతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. ఈసందర్భంగా కలుసుకున్న నాయకులు తమ ప్రతిపాదనలు కూడా ఆమోదించాలని కోరారు. కాగా కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు కఠారి హరిబాబు, ఎంఎల్ఏ కార్యాలయ సిబ్బంది తోట సుధాకర్, వైద్యాధికారులు డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 'దేవుని సేవతోపాటు పేదలకు చేయూత అవసరం'



గుడివాడ, సెప్టెంబరు 7 ప్రభాతవార్త: కుటుంబాన్ని వదులుకుని దేవుని సేవ చేస్తున్న రవికాంత్ పేదలకు చేయూత అందించాలని ఫాదర్ గుజ్జుల మైఖేల్ అన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులోని మౌంట్ కార్మెల్ (ఆర్‌సిఎం) సహాయగురువు రవికాంత్ జన్మదినోత్సవాన్ని సహచర గురువుల మధ్య విచారణ గురువు ఫాదర్ మైఖేల్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రార్ధించే పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న అని మదర్ థెరిస్సా అన్నారని అన్నారు. కౌన్సిల్ సభ్యులు యేలేటి విలియం జోషి, జీవరత్నరాజు, రెబ్బ బాలరాజు, ఇంటి స్వామిదాను, ఉపదేశకులు తోట క్రీస్తురాజు, భాస్కర్, కిరణ్, సబాస్టిన్, యూత్ అధ్యక్షుడు వంశీ, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారికి కొడాలి చిన్ని ప్రత్యేక పూజలు



గుడివాడ, సెప్టెంబరు 7 ప్రభాతవార్త: స్థానిక శరత్ థియేటర్‌లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కొడాలి నాని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఎనిమిదవరోజు బుధవారం స్వామివారికి వేద పండితులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే నాని సోదరుడు కొడాలి చిన్ని స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు యార్లగడ్డ సత్యభూషణ్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సహృదయ ట్రస్ట్ స్కాలర్‌షిప్‌లు



నందివాడ, సెప్టెంబరు 7 ప్రభాతవార్త: మండలంలోని తమిరిశ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సహృదయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆళ్ల గోపాలకృష్ణ గోఖలే పూర్వ విద్యార్థులకు, ప్రస్తుత విద్యా సంవత్సరం 2021-22 పదవతరగతి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ను బుధవారం అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ తెలిపారు. ఎనిమిది మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.8000లు చొప్పున మొత్తం రూ.64,000లు అందజేశారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ గోఖలే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 9 వ తరగతులలో 85శాతం పైబడి మార్కులు సాధించిన విద్యార్థులకు మెరిట్ ఎస్.పి స్కాలర్‌షిప్‌ అందజేస్తానని తెలిపారు. మండల స్థాయిలో పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో మొదటి స్థానం సాధించిన కోరుకుట్ల పావని(526/600)కు చారిటబుల్ ట్రస్టు తరుపున రూ.8000లు, గ్రామ ప్రముఖుడు పెరవలి బుజ్జి రూ.5000లు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు ఆళ్ల శేషయ్య, కోటలి చిన్ని గ్రామ సర్పంచ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 13న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

గుడ్లవల్లేరు, సెప్టెంబరు 7 ప్రభాతవార్త: గుడ్లవల్లేరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 13వ తేదీ మధ్యాహ్నం 2గంటలకు ఎంపిపి కొడాలి సురేష్ అధ్యక్షతన జరుగుతుందని ఇన్‌ఛార్జి ఎంపిడిఓ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

## 'జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి'



గుడ్లవల్లేరు, సెప్టెంబరు 7 ప్రభాతవార్త: మండలంలోని వడ్లమన్నాడు గ్రామ పంచాయితీ పరిధిలోని కొండిపాలెంలో ఉన్న జగనన్న కాలనీ లేఅవుట్‌ను జిల్లా పంచాయితీ అధికారి జివి.సూర్యనారాయణ బుధవారం పరిశీలించారు. కాలనీలోని అన్ని సౌకర్యాలను గురించి లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలో నీటి సరఫరా, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయ సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, ఈఓపిఆర్డి దిలీప్‌కుమార్, కార్యదర్శి ఉమామహేశ్వరరావు, పెన్నేరు ప్రభాకరరావు, ఉప సర్పంచ్ జి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కేశతండా పంచాయతీలో ఘనంగా గణపతి నవరాత్రులు



ఎ కొండూరు, సెప్టెంబరు 7, ప్రభాతవార్త : ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం కేశతండా గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ జమలమ్మ, పెద్దబాబు, విద్యా కమిటీ చైర్మన్ జరబల చంద్రశేఖర్, వైసిపి నాయకులు రామారావుల ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులను పురస్కరించుకొని గ్రామా తండా మండపం వద్ద గత నెల 31 నుండి ఈ నెల 8 వరకు గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించి నవరాత్రులను ఘనంగా నిర్వహించారు. ఈ 9 రోజుల పాటు అనేక మంది భక్తులు పాల్గొని అయ్యగారు (పూజారి) ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నవరాత్రుల సందర్భంగా బుధవారం సర్పంచ్ జమలమ్మ, పెద్దబాబు, పి.సి.చైర్మన్ చంద్రశేఖర్‌లు సుమారు 1500 మంది భక్తులకు వినాయక మండపం వద్ద భారీ ఎత్తున అన్నదానం నిర్వహించి భక్తి పారవశ్యంలో, రంగురంగుల విద్యుత్ దీపాలతో గణేశుని అలంకరించి భక్తి ప్రపత్తులతో నవరాత్రులనునిర్వహించి గురువారం నిమజ్జన కార్య క్రమం నిర్వహిస్తున్నందుకు కేశాతండా, కృష్ణారావుపాలెం గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలు, భక్తులు,గ్రామతండా ప్రజలు సర్పంచ్ జమలమ్మ పెద్దబాబు, చంద్రశేఖర్, రామారావులను అభినందించారు.

# విజయవాడ వార్త



## మద్యం సేవించి వాహనం నడిపిన 5గురికి జరిమానా

విజయవాడ క్రైం,సెప్టెంబరు 7,ప్రభాతవార్త: మద్యం సేవించి వాహనం నడుపుతున్న నిందితులకు 5 గురికి మున్సిపల్ కార్పొరేషన్ మెజిస్ట్రేట్ యు.రామ్మోహన్ రూ.55వేల జరిమానాను విధించారు.నగరంలో విస్తృతంగా పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీల్లో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 5గురు నిందితులను అరెస్ట్ చేసి,మున్సిపల్ కార్పొరేషన్ కోర్టు మెజిస్ట్రేట్ యు.రామ్మోహన్ వద్ద బుధవారం 2 ట్రాఫిక్ పోలీసులు హాజరుపర్చారు. విచారించిన ఆయన లైసెన్సు లేకుండా వాహనం నడపడమే కాక మద్యం సేవించి వాహనం నడుపుతున్నందుకు గాను ఒక నిందితునికి రూ.15వేల జరిమానాను విధించారు. లైసెన్సు ఉండి,మద్యం సేవించి వాహనం నడుపుతున్న మరో నలుగురు నిందితులకు ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున జరిమానాను విధించారు. బెంచి నిర్వహణలో ఎస్‌టిసి బెంచి క్లర్క్ కొత్వాల్ అప్జల్ ఆలి,సిబ్బంది చారి,కుమార్,మున్వర్ భాషాలు పాల్గొన్నారు.

# మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యలకు త్వరలోనే పరిష్కారం

### మేయర్ రాయన భాగ్యలక్ష్మి

విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 7,ప్రభాతవార్త: ఉపాధ్యాయులు సమస్యలను రాతపూర్వకంగా తమ దృష్టికి తీసుకొస్తే సంబంధిత మంత్రితో లేదా అధికారులతో సంప్రదించి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. నగరపాలక సంస్థ పాఠశాలల్లో అజమాయిషీ,పరిపాలన భాధ్యతలను పాఠశాల విద్యాశాఖకు అప్పగించినందున, పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు గాను ఆమె నగరపాలక సంస్థలో పనిచేస్తున్న అన్ని పాఠశాలల ఉపాధ్యాయ సంఘ నాయకులను పిలిపించి చర్చించారు. ఈ సమావేశానికి 11 ఉపాధ్యాయ సంఘాల నుండి ఒక్కో సంఘానికి ఇద్దరు ప్రతినిథుల చొప్పున ఒక సంఘం నుండి ఒకరు మొత్తం 23 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భాధ్యతలు స్వీకరించిన వెంటనే ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల కోసం ప్యానెల్ లిస్ట్ తయారు కాకపోతే వెంటనే తయారు చేయించి 4గురికి స్కూల్ అసిస్టెంట్‌లకు ప్యానెల్ గ్రేడ్ ప్రదానోపాధ్యాయులుగా పదోన్నతులు కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఉపాధ్యాయులకు పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించిన వెంటలనే కాలయాపనన కావించకుండా 10 మంది సెకండరీ గ్రేడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు కల్పించడం జరిగిందని, ఒకరికి ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయునిగా పదోన్నతులు కల్పించామని,రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడం కోసం 250 మంది విద్యా వాలంటీర్స్‌ను నియమించామని పేర్కొన్నారు. నగరపాలక సంస్థలో పెండింగ్‌లో ఉన్న ఇంక్రిమెంట్ ఎరియర్ బిల్లులు,రిటైర్ అయిన ఉపాధ్యాయుల జిఐఎస్,అర్థజీతపు పెండింగ్ బిల్లులు,010 కంటే ముందున్న నోషనల్ ఇంక్రిమెంట్ ఎరియర్ బిల్లులు,ప్రాన అకౌంట్ కంటే ముందు ఉన్న సిపిఎస్ అమౌంట్‌లు,తెలుగు పండితుల పదోన్నతులు,398 స్పెషల్ టీచర్స్ నోషనల్ ఇంక్రిమెంట్‌లకు సంబంధించిన సమస్యలు తదితర విషయాలను సంఘ నాయకులు లేవనెత్తగా వాటిని ఆమె సావధానంగా విని, పరిష్కారం కోసం



అధికారులతో,డిస్ట్రిక్ట్ ట్రెజరీ అధికారులతో చర్చిస్తానని,త్వరలోనే విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ వద్దకు సంఘ నాయకులను తీసుకెళ్ళి సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. చివరగా సంఘ నాయకులు పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని,విద్యా వాలంటీర్స్‌ను నియమించమని కోరగా ఈ సంవత్సరం విద్యా వాలంటీర్స్‌ను తీసుకుంటామన్నారు. ఉపాధ్యాయ సంఘాలను పిలిచి సమస్యల గురించి చర్చించినందుకు సంఘ నాయకులందరూ ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ (జనరల్)యం.శ్యామల,పూపరింటెండెంట్ శారదా రాణి,పాఠశాల స్కూల్ సూపర్‌వైజర్స్ కె.రాజశేఖర్,మహ్మద్ హుస్సేన్,షేక్ సైదా సాహెబ్,వివిధ సంఘాల నుండి నయీమ్ అహ్మద్,కె.శ్రీనివాసరావు,యం.శ్రీనివాసరావు,కిషోర్,ఇంతియాజ్,కుమార్‌రెడ్డి,మాణిబాబు,టిఎస్‌ఎన్ ప్రసాద్,గణేష్,చంటిబాబు,ఇక్బాల్ భాషా,మస్తాన్‌రావు,హఫీజ్,ఇంటిరాజు,ఎంఎస్ ప్రసాద్,సత్యం తదితరులు పాల్గొన్నారు.

## తేలికపాటి వర్షం.. పత్తిరైతుల్లో తుఫాన్ ఆందోళన!

ఎ కొండూరు, సెప్టెంబరు 7, ప్రభాతవార్త: తుఫాన్ ప్రభావం వల్ల ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో బుధవారం నుండి కురుస్తున్న తేలికపాటి వర్షం వల్ల కొంత పత్తిపంటకు జీవం పోసినట్లుందని మెట్ట రైతులు ఆశిస్తున్నారు. ఈ మండలంలో గత నెల రోజుల నుండి పగలు విపరీతమైన ఎండ వేడిమి, రాత్రిపూట ఉక్కపోత వల్ల బక్క ప్రజలు అవస్థలు పడుతున్నారు. అలాగే ఈ ఎండ వేడిమికి మెట్ట పొలాల్లో సాగు చేసిన పత్తి పంటకు వర్షం లేక కొన్ని ప్రాంతాల్లో పత్తిపంట ఎండిపోతుంది. ఈ పత్తిపంటలపై వేలాది రూపాయల పెట్టుబడులు వడ్డీలకు అప్పులు తెచ్చిపెట్టి పత్తి రైతులు ఆశ నిరాశల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. ఈ తరుణంలో తుఫాన్ ప్రభావంతో చెదురుమదురు వర్షాలు కురుస్తుండటం వల్ల పత్తిపంటకు జీవం పోయడం, దిగాలు చెందుతున్న పత్తిరైతుకు కొంత ఊరట చెందుతున్నారు. ఈ తుఫాన్ ప్రభావంతో వర్షం ఏ మేర ఉంటుందోనని పత్తి రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

## రేషన్ బియ్యం పట్టివేత



చాట్రాయి,సెప్టెంబరు7,ప్రభాతవార్త: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని చాట్రాయి ఎస్.ఐ. ప్రతాప్‌రెడ్డి బుధవారం పట్టుకున్నారు. శివాపురం గ్రామానికి చెందిన విస్సంపల్లి గణేష్ 4500 కేజీల బియ్యాన్ని ఎచ్చెర్ వాహనంలో కొండపర్వ నుండి తెలంగాణాకు తరలిస్తుండగా కాపుకాచి పట్టుకున్నట్లు ఆయన వివరించారు. బియ్యాన్ని, వాహనాన్ని స్వాధీనం చేసుకొని గణేష్‌ను అరెస్టుచేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సబ్ ఇనస్పెక్టరు ప్రతాప్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తే కఠినచర్యలు తప్పవని మండలంలో అన్ని గ్రామాలలో తమ సిబ్బంది పూర్తి నిఘాతో ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లా ఎస్.పి.తో పాటు, డి.ఎస్.పి., సి.ఐ.లు కూడా రేషన్ బియ్యం అక్రమ రవాణాపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు పూర్తిస్థాయిలో ఆదేశాలు జారీ చేశారని బియ్యాన్ని ఎవరైనా తరలిస్తున్నా సమాచారం అందిస్తే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చాట్రాయి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కృష్ణాజిల్లా తెదేపా సమావేశం



జగ్గయ్యపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : మంగళగిరిలోని జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ సిఎం చంద్రబాబుతో బుధవారం జరిగిన ఉమ్మడి కృష్ణాజిల్లా ముఖ్యటిడిపి నాయకుల సమావేశంలో మాజీమంత్రి, టిడిపి విజయవాడ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురామ్ కూడా పాల్గొన్నారు. పార్టీకి సంబంధించిన పలు అంశాలపై నాయకులతో చర్చించిన చంద్రబాబు పలుసూచనలిచ్చినట్లు సమాచారం తెలిసింది.

## పట్టణ వార్డుల సమస్యలపై దృష్టి



జగ్గయ్యపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : జగ్గయ్యపేట పట్టణం లోని సకల వార్డుల సమస్యలపై దృష్టి సారించినట్లు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర వెల్లడించారు. బుధవారం పట్టణంలోని 22వ వార్డులో కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభించి, మరమ్మతులను పరిశీలించారు. అనంతరం ఆవార్డులో కొలువుతీరిన వినాయక మండపాన్ని సందర్శించి గణపతి ఆరాధనలో పాల్గొన్నారు. అలాగే 13వ వార్డులో కాటగాని నరసింహారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి హోమంలో కూడా పాల్గొన్నారు.వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్లు పందుల రోశ య్య, నాగరాజు, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, ఆకుల శ్రీకాంత్, కాశీ కిషోర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తొర్రగుంటపాలెంలో లక్షవత్తుల దీపాలంకరణ



జగ్గయ్యపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :తొర్రగుంట పాలెంలోని ఒక వీధిలో లక్ష వత్తుల దీపాలంకరణ సందర్శకులను అబ్బుర పర్చిం ది. మారుతి యూత్ ఆధ్వర్యంలో గణపతి విగ్రహం వద్ద వేడుకలు జరిపారు.

## పోలవరంలో భారీగా అన్నదానం



చాట్రాయి,సెప్టెంబరు 7,ప్రభాతవార్త: గణేష్ నవరాత్రులలో భాగంగా మండలంలోని పోలవరం గ్రామంలోని గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద బుధవారం భారీగా అన్నదానం నిర్వహించారు. చాట్రాయి జడ్.పి.టి.సి. చెలికాని అనూష, సహకారం సంఘ అద్యక్షులు చెలికాని సత్యధర్మారావులు పాల్గొన్నారు. అయితే అన్నదాన కార్యక్రమానికి భక్తులు విరివిగా తరలిరాగా కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేశారు.అదే విధంగా పోతనపల్లిలో వినాయక నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ జడ్.పి.టి.సి. దేశిరెడ్డి రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ కాంరగుల శ్రీనివాసరావు(వాసు) ప్రారంభించారు.

## వినాయకస్వామి మందిరంలో లక్షబిల్వార్చన



జగ్గయ్యపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : జగ్గయ్యపేట పట్టణంలోని బంగారం కొట్ల కూడలిలోగల స్వయంభూ శ్రీవినాయకస్వామి మందిరంలో బుధవారం లక్షబిల్వార్చన కార్యక్రమాన్ని పురోహితులు, అర్చకులు వైభవంగా నిర్వహించారు. వినాయక నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా షరాబు వర్తక సంఘం ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా భక్తిప్రపత్తులతో నిర్వర్తించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని సేవించారు.

## వరసిద్ధి వినాయకుని మండపంలో గణపతి హోమం



జగ్గయ్యపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : ప్రాచీన శ్రీరంగనాయక స్వామి ఆలయ వీధిలో ఏర్పాటుచేసిన వరసిద్ధి వినాయకుని మండపంలో బుధవారం గణపతి హోమంను శాస్త్రోక్తంగా నిర్వహించారు. 18వ వార్డు కౌన్సిలర్ సంగెపు బుజ్జిబాబు, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ పున్నా ఉపేంద్ర దంపతులు, ప్రాంతవాసులు పాల్గొన్నారు.

## ఆంధ్ర, తెలంగాణ రాధా రంగా మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్‌చే యువతకు ఉపాధి అవకాశాలు



విజయవాడ, సెప్టెంబరు 7, ప్రభాతవార్త : ఆంధ్ర తెలంగాణా రాదారంగా మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ బడుగు బలహీన మైనార్టీ వర్గాల మనస్సుల్లో కొలువైయున్న వంగవీటి మోహనరంగా ఆశయసాధనకై ఏర్పాటు చేయడమైనదని, అందుకు నిరంతర కృషి చేస్తామని ట్రస్ట్ అధ్యక్షులు పూర్ణచంద్రరావు (కాళ్లపాలెం బుజ్జి) తెలిపారు. వంగవీటి మోహనరంగ ఆశయాల దిశ దశ నియంత్రణకు ఆయన నిరంతర స్మరణకు ఆంధ్రా తెలంగాణల్లోని ప్రతి గ్రామాల్లో వంగవీటి మోహన రంగా విగ్రహాలు ప్రతిష్టిస్తామన్నారు. ఈ చారిటబుల్ ట్రస్ట్ కుల మత వర్గ ప్రాంత విభేదాలు లేకుండా కలిసికట్టుగా ముందుకు సాగుతూ అణగారిన వర్గాల్లో ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు శాయశక్తులా కృషి చేస్తామన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు చలమల భాస్కర్, దేవబత్తుల నాగబాబు, వేగి వాణిశ్రీ, రామిశెట్టి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ కోసం అర్ధరాత్రివేళ రక్తదానం



జగ్గయ్యపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : జగ్గయ్యపేట బ్లడ్ డోనర్స్ సహకారంతో ఒక గర్భిణీకి సకాలంలో అవసరమైన గ్రూపు రక్తాన్ని అందించి తల్లీబిడ్డలను కాపాడిన సంఘటన ఇది. మంగళవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత మండలంలోని గండ్రాయి గ్రామానికి చెందిన శైలజ అనే గర్భిణీకి ఒక ప్రైవేటు వైద్యశాలలో అత్యవసరంగా ఓ నెగిటివ్ గ్రూపు రక్తం అవసరమైంది. దీంతో జగ్గయ్యపేట బ్లడ్ డోనర్స్‌ను సంప్రదించటంతో వెంటనే సాయిప్రసాద్ వెళ్ళి రక్తాన్ని అందించి ఆపద నుండి కాపాడారు.

## వికలాంగునికి వీల్‌చైర్ వితరణ



విజయవాడ, సెప్టెంబరు 7, ప్రభాతవార్త : గులాబితోటకు చెందిన కాట్రు హేమంత్‌బాబు అనే 15 సంవత్సరాల పోలీయో బాలునికి పూడోట చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షుడు పూడోట సునీల్‌కుమార్ వీల్‌చైర్ బహుకరించారు. కార్యక్రమంలో ఎం.బాలరాజు, ఎం.సతీష్, ఎం.రాజేష్, పి.నాగేశ్వరరావు, విభిన్న ప్రతిభావంతుల కృష్ణాజిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## 90 ఏళ్ల గురువును సత్కరించిన 'పులిపాటి'



ఎ కొండూరు, సెప్టెంబరు 7, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామ ఆర్యవైశ్య ప్రముఖుడు పులిపాటి వెంకట సుబ్బారావు సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని సుమారు అర్ధ శతాబ్దానికి పూర్వ చదువు చెప్పిన గురువులు కోసూరు ఆచారి మాస్టార్ (విజయవాడ) నుండి చీమలపాడు వచ్చిన సందర్భంగా పులిపాటి వెంకట సుబ్బారావు గురువును శాలువతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా చీమలపాడు గ్రామంలో అప్పటి పూర్వ పాఠశాల (తాటాకుపాక)లో విద్య నేర్చిన ఆచారి మాస్టారును కౌగిలించుకొని అప్పటి స్మృతులను గుర్తుకు తెచ్చుకొని సుబ్బారావుకు ఆనందబాష్పాలు జాలువారాయి. సుమారు 50 సంవత్సరాలకు పూర్వ విద్యనేర్పిన గురువుకు నేడు సుమారు 90ఏళ్లు నిండాయి. అయినా ఆచారి మాస్టారులో ఆనాటి పాత తరం విద్యార్థిలోకం, విద్యపట్ల ఆయనకు ఉన్న ఆశక్తి, ఆనాటి పాఠశాల జ్ఞాపకాలు జ్ఞప్తికి తెచ్చుకొని విద్య నేర్చుకున్న విద్యార్థి పులిపాటి వెంకట సుబ్బారావు కంటే ఆచారి మాస్టారు మంచి ఆరోగ్యంగా, జోరుగా, హుషారుగా 90ఏళ్ల వయస్సులో ఉండటం పట్ల విద్యార్థి వెంకట సుబ్బారావు విద్య నేర్పిన గురువుకు పాద నమస్కారాలు చేసి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మనసారా దేవుడిని ప్రార్థించారు.

## పౌష్టికాహారాన్ని గర్భిణీలు,బాలింతలు సద్వినియోగించుకోవాలి

**కొల్లిపర,సెప్టెంబరు 7 (ప్రభాతవార్త):** ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలలో అందజేస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణీలు,బాలింతలు,కిషోర బాలికలు సద్వినియోగించుకోవాలని ఎంపిడిఓ శ్రీనివాసులు అన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపరలో పౌష్టికాహార వారోత్సవాలు సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీ



మాట్లాడుతున్న ఎంపిడిఓ శ్రీనివాసులు

నిర్వహించారు.ర్యాలీలో ఐసిడిఎస్ అధికారులు,పౌష్టిక ఆహారంపై అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా పాలకేంద్రం కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో శ్రీనివాసులు మాట్లాడుతూ జొన్నరొట్టె,రాగి సంకటిలో విలువైన పోషకాలు ఉన్నాయన్నారు.పూర్వకాలపు ఆహార అలవాట్లను ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు.సిడిపిఓ శైలజ మాట్లాడుతూ పాలు,గుడ్డు,వేరుశనగ, బెల్లం,పండ్లు వంటి ఆహారం తీసుకోవటం వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ యామిని,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లు సమాజం పట్ల సేవాభావం కలిగి ఉండాలి

**కొల్లిపర,సెప్టెంబరు 7 (ప్రభాతవార్త):** గ్రామ వలంటీర్లు సమాజం పట్ల సేవాభావం కలిగి ఉండాలని తహశీల్దార్ నాంచారయ్య అన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపర పరిషత్ కార్యాలయంలో కొల్లిపర సచివాలయంలో వలంటీర్ల పోస్టులు ఖాళీ కావటంతో నూతనంగా ఎంపికైన



వాలంటీర్లకు నియామక పత్రాన్ని అందజేసిన అధికారులు

అస్మతా,కావ్యలకు అధికారులు నియామక పత్రాని న్న అందజేసారు.ఈ సందర్భంగా నాంచారయ్య మాట్లాడుతూ నీతి,నిజాయతీగా ఉండి సమాజం కోసం పనిచేయాలన్నారు.ఎంపిడిఓ శ్రీనివాసులు మాట్లాడుతూ కల,మత,వర్గ రాజకీయాలకు అతీతంగా వలంటీర్లు పనిచేయాల్సి ఉంటుందన్నారు.గ్రామ వలంటీర్లు తమ సేవలను సక్రమంగా అందించాలన్నారు.కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి సమతావాణి,పరిపాలనా అధికారి వి.చంద్రమోహన్,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలి

**పొన్నూరు, సెప్టెంబర్ 7,ప్రభాతవార్త:** ఇంటి నివేశన స్థలం పొందిన ప్రతి లబ్దిదారుడు ఇంటి నిర్మాణాలను చేపట్టాలని ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు కోరారు. మండల పరిధిలోని మాచవరం, ములుకుదురు గ్రామాల్లోని జగనన్న



జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణాలను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి, మండలస్థాయి అధికారులు

కాలనీలలో జరుగుతున్న ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. లబ్దిదారులు త్వరగా ఇంటి నిర్మాణాలు చేపట్టాలని, అందుకు గృహనిర్మాణశాఖ, సచివాలయ సిబ్బంది లబ్ది దారులను చైతన్యపరచాలన్నారు. ప్రభుత్వం రూ.1.80లోలు మంజూరు చేస్తుందన్నారు. ఇసుకను ఉచితంగా ఇస్తుందని, ఇనుము,సిమెంట్ రాయితీపై ఇస్తుందన్నారు. లబ్దిదారులకు ఇది ఒకరంగా చక్కని అవకాశమని చెప్పారు. అనంతరం సచివాలయాలను పరిశీలించారు. సచివాలయంలో అందుతున్న సేవలను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా ఆలోచన చేయాలని ఆదేశించారు. ప్రత్యేకాధికారి వెంకట ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, గృహనిర్మాణశాఖ డిఇ డియన్‌వి కోటేశ్వరరావు, ఎఈ రాజశేఖరరెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎపిఎన్జీవో పొన్నూరు యూనిట్ అడహాక్ కమిటీ ఏర్పాటు

**- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా అధ్యక్షుడు జి.శ్రీనివాసరావు**

**పొన్నూరు, సెప్టెంబర్ 7,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్, తాలూకా యూనిట్, పొన్నూరు శాఖ కాలపరిమితి ఈ సంవత్సరం మే నెలతో ముగిసిందని ఎపిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు తెలిపారు. అసోసియేషన్‌కు ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ సభ్యత్వ రుసుము వసూలు, పొన్నూరు నివాస స్థలములకు సంబంధించి అనేకమైన ఫిర్యాదులు, అనుమానములు వ్యక్తపరచడం వల్ల సభ్యత్వ రుసుము వసూలులో జాప్యం జరపడం వల్ల నూతనంగా అడహాక్ బాడీని నియమిస్తూ ఎపిఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. అడహాక్ కమిటీలో ఛైర్మన్‌గా కె.ఆనందసాయిబాబు(సీనియర్ అసిస్టెంట్, పిహెచ్‌సి పెదనందిపాడు, కన్వీనర్‌గా జి.శ్రీనివాసరావు(ఎంపిహెచ్ఇఓ, పిహెచ్‌సి పాండ్రపాడు), జి.రాజశేఖర్(టైపిస్టు, వ్యవసాయశాఖ, పొన్నూరు), యస్.శ్రీనివాసరావు(ఫర్మాసిస్ట్, జీజీహెచ్, పొన్నూరు), వి.జ్యోతి(పంచాయితీ కార్యదర్శి) సభ్యులుగా వ్యవహరిస్తారని చెప్పారు. సభ్యత్వ రుసుము వసూలు చేయకపోవడం, నివాస స్థలాలపై వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా విచారణ చేసేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కమిటి పూర్తిస్థాయిలో విచారణ నివేదిక ఇచ్చాక ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఈ అడహాక్ కమిటి సుమారు మూడు నెలలపాటు విధులు నిర్వహిస్తుందని చెప్పారు.

## కరుణాకర్‌కు నివాళులు అర్పించిన తానికొండ దయాబాబు

**బాపట్లరూరల్,సెప్టెంబర్7,ప్రభాతవార్త:**

వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో రాచరిక పాలన సాగుతుందని బాపట్ల పార్లమెంట్ నియోజకరవ్గ ప్రధాన కార్యదర్శి తానికొండ దయాబాబు అనా న్నరు.వైసిపి కక్షసాదింపులకు ,దమనకాండకు బలైన టిడిపి కార్యకర్త కరుణాకర్ చిత్రపటానికి బుధవారం తానికొండ దయాబాబు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రరవ్మ అదేశాల మేరకు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



టిడిపి కార్యకర్త కరుణాకర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బాపట్ల పార్లమెంట్ నియోజకరవ్గ ప్రధాన కార్యదర్శి తానికొండ దయాబాబు

త్వరలో రాచరిక పాలనకు చమరగీతంపాడే సమయం అసన్న మైందన్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వహాన కార్యదర్శి బుడుగు నాగబూషణరావు,ఎస్సీ సెల్ నియోజకవర్గ కార్యదర్శి కనుమల నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## ఘనంగా వినాయక చవితి నవరాత్రోత్సవాలు

**పొన్నూరు, సెప్టెంబర్ 7,ప్రభాతవార్త:** విఘ్నాలకు అధిపతి విఘ్నేశ్వరుడు అని తొలిపూజ అందుకొంటున్న గణపతి భక్తుల కోరిన కోర్కెలను తీరుస్తారని, అటువంటి గణపతికి నవరాత్రి మహోత్స వాలతో భక్తులు మొక్కుబడులు తీర్చుకోవడం శుభపరిణామమన్నారు. మండల పరిధిలోని చింతలపూడి మొగదారమ్మ గుడి పక్కన గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన



వినాయక చవితి ఉత్స వాల్లో ఆయన పాల్గొని స్వామివారికి నారికేళాలు సమర్పించి మొక్కులు తీర్చుకొన్నారు. గణపతిని నమ్మిన ప్రతి ఒక్కరికి మంచి జరుగుతుందనే నమ్మకం భక్తుల్లో ఉందన్నారు. తాను కూడా కొత్త పనులు ప్రారంభించే సమయంలో గణపతికి తొలి పూజ నిర్వహిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచి ఘంటా ప్రసాదరావు, గ్రామ టిడిపి అధ్యక్షుడు నల్లూరి సాంబశివరావు, గణేష్ యూత్ కమిటి సభ్యులు వినాయక్, సాయి, షరీఫ్, సాయి, సుబాని తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ఈఆర్వోగా హరిహరనాథ్

**పొన్నూరు, సెప్టెంబర్ 7,ప్రభాతవార్త:** నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌గా డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ యడ్లపల్లి హరిహరనాథ్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా హరిహరనాథ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పొన్నూరు రూరల్, పొన్నూరు పట్టణం, చేబ్రోలు, పెదకాకాని మండలాలున్నాయన్నారు. ప్రస్తుతం ఓటర్ల చేర్పులు, మార్పులు, తొలగింపుల ప్రక్రియతోపాటు ఓటుకు ఆధార్ అనుసంధానం ప్రక్రియ జరుగుతుందన్నారు. మీ ఇళ్ళ వద్దకు వచ్చే బియల్వోలకు ఆధార్ నెంబర్‌ను ఓటుకు అనుసంధానం చేసుకోవాలని కోరారు. తాను గతంలో వివిధ చోట్ల ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియలో విధులు నిర్వహించిన అనుభవం



నియోజకవర్గ ఓటరు నమోదు అధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ యడ్లపల్లి హరిహరనాథ్

ఉందని, నియోజకవర్గంలో ఓటర్ల జాబితాను అధికారుల అందరి సహకారంతో పక్కాగా రూపొందిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొందాలని కోరారు. ఓటర్ల జాబితాలో మరణించినవారున్నట్లయితే వారి పేర్లను తొలగించాలని బియల్వోలకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఓటర్ల నమోదు, తొలగింపులు తదితర విషయాలకు సంబంధించి ఆయా మండలాల తహశీల్దార్‌లను అడిగి తెలుసుకోవచ్చన్నారు. సమావేశంలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాథ్ ఉన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

**పొన్నూరు, సెప్టెంబర్ 7,ప్రభాతవార్త:** ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని నియోజకవర్గ పరిశీలకులు పెందుర్తి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని జడవల్లి గ్రామంలో బుధవారం రాత్రి బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెందుర్తి శ్రీనివాస్ ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ముందు



ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పూర్తిగా విఫలమయ్యారన్నారు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు జీవించడం కష్టంగా మారిందన్నారు. అన్ని నిత్యావసరాలను భారీ స్థాయిలో పెంచి ప్రజల నడ్డి విరిచారన్నారు. ధరలను నియంత్రించలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉదన్నారు. పేద ప్రజలకు ఉచితంగా కేంద్ర ప్రభుత్వం అందించే బియ్యాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయడం లేదన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు మాట్లాడుతూ సంక్రాంతి కానుకలు, రంజాన్ తోఫాలు, క్రిస్మస్ కానుకలను పూర్తిగా ఎత్తేసి పేద ప్రజలను పండుగలకు దూరం చేసిందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల వారు తమ పండుగలను విజయంతంగా నిర్వహించుకోవాలనే ఉద్దేశంతోనే నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కానుకలను పంపిణీ చేశారన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. రైతులు ఎరువులు కోసం క్యూలో నిలబడడంతోపాటు, బ్లాక్ మార్కెట్‌లో కొనుగోలు చేయాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. రానున్న రోజుల్లో వైకాపాకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలు కూడా అధికార ప్రభుత్వంపై ఆలోచన చేసి రానున్న రోజుల్లో టిడిపికి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదల వెంకటేశ్వర్లు, బొర్రు రామారావు, చలమశెట్టి సీతారామయ్య, బుడ్డా బీరయ్య, పఠాన్ అహ్మద్‌ఖాన్, సముద్రాల ఆశీర్వాదం, మున్నంగి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్‌లో అల్లూరి సినీ హీరో శ్రీవిష్ణు సందడి

**పొన్నూరు, సెప్టెంబర్ 7,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధి వడ్లమూడి విజా ్నన్స్ యూనివర్సిటీలో బుధవారం సినీహీరో శ్రీవిష్ణు తన సినిమా అల్లూరి ప్రమోషన్స్‌లో భాగంగా సందడి చేశారు. బెక్కం బబిత సమర్పణలో బెక్కం వేణుగోపాల్ నిర్మించిన అల్లూరి సినిమాలో శ్రీవిష్ణు హీరోగా ప్రదీప్ వర్మ దర్శకత్వంలో ఈ సినిమాను నిర్మించారు. హీరో శ్రీవిష్ణు మాట్లాడుతూ ఈ నెల 23న అల్లూరి సినిమా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందన్నారు. విద్యార్థులందరూ అల్లూరి సినిమాను



అల్లూరి సినిమా హీరో శ్రీవిష్ణు విద్యార్థులతో సెల్ఫీలు దిగుతున్న దృశ్యం

ఆదరించి అఖండ విజయాన్ని అందించాలని కోరారు. ఈ సినిమాను పోలీసు కాప్స్ బయోపిక్, నిజజీవిత సంఘటనల ఆధారంగా నిర్మించామని పేర్కొన్నారు. ఈ సినిమాలో యాక్షన్ ఎపిసోడ్స్ ఎమోషన్స్, డ్రామా ప్రేక్షకులందరికీ నచ్చుతాయన్నారు. ఈ సినిమాలో తన పాత్ర ఇప్పటి వరకు చేసిన పాత్రల కంటే వైవిధ్యభరితమైనదని తెలియజేశారు. అనంతరం అల్లూరి సినిమాలోని వజ్రాయుధమే అనే లిరికల్ వీడియోను విడుదల చేశారు. ఈ సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్‌గా హర్షవర్ధన్ రామేశ్వర్, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ రాజ్ థోట, ఎడిటర్‌గా ధర్మేంద్ర కకరాల పనిచేశారని తెలిపారు. అనంతరం అల్లూరి సినిమా హీరో శ్రీవిష్ణు విద్యార్థులతో సెల్ఫీలు దిగారు.

## మైనర్‌బాలిక పై అత్యాచారం కేసుల నిందితుడికి 20 సంవత్సరాలు జైలుశిక్ష

**- పోలీసు అధికారులు,కోర్టుమానిటరింగ్ సిబ్బందిని అభినందించిన ఎస్పీ**

**బాపట్లరూరల్,సెప్టెంబర్7,ప్రభాతవార్త:**

మైనర్ బాలికపై జరిగిన అత్యాచారం కేసులో నిందితుడికి 20 సంవత్సరాలు జైలు శిక్ష,రూ.2వేలు జరిమానా ను ఒంగోలు-2 ఏడిజేకోర్టు విధించిందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారంనిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ 2017 సంవత్సరంలో చీరాల మండలం అధినారాయణపురంలో నివసించే మైనర్ బాలిక ఇంకోల్లు స్పినింగ్ మిల్లలో పనిచేసే క్రమంలో ముద్దాయి మొగిలి దేవిడ్ తన ఆటోలో బాదిత మైనర్ బాలికతో పాటు కొంతమందిని ప్రతి రోజు స్పినింగ్ మిల్లుకు తీసుకువచ్చే వారన్నారు.ఈక్రమంలో ముద్దాయి బాదిత మైనర్ బాలికను ప్రేమిస్తున్నానని మాయ మాటలు చెప్పి 2017 ఆగస్టు 6వ తేదినమైనర్ బాలికను బలవతంగా తీసుకుని వెల్లి పెళ్ళి చేసుకుంటానని నమ్మించి అటో లో అత్యాచారం చేశాడని తెలిపారు.అనంతరం మైనర్ బాలికను తిరుపతి తీసుకువెల్లి తాళి కట్టి 2017 ఆగస్టు 12వ తేదిన జాండ్రపేట రైల్వేస్టేషన్లో వదిలి వెల్లిపోయాడన్నారు.ఈ మేరకు మైనర్ బాలిక తల్లి ఇచ్చిన పిర్యాదు మేరకు ముద్దాయిపై తొలుత కిడ్నాప్ కేసునమోదు చేయడంజరిగిందన్నారు.ఈ కేసులో దర్యాప్తు అధికారిగా ఎస్ఐ యూవి కృష్ణయ్య,చీరాల డిఎస్పీ



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

ప్రేమ్‌కాజల్ వ్యవహరించారన్నారు.దర్యాప్తు వేగవంతంగాచేసి బౌతిక అధారాలు సేకరించి ముద్దాయిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చి పివోసిఎస్‌వో యాక్టు కింద చార్జీ షీటు నమోదు చేయడం జరిగిందన్నారు.చీరాల ఎస్‌డిపివో పి.శ్రీకాంత్ పర్యవేక్షణలో చీరాల 2 పట్టణ ఎస్ఐ ఎం.విజయ్‌కుమార్ అద్వర్యంలో ఒంగోలు కోర్టు హెడ్‌కానస్టేబుల్ ఎం.వెంకటేశ్వర్లు,హోమ్‌గార్డు శ్రీనివాసరావులు సాక్షుల ద్వారా సరైన పద్దతిలో నిర్భయంగా సాక్ష్యం చెప్పించి సరైన సమయంలో కోర్టుకు హాజరు పర్చగా కోర్టు 2022 సెప్టెంబర్ 6వ తేదిన నిందితుడు మోగిలి దేవిడ్‌కు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష,రూ.2వేల జరిమానా విదిస్తూ తీర్పు వెల్లడించిందన్నారు.ఈ దర్యాప్తులో నిందితుడికి శక్ష విదించే విధంగా కృషి చేసిన పోలీసు అధికారులకు,సిబ్బ ందికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

## వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో మహిళలు కీలక పాత్ర పోషించాలి

**బాపట్ల,సెప్టెంబర్7,ప్రభాతవార్త:**

వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో మహిళలు కీలక పాత్ర పోషించాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు.పట్టణంలోని 1వ వార్డు నూతన మహిళా కమిటిప్రమాణస్వీకార కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన



1వ వార్డులో తెలుగు మహిళాకమిటి ప్రమాణస్వీకార కార్యక్రమంలో మాట్లాడుతున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ

సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ మట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చిన మూడేళ్ళ కాలంలో మహిళల మీద దాడులు,దైర్జన్యాలు,అత్యాచారాలు ఎక్కువైపోయాయన్నారు. బాధితులకున్యాయం జరిగే వరకు తెలుగు మహిళలు అండగా నిలవాలన్నారు.మద్యపాన నిషేదం అని చెప్పిన జగన్‌రెడ్డి నేడు నాసిరకం మద్యం అమ్ముతూ అడవాళ్ళ తాళిబొట్లుఉ తెంచుతున్నాడన్నారు. వైసిపి నాయకులు మహిళలను కించపరుస్తూ వారిని అనేక అవమానాలకు గురి చేస్తున్నారన్నారు. అ విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే బాధ్యత తెలుగుమహిళ నాయకులదే నన్నారు.రా ష్ట్రంలో శాంతి భద్రతలు,మహిళలకు రక్షణ కరువైందన్నారు.మొదటి నుంచి మహిళలకు అండగా నిలబడిన పార్టీ తెలుగుదేశంపార్టీ అన్నారు.రాబోయే రోజుల్లో మనమందరం కలిసికట్టుగా పనిచేసి బాపట్ల నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగరేద్దాం అని అన్నారు. తెలుగుమహిళా 1వ వార్డు అద్యక్షురాలుగా దరబడి నజీరా,ఉపాధ్యక్షురాలుగా కర్రీ కుమారి,బీరం మరియమ్మ,ఇతరకమిటి సభ్యులు,ప్రమాణస్వీకారం చేశారు.

## అత్యాచార యత్నం కేసులో నిందితుడికి 5సంవత్సరాల జైలుశిక్ష

**బాపట్ల,సెప్టెంబర్7,ప్రభాతవార్త:**చీరాల వన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిదిలో అత్యాచారయత్నం కేసులో ని నిందితుడు కోలా జాన్‌కు ఒంగోలు2వ అదనపు జిల్లా కోర్టు 5 సంవత్సరాల జైలుశిక్ష రూ.10వేలు జరిమానా విదిస్తూ తీర్పు నిచ్చిందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరులసమావేశంలో ఆయన మాట్లాడుతూ చీరాల వన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిదిలో గడియార స్థబం సెంటర్‌లో చెప్పుల షాపు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న పిర్యాది పట్ల శ్రీకాళహస్తికి చెందిన కోలాజాన్ అనే ముద్దాయి 2018వ సంవత్సరంలో అసభ్యకరంగా ప్రవర్తించాడని తెలిపారు.అంతేకాకుండా అమెపై అత్యాచార యత్నంచేయబోగా అతడి బారి నుంచి తప్పించుకుని పోలీసుస్టేషన్‌లో బాదిత మహిళ పిర్యాదు చేసిందాన్నరు.ఈ మేరకు ఎస్ఐ జి.సూర్యనారాయణ కేసునమోదు చేసి దర్యాప్తులో ముద్దాయి నేరం చేసినట్లు రుజువుఅయినందున నిందితుడ్ని అరెస్టు చేసి కోర్టులో చార్జ్‌షీటు దాకలు చేశారన్నారు..ఒంగోలు 2వ అదనపు జిల్లా కోర్టులో సదరు కేసు విచారణకు రాగా ప్రస్తుత చీరాల వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ వి,మల్లికార్జునరావు సూచనల మేరకు ఎఎస్ఐ ముస్తఫా,కానిస్టేబుల్ బ్రహ్మయ్యలు సాక్షులకు సమన్లు జారీ చేసి వారుకోర్టుకువచ్చి నిర్భయంగా సరైన పద్దతిలో సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చారన్నారు.నిందితుడ్ని ముద్దాయిగా పరిగనిస్తూ ఒంగోలు 2వ అదనపు కోర్టు కోలాజాన్‌కు 5 సంవత్సరాల జైలు శిక్ష,రూ.10వేలు జరిమానా విదిస్తూ తీర్పునిచి ్చందన్నారు. అత్యాచాయత్నం కేసులో ముద్దాయికి శిక్ష పడే విధంగా చర్యలుతీసుకున్న సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## 14వ వార్డులో ఛైర్మన్, కమీషనర్ పర్యటన

**చిలకలూరిపేట, సెప్టెంబరు7, ప్రభాతవార్త:** పట్టణంలోని 14వ వార్డులో బుధవారం మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావులు పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలోని అన్ని వీధులను పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వార్డు పరిధిలోని మురుగు కాలువలలో పూడికను ఎప్పటికప్పుడు తీయించాలని



పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. వార్డు ఫరిదిలో నూతనంగా నిర్మించిన ముస్లిం కబరస్థాన్ సిసి రోడ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ షేక్ జమీల, వైసిపి నాయకులు వేటపాలెం సుభాని, షేక్ సుభాని, గుంజి వీరాంజనేయలు, పారిశుధ్య అధికారి ఎ శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా అంశాలలో జిల్లాస్థాయి ఎంపికలు

**నరసరావుపేట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :**

రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ ఉత్తర్వుల మేరకు ఈ నెల 21,22 తేదీలలో సివిల్ సర్వీస్ ఉద్యోగులకు క్రీడా అంశాలలో జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా చీఫ్ కోచ్ పి.నరసింహారెడ్డి బుధవారం తెలిపారు. గుంటూరులోని స్టేడియంలో 21న అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్, క్యారమ్స్, చెస్, క్రికెట్, ఫుట్‌బాల్, 22వతేదీన హాకీ, కబడ్డీ, టెన్నీస్, పవర్‌లిఫ్టింగ్, టేబుల్ టెన్నీస్, వాలీబాల్, రెజిలింగ్, స్విమ్మింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంపికైన వారు రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో ఉద్యోగుల క్రీడా పోటీలలో పాల్గొంటారని చీఫ్‌కోచ్ పి.నరసింహారెడ్డి తెలియజేశారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## ఘనంగా భారీ అన్నదాన కార్యక్రమాలు



**మాచర్ల టౌన్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** పట్టణంలో గత కొన్ని రోజులుగా వినాయక చవితి సందర్భంగా వినాయకునికి ఉత్సవాలు జరుపుతున్నారు. అందులో భాగంగా నెహ్రూనగర్‌లోని ప్రధాన రహదారిలో గల కౌన్సిలర్ రామిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసిపి రాష్ట్ర యువజన ప్రధానకార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిల చేతుల మీదుగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భారీగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. పాత మాచర్లలోని శ్రీవాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద గల శ్రీ సీతారామ గణేష్ సేవా కమిటీ సభ్యులు ఓరుగంటి పురుషోత్తం, పలువురు సభ్యుల ఆధ్వర్యంలో మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## జిల్లా ఉత్తమ ఎంఈఓగా వేముల నాగయ్య



**మాచర్ల టౌన్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** నియోజక వర్గంలో పలు మండలాలలో ఎంఈఓగా ఉత్తమ సేవలందిస్తున్న ఎంఈఓ వేముల నాగయ్యను ఉన్నతాధికారులు జిల్లా ఉత్తమ ఎంఈఓగా గుర్తించి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందించటం సంతోషకరమని ప్రైవేటు స్కూళ్ళ సభ్యులు బుధవారం పూలమాల, శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, వెంకటరెడ్డి, రామకృష్ణ శాస్త్రి, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, నన్నేసాహెబ్, సుబాని తదితరులున్నారు.

## అధికారుల నిర్లక్ష్యం....మంజూరు కానీ పింఛన్లు

**దుర్గి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** దుర్గి మండలంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా పింఛన్ల మంజూరు దేవుడు వరం ఇచ్చినా... పూజారి కాదన్న చందంగా మారింది. జనవరి నెలలో వివిధ రకాల పింఛన్ల కోసం 343 మంది ధరఖాస్తు చేసుకోగా కేవలం 72 పింఛన్లే మంజూరయా ్యయి. అడిగొప్పల 10 పింఛన్లు, ధర్మవరం 34, కోలగొట్ల 23, దుర్గి 2, ముటుకూరు 2, ఆత్మకూరు 1 చొప్పున మంజూరవ్వగా వాటిలో కూడా మూడు పింఛన్లకు సాంకేతిక లోపం కారణంగా డబ్బుల పంపిణీ జరగలేదు. జనవరిలో పింఛన్ల కోసం చేసి ధరఖాస్తులను ప్రక్క మండలం అధికారి పరిశీలించారు. ఆ సమయంలో ఆ అధికారి నిర్లక్ష్యం కారణంగా 271 ధరఖాస్తులను అనర్హులు జాబితాలో నమోదు చేయటంతో ఈ సమస్య తలెత్తింది. ధరఖాస్తు చేసుకొని పింఛన్ల కోసం ఎదురు చూస్తున్న వృద్ధులకు ఆగస్టు నెలలో 72 పింఛన్ల మాత్రమే మంజూరవ్వటంతో నిరాశకు గురయ్యారు. తమకు పింఛన్లు రాకపోవటానికి గల కారణాలపై కార్యాలయాల చుట్టూ తిరిగినా ఎవరూ సరైన సమాధానం చెప్పకపోవటంతో వృద్ధులు తమకు ఇక పింఛన్ రాదని ఆవేదనకు గురవుతున్నారు. ఎవరో చేసిన తప్పుకి తాము శిక్ష అనుభవిస్తున్నామని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స ్పందించి మంజూరుకు నిలిచిపోయిన ధరఖాస్తులను పరిశీలించి తమకు పింఛన్లు వచ్చే విధంగా సహాయం చేయాలని వృద్ధులు కోరుతున్నారు.

## 24 వెల్ఫేర్ స్కీములపై ప్రజలకు అవగాహన సదస్సు

**విజయపురిసౌత్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :**
విజయపురిసౌత్‌లోని సచివాలయం -2 ను బుధవారం మండల రెవిన్యూ అధికారి రమేష్‌కుమార్, ఎంపిడిఓ సురేష్‌కుమార్‌లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలోని



సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు సచివాలయం-2 లో జరిగిన వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకాలు, వైఎస్సార్ కానుక, చేయూత, వైఎస్సార్ కాపు నేస్తం పని తీరుపై విఆర్ఓలను, వెల్ఫేర్ అసిస్టెంట్‌లను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానంపై బూత్‌లెవల్ ఆఫీసర్లకు క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు. పీఎంజీకేవై బియ్యం పంపిణీని పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశాల మేరకు టూరిజం అ భివృద్ధి స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.రాజశేఖర్ నాయక్, పంచాయితీ సెక్రటరీ దస్తగిరి, వెల్ఫేర్ అసిస్టెంట్ భవాని, విఆర్‌వోలు విజేష్, శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంఘం డైరీ ఆధ్వర్యంలో బోనస్ పంపిణీ



**రాజుపాలెం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో సంఘం డైరీ పాల సొసైటీ అధ్యక్షుడు నల్లబోతుల శ్రీనివాసరావు అధ్యక్షతన 2021 సంవత్సరానికి గాను పాల ఉత్పత్తిదారులకు డైరీ పాల రైతులకు రూ.100కు రూ.10ల చొప్పున బోనస్‌ను రూ.1,50,000లను పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షుడు నల్లబోతు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం డైరీ డైరెక్టర్ పోపురి శేషకుమారి, మేనేజర్ రామకృష్ణలు ఈ నెల పదవీ విమరణ చేయనున్న సందర్భంగా పాడి రైతులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. డైరీ అందిస్తున్న మొక్కజొన్న విత్తనాలు రైతులకు పంపిణీ చేయడం జరిగింది. పాడి రైతుల పిల్లలకు ఈ సందర్భంగా మేనేజర్ డైరీలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు పఠాన్ వలి, సయ్యద్ ఇస్మాయిల్, షేక్.అల్లాభక్షు, కుంభ నాగేంద్రం, యశోధ, దొండపాటి రమణ, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతన్నలను ఆదుకునేది వైకాపా ప్రభుత్వమే

: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**పెదకూరపాడు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** ఇటీవల కాలంలో ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.7 లక్షల చొప్పున సహాయాన్ని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు బుధవారం అందజేశారు. పెదకూరపాడు మండలంలోని బలుసుపాడు గ్రామానికి చెందిన బలుసుపాటి వీరబాబు ఆత్మహత్య చేసుకోగా ఆయన భార్య బలుసుపాటి భూలక్ష్మికి, అలాగే అచ్చంపేట మండలం తాళ్ళచెరువు గ్రామానికి చెందిన ఏరువా అగస్టిన్‌రెడ్డి ఆత్మహత్య చేసుకోగా



ఆయన భార్య ఏరువా సుందరికి రూ.7 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా మేలు చేస్తుందని, అలాగే ఏదైనా ఆర్థిక ఇబ్బందులతో సతమతమై ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు కూడా వెంటనే తగిన విచారణ జరిపి గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్కొక్కరికి రూ.7 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తుం దన్నారు. వెంటనే ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించినందుకు లబ్దిదారులు ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణనాధునికి 1108 లడ్డులతో పూజలు



**నరసరావుపేట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** పట్టణంలో గణపతి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. 8వ రోజున స్థానిక టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ వద్ద కన్వీనర్ వనమా పవన్‌కుమార్ ఆధ్వర్యంలో గణనాధునికి 1108 లడ్డులతో సహస్ర అష్టోత్తర గణపతి పూజను నిర్వహించారు. అదే విధంగా స్వామివారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలతో, సుగంధ ద్రవ్యాలతో, పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా ద్వాదశ కాశీ గంగా హారతులు ఇచ్చారు. కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు, కన్వీనర్ వనమా పవన్‌కుమార్‌లు పర్యవేక్షించారు.

## మాజీమంత్రి కాసు పరామర్శ

**నరసరావుపేట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి బుధవారం పట్టణంలో పర్యటించారు. ఇటీవల కనుమూసిన బోయిన వెంకటలక్ష్మిదేవి కుటుంబసభ్యులను పరామర్శించారు. బోయిన సుబ్బారావును, వారి కుమారులను, కుటుంబసభ్యులను పలకరించి లక్ష్మిదేవి మృతిపట్ల సంతాపాన్ని తెలియజేశారు. అదే విధంగా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబంతో తమకు ఎన్నో ఏళ్ళుగా అనుబంధం ఉందని తెలిపారు. అదే విధంగా కుటుంబంలోని ఇతర సభ్యుల వివరాలను అడిగి తెలుసుకొని మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి వారిని ఆప్యాయంగా పలకరించారు. ఆయన వెంట కెప్టెన్ బిఎస్ఆర్‌కె రాజు, బోయిన పిచ్చేశ్వరరావు, కానాల చెంచిరెడ్డి తదితరులు ఉన్నారు.



బోయిన సుబ్బారావును పరామర్శిస్తున్న మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి

## గోపిరెడ్డి యువసేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**నరసరావుపేట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** గోపిరెడ్డి యువసేన ఆధ్వర్యంలో బుధవారం సేవా కార్యక్రమాలను నిర్వహించారు. యువసేన అధ్యక్షులు పంగులూరి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. నిరుపేదలకు కూరగాయల పంపిణీని నిర్వహించారు. అదే విధంగా రైల్వేస్టేషన్ రోడ్డులో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సతీమణి డాక్టర్ సుస్మితారెడ్డి జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ప్రజాసేవలో నిరంతరం కొనసాగుతూ ఎమ్మెల్యే గోపిరెడ్డికి అన్ని అంశాలలో బాసటగా నిలిచి డాక్టర్ సుస్మితారెడ్డి మహిళా లోకానికి ఆదర్శంగా నిలిచారన్నారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుల ఎజ్రా, మల్లెల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గోపిరెడ్డి యువసేన నాయకులు

## ముప్పాళ్ళ గ్రామ సచివాలయంలో యువకుని హల్‌చల్



**నరసరావుపేట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గ పరిధిలోని ముప్పాళ్ళ గ్రామ సచివాలయంలో గ్రామానికి చెందిన ఓ యువకుడు హల్‌చల్ చేశాడు. సదరు యువకుడు గ్రామంలోని ప్రజాప్రతినిధికి చెందిన కుమారుడు కావడం, జరిగిన సంఘటన సి.సి.కెమేరాలలోనూ, సచివాలయ సిబ్బంది తమ సెల్‌ఫోన్‌లలోనూ చిత్రీకరించి సోషల్ మీడియాలో హల్‌చల్ చేయడంతో ఈ సంఘన చర్చనీయాంశంగా మారింది. టి.కోటిరెడ్డి అనే యువకుడు మధ్యాహ్న సమయంలో సచివాలయానికి వచ్చారు. సిబ్బంది ఆ సమయంలో సచివాలయంలో కొందరు భోజనాలు చేస్తున్నారు. కోటిరెడ్డి తమ వార్డుకు సంబంధించి ఎందుకు పనులు చేయడం లేదని అక్కడి సిబ్బందిని ప్రశ్నించారు. తన సెల్‌ఫోన్‌లో సచివాలయాన్ని వీడియో తీశారు. సచివాలయ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ టేబుల్‌పై ఉన్న కంప్యూటర్, ప్రింటర్‌ను కింద పడవేశారు. సచివాలయ సిబ్బంది, మహిళా పోలీస్ యువకుడిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. సచివాలయ సిబ్బందితో ఈ సందర్భంగా కోటిరెడ్డి వాగ్వివాదానికి దిగారు. రూల్స్ తెలియవా అంటూ మీడియాను పిలుస్తానని గట్టిగా అరిచారు. దీంతో సచివాలయ సిబ్బంది కోటిరెడ్డి ప్రవర్తనపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ.పట్టాభిరామయ్య తెలిపారు.

## సిపిఐ ఆధ్వర్యంలో 24వ జాతీయ మహాసభల గోడ పత్రికల ఆవిష్కరణ

**నరసరావుపేట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** నరసరావుపేట సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో 24వ జాతీయ మహాసభల గోడ పత్రికలను బుధవారం విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, హర్ష, పిచ్చయ్య, సురేష్, సాల్మన్ తదితరులు పాల్గొని మాట్లాడారు. మనదేశంలో కార్మిక వ్యతిరేక విధానాలను ప్రధాని మోడీ ప్రభుత్వం వేగంగా అమలు చేస్తుందన్నారు. మోడీ అధికారం చేపట్టిన నాటి నుండి ప్రజా వ్యతిరేక విధానాలను నిర్బంధంగా అమలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. మతోన్మాధం పెరిగిపోతుందన్నారు. ప్రజల ఆస్తులను ప్రైవేట్ వారికి అప్పగిస్తున్నారని తెలిపారు. లాభాల్లో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను ఏ విధంగా కార్పోరేట్ శక్తులకు కట్టబెడతారని సిపిఐ నాయకులు వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్యలు ఈ సందర్భంగా ఆరోపించారు.

## ప్రజాక్షేత్రంలో తెలుగుదేశానికి ఓటమి తప్పదు

**రొంపిచర్ల, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** ప్రజాక్షేత్రంలో అబద్దాలతో, అసత్యాలతో ప్రతి నిత్యం ముందుకుపోతున్న తెలుగుదేశానికి ఓటమి తప్పదని వైకాపా జెడ్పీటీసీ పిల్లి ఓబుల్‌రెడ్డి, వెంకటేష్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిపై పదేపదే ఆరోపణలు చేస్తూ అర్ధరహితంగా వ్యవహరించి మాట్లాడుతున్నారని ఈ సందర్భంగా వారు విమర్శించారు. తప్పుడు కేసులు పెడుతున్నారని, ఎస్.సి.ఎస్.టి.కేసులు బనాయిస్తున్నారని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. సుబ్బయ్యపాలెం గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా విగ్రహాన్ని ఎందుకు పెట్టేందుకు ప్రయత్నించారని టిడిపి వారిని ప్రశ్నించారు. అదే విధంగా 2009 వరకు అక్కడ ఓటింగ్ అనేదే జరగకుండా తెలుగుదేశం రిగ్గింగ్ చేసిందన్నారు. జరిగిన సంఘటనను ప్రశ్నించినందుకు ఆ గ్రామంలోని ఎస్.సి.కుటుంబానికి చెందిన యువకుడు, ఆయన తండ్రిపై గొడళ్ళతో దాడి చేశారని తెలిపారు. తీవ్ర గాయాలపాలైన బాధితులు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వారు ఫిర్యాదు చేస్తే దాడి చేసిన వారిపై కేసులు పెట్టడం జరిగిందన్నారు. ఈ సంఘటనకు కూడా ఎమ్మెల్యే కారణమని, ఆయన కేసులు పెట్టిస్తున్నాడని పచ్చి అబద్దాలు మాట్లాడటం దుర్మార్గమన్నారు. గతంలో టిడిపి, పాఠశాలల్లో ఓవర్‌హెడ్ ట్యాంక్‌లు ప్రమాదకరంగా నిర్మించారని గుర్తు చేశారు. గ్రామ ప్రజల కోసం వారికి సేవలందించేందుకు సచివాలయాలు నిర్మిస్తే అదేదో నేరం చేసినట్లు టిడిపి ఆరోపణలు చేయడం అన్యాయమన్నారు. అదే విధంగా టిడిపి హయాంలో రాష్ట్రంలో 35 లక్షల పెన్షన్లు ఇస్తే ప్రస్తుతం 62 లక్షల పెన్షన్లు ఇవ్వడం సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద మనస్సుకు నిదర్శనమన్నారు. పెన్షన్‌లు ఇస్తున్న ప్రభుత్వంపైన పూర్తిగా అసత్యమైన ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని జెడ్పీటీసీ పిల్లి ఓబుల్‌రెడ్డి, పార్టీ నాయకులు వెంకటేష్‌లు ప్రశ్నించారు.

## వనికుంటలో గడప-గడపకు మన ప్రభుత్వం

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా

**ఈపూరు, సెప్టెంబర్7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైకాపా పాలన భేష్ అంటూ ఎక్కడికెళ్లినా ప్రజలు జేజేలు పలుకుతున్నారని పేదలకు మంచి చేయడమే తమ ప్రభుత్వ ఆశయం అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని వనికుంట గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బొల్లా బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటింటికి స్వయంగా వెళ్లిన బ్రహ్మన్నకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఆప్యాయంగా పలకరించి సంక్షేమ పథకాలు తమకు సంతృప్తిగా అందుతున్నాయని ప్రభుత్వ పాలన బాగుందని కితాబిచ్చారు. అలాగే నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి గతంలో ఎన్నడూ జరగలేదని బ్రహ్మన్న నాయకత్వంపై తాము పెట్టుకున్న నమ్మకాన్ని నూటి నూరు శాతం నిజం చేశారని ఎమ్మెల్యే బొల్లాను ప్రసంశించారు. బ్రహ్మనాయుడు మాట్లాడుతూ మూడేళ్ళ వ్యవధిలో తమ పాలనలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు అమలు చేశామని దీన్ని ప్రజలు గుర్తించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎటువంటి వివక్ష లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందిస్తున్న తమకు ప్రజల మద్దతు పెద్ద ఎత్తునే ఉందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలి

**ఈపూరు, సెప్టెంబర్7, ప్రభాతవార్త:**
అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం లోపిస్తే గ్రామాల్లో అభివృద్ధి పనులు ముందుకు సాగవని ఇరువురు సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమని ఎంపిపి ఈదర రాధిక అన్నారు.



బుధవారం మండలకేంద్రమైన ఈపూరు మండల అభివృద్ధి అధికారి (ఎంపిడివో) కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయా శాఖలకు చెందిన అధికారులు నివేదికలు వెల్లడించారు. ఎంపిపి రాధిక మాట్లాడుతూ సర్వసభ సమావేశానికి తప్పనిసరిగా అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలన్నారు. గ్రామాల అభివృద్ధి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. జడ్పిటిసి తుర్లపాటి చౌడయ్య మాట్లాడుతూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రజాప్రతినిధులకు సర్వసభ్య సమావేశం మంచి వేదికని అన్నారు. కొందరు ప్రజా ప్రతినిధులు హాజరుకాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. తహశీల్దార్ విజయజ్యోతికుమారి, ఇన్‌చార్జి ఎంపిడివో రవికుమార్, కొచ్చర్ల గ్రామ సర్పంచ్ కోపెల దేవరాజ్, ఎంపిటిసి సభ్యులు, పలువురు సర్పంచ్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ పారిశుధ్య కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలి



**నూజెండ్ల, సెప్టెంబర్7, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున ్న పారిశుధ్య కార్మికుల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏఐటియుసి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బూదాల శ్రీను డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు మండలంలోని పలు గ్రామాల్లోని కార్మికులను కలిసి వారి జీవన స్థితిగతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ గత కొన్ని మాసాలుగా గ్రామీణ పారిశుధ్య కార్మికులను వేతనాలు సక్రమంగా అందడం లేదన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఏఐటియుసి పోరాడుతుందని అన్నారు. కార్యక్రమంలో నూజెండ్ల, బొల్లాపల్లి మండల ఏఐటియుసి కార్యదర్శులు పవన్‌కుమార్, పి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పట్టణాధ్యక్షులుగా నల్లూరి వీర రాఘవులుకు బాధ్యతలు



**వినుకొండ, సెప్టెంబర్7, ప్రభాతవార్త:** పట్టణ బీజేపీ అధ్యక్షులుగా ఆడిటర్ నల్లూరి వీర రాఘవులు నియమితులయ్యారు. ఈ మేరకుచిలకలూరిపేటలో జరిగిన పల్నాడు జిల్లా బీజేపీ సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి దాసం ఉమామహేశ్వరరాజు సమక్షంలో జిల్లా అధ్యక్షులు కర్ణ అమర సైదారావు ప్రకటించి నియామకపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వీర రాఘవులుకు పట్టణంలోని బీజేపీ నాయకులు పెండేల శ్రీనివాసరావు, డాక్టర్ పి.వి చలపతిరావు, చందలూరి సుబ్బారావు, అచ్యుత మూర్తయ్య, సుధా గణేష్ తదితర జిల్లా, రాష్ట్ర నాయకులు అభినందనలు తెలిపారు.

## మిద్దెబావి కాలనీకి కరెంటు స్తంభాలు వేయండి మహాప్రభో

**వినుకొండ, సెప్టెంబర్7, ప్రభాతవార్త:** పట్టణంలోని వెల్లటూరు రోడ్డులోని లెనిన్‌నగర్ (మిద్దెబావికాలనీ) నందు నివాసం ఉంటున్న ప్రజలకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి అన్ని మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ పీపీఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. పట్టణ సీపీఎం కార్యదర్శి బొంకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిద్దెబావికాలనీ వాసులకు ఇళ్ళ పట్టాలు ఇచ్చి దాదాపు 25ఏళ్ళు అవుతున్నా అక్కడ ఎటువంటి మౌళిక వసతులు కల్పించలేదన్నారు. విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో నివాసం ఉంటున్న ప్రజలు కరెంటు సమస్య ఎదుర్కొంటున్నారన్నారు. స్తంభాలకు డబ్బులు చెల్లిస్తేనే వేస్తామని విద్యుత్ అధికారులు చెబుతున్నారని కూలీ, నాలీ చేసుకునే ప్రజలు ఎక్కువ మొత్తంలో డబ్బులు చెల్లించడం సాధ్యం కాదని పాలకులు, అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరారు. మున్సిపల్ అధికారులు స్తంభాల ఏర్పాటుకు ముందుకు వస్తే కరెంటు సౌకర్యం కల్పిస్తామని విద్యుత్ అధికారులు చెబుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కె. శివరామకృష్ణ, ఎస్.కె నాసర్‌బి, ఎం.నారాయణ, వెంకటేశ్వర్లు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సీపీఐ జాతీయ మహాసభల గోడపత్రులు ఆవిష్కరణ

**ఈపూరు, సెప్టెంబర్7, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో అక్టోబర్ మాసంలో జరగనున్న 24వ జాతీయ మహాసభలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల సీపీఐ నాయకులు ఊట్ల రామారావు, సత్యానందములును పిలుపునిచ్చారు. బుధవారం ఈ మేరకు మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో జరిగిన మండల సీపీఐ నాయకులు సమావేశంతో మహాసభల గోడపత్రులను ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యులపై అధిక పన్నులు భారం మోపుతూ దోపిడి చేస్తుందని దీన్ని మేధావులు, సామాన్యులు, వాపపక్ష భావజాలం గల సానుభూతిపరులు ఎదురో ్కవాలని అన్నారు. పలువురు సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వాసవిక్లబ్ ఆధ్వర్యంలో రిపోర్టర్లకు సన్మానం



**బొల్లాపల్లి, సెప్టెంబర్7, ప్రభాతవార్త:** వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ గుప్తా జయంతి సందర్భంగా మండలంలోని వెల్లటూరు గ్రామంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మండలంలో విలేకరులుగా పని చేస్తున్న అర్ధలపూడి కోటేశ్వరరావు, సిహెచ్ హనుంతరావు, కందాల సింహాచలం, మండల సత్యనారాయణ, కోటేశ్వరరావు తదితరులను ఘనంగా సత్కరించి సన్మానించారు. గ్రంధిశిల గురువిశెట్టి జర్నలిస్టులను శాలువాలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, కోట శ్రీను, రామారావు, గజవల్లి సుబ్బయ్య,కజ్జాయంసురేష్ పాల్గొన్నారు.

# మంచి అనుభూతి నిచ్చే స్వాతిముత్యం





గణేష్ హీరోగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై యువ నిర్మాత సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న చిత్రం స్వాతిముత్యం.. ఈచిత్రంలో వర్ష బొల్లమ్మ హీరోయిన్‌గా నటిస్తోంది.. లక్ష్మణ్ కె.కృష్ణ ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రానికి సంబంధించి పెళ్లి నేపథ్యంలో గీతం బుధవారం విడుదలైంది.. హీరో గణేష్ నాయిక వర్ష బొల్లమ్మతోపాటు రావు రమేష్, వెన్నెల కిశోర్ గోపరాజు రమణ, ప్రగతి, సురేఖావాణి తదితరులు ఈవీడియో చిత్రంలో కన్పించారు. మహతి స్వరసాగర్ సంగీతం అందించారు.. ఈ పాట ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తోంది.. దుం..దుం..దుం.. మోగింది మేళం..అంటూ మొదలయ్యే ఈపాట సందర్భాన్ని దర్శకుడు చాలా అద్భుతంగా తెరకెక్కించారు.. ఇది కథానాయకుడు, నాయికల నిశ్చితార్థం జరిగే సందర్భంలో సాగే పాట.. ఈ పాటను రికార్డు చేశారు. సాగర్‌గారు చిన్నపిల్లలతో ఈ పాట పల్లవిని పాడించటంతో ఈ పాటకు మరింత అందం చేకూరింది.. ఈపాటను గీతరచయిత కెకె రచించారు. దర్శకుడు లక్ష్మణ్ మాట్లాడుతూ,, చిత్ర కథాంశం ప్రకారం హీరో,హీరోయిన్ల పెళ్లి గీత మన్నారు. ప్రేక్షకుడు కూడా సహజంగా అనుభూతి చెందేలా చిత్రీకరించటం జరిగిందన్నారు.. దసరా శుభాకాంక్షలతో స్వాతిముత్యం అక్టోబర్5న ప్రేక్షకుల ముందుకు రాబోతోందని నిర్మాత సూర్యదేవర నాగవంశీ తెలిపారు.

# ఆ ఆనందాన్ని ఏమని చెప్పగలను...




కన్నడ ముద్దుగుమ్మ రష్మిక మందన్నా.. పుష్ప బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత కెరీర్‌లో దూసుకుపోతోంది..బాలీవుడ్‌లోనూ ప్రవేశించింది..పలు ప్రాజెక్టులు చేస్తూ ఆకట్టుకుంటోంది.. తన తొలి బాలీవుడ్ మూవీ 'మిషన్ మజ్ను'. ఈచిత్రంలో సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా నటించారు. ఇండో-పాక్ నేపథ్యంలో సీక్రెట్ మిషన్‌లో రూపొందించారు.అయితే షూటింగ్ పూర్తయినప్పటికీ ఆమె నటించిన 'గుడ్‌బై' ముందుగా రాబోతోంది. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. అక్టోబర్ 7న ఈచిత్రం విడుదల కానుంది. ఇదిలా ఉండా, ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ బ్లాక్‌బస్టర్ మూవీ పుష్పకు సీక్వెల్‌గా పుష్ప2 షూటింగ్ త్వరలోపట్టాలెక్కనుంది.. రెగ్యులర్ షూటింగ్ ఈనెలలోనే ప్రారంభం కానుంది. ఈనేపథ్యంలో ఆమె మీడియాతో ముచ్చటించింది.. ఒకే సమయంలో ఇద్దరు 'ఎ' (అమితాబ్ బచ్చన్, అల్లు అర్జున్)లతో కలిసి వర్క్‌చేయటం ఎలా ఉందని అడిగినప్రశ్నకు ఆమె స్పందించింది. కలల్లో విహరిస్తున్నట్టుగా ఉందని ,అది అల్లు అర్జున్‌గారితో మాత్రమే చెప్పగలనని, పుష్ప2 త్వరలోనే ప్రారంభం కానుందని తెలిపింది.. పుష్ప2 ప్రారంభం కానున్న తరుణంలోనే అమితాబ్ బచ్చన్ సార్‌తో కలిసి నటించిన గుడ్‌బై మూవీ ట్రైలర్‌నుప్రేక్షకులతో పంచుకున్న ఆనందాన్ని ఏమని చెప్పగలను..అంటూ ఆనందం వ్యక్తంచేసింది..

# నిజంగానే 'కొత్త కొత్తగా'...

ఫన్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అజయ్, వీర్తి వఘాని హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం 'కొత్తకొత్తగా.' హనుమాన్ వాసంశెట్టి దర్శకత్వం వహించారు. మురళీధర్‌రెడ్డి ముక్కర నిర్మిస్తున్నారు. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రూపొందుతోంది.. బిజి గోవిందరాజు సమర్పిస్తున్నారు. ఈచిత్రం సెప్టెంబర్ 9న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈ నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. దర్శకులు మారుతి, త్రినాధరావు నక్కిన,



గోపీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.. మారుతి మాట్లాడుతూ, చిన్న సినిమా సూపర్‌హిట్ కొట్టాలనుకునేవాళ్లలోతాను ఒకడిని అని అననఆనరు. నన్ను ఈస్థాయిలోకి తెచ్చింది చిన్నసినిమాలే అన్నారు. నిర్మాత గోవిందరాజుకు సినిమాపట్ల ప్యాషన్ ఉందన్నారు.. ఈసినిమా పాటలు ఇంత సక్సెస్ కావటానికి కారణం అయనే అన్నారు.. చిన్న సినిమా బాగుంటే అన్ని విభాగాలు బాగుంటాయన్నారు. చిన్న సినిమా మధ్యతరగతి కుటుంబం లాంటి దన్నారు. ఈసినిమా పెద్ద విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో త్రినాధరావు నక్కిన, గోపీనాథ్‌రెడ్డి, ఎస్కేఎన్. అజయ్, వీర్తి వఘాని, దర్శకుడు హనుమాన్, గోవిందరాజు, సోహెల్, శేఖర్‌చంద్ర, అనంతశ్రీరామ్, వెంకట్, లావణ్య, వాసు, కాసర్ల శ్యామ్ తదితరులు ప్రసంగించారు.

# ఏరంగంలో ఉన్నా సినిమా ఇండస్ట్రీని వదిలి వెళ్లను..



యాభై ఏళ్ల జీవన ప్రయాణంలో దాదాపు 30 ఏళ్ల పాటు సినీరంగంలో కొనసాగుతూ వస్తున్నానని ప్రముఖ నిర్మాత నట్టి కుమార్ అన్నారు. గురువారం తన 50వ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం తననివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కుటుంబ సభ్యులతో కలిస బర్త్‌డే కేక్ కట్ చేశారు.. ఈసందర్భంగా పలు విషయాలను ఆయన ప్రస్తావించారు. 30 ఏళ్లకు పైగా సినీ పరిశ్రమలో కొనసాగిన నేను ఇతర వ్యాపార రంగాల్లోకి ప్రవేశిస్తున్న ప్పటికీ ఎట్టి పరిస్థితుల్లో సినిమా రంగాన్ని వదిలిపెట్టను అన్నారు. ఇక్కడ ఉంటూనే అనేక ప్రయోగాలు చేయాలనుకుం టున్నానని అన్నారు.. ఇటీవల కొందరు నిర్మాతలు ఏకాభిప్రాయంతో ప్రేక్షకులు థియేటర్లకు రావటం లేదని, తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు బంద్‌కు పిలుపునిచ్చారన్నారు. అది సరికాదని ఆయన స్పష్టం చేశారు. దీనివల్ల చిన్ననిర్మాతలు, కార్మికులు మొదలుకొని పెద్దనిర్మాతలు సైతం చాలా నష్టపోయారని అన్నారు. అసలు ఈ బంద్ ఎందుకు చేశారో ఎవ్వరికీ అర్థం కాలేదని విమర్శించారు. థియేటర్లకు ప్రేక్షకులు రాకపోవటం అనేది ఎప్పటికీ ఉండదని, టిక్కెట్ల రేట్లు తగ్గించటంతో పాటు మంచి కంటెంట్ ఉంటే పాత సినిమాలను సైతం ఆదరిస్తారని ఇటీవల విడుదలైన అగ్రహీరోల, ఒకప్పటి బ్లాక్ బస్టర్ సినిమాలు రీరిలీజ్‌న సందర్భంగా మరోసారి నిరూపించాయని అన్నారు. అలాగే ఇటీవల విడుదలై ఘన విజయం సాధించిన చిత్రాలన్నీ కంటెంట్‌ను నమ్ముకుని హిట్ సాధించినవే కావటం గమనార్హం అన్నారు.. నేను కూడ అదే నమ్మకంతో గతంలో విడుదలై ఓ మోస్తరు విజయం సొంతం చేసుకున్న ధనుష్, శృతిహాసన్‌నటించిన తెలుగులో త్రీ (3), తమిళంలో కొలవెరి చిత్రాన్ని అప్పట్లో మేమే విడుదల చేయటం జరిఇందన్నారు. అప్పట్లో ధనుష్‌కు అంతా పాపులారిటీ లేనందున పెద్దగా అడలేదు అన్నారు.. ఇపుడు అదే చిత్రాన్ని రెండు తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నామని తెలిపారు.. నిర్మాతలు, హీరోలు అందరూ కంటెంట్‌ను నమ్ముకుని సినిమాలు తీయాలని నా అభిప్రాయం అన్నారు.. ఇక నా ఈ పుట్టినరోజు సందర్భంగా కొన్ని కొత్త ప్రాజెక్టులుచేపట్టబోతున్నానని, మీడియా రంగంలోకి అడుగుపెడుతున్నట్టు తెలిపారు. నట్టీస్ ప్యూర్‌విలేజ్ ప్రోడక్టుల ప్రాజెక్టును చేపట్టనున్నట్టు తెలిపారు. మా సంస్థ నుంచి మంచి సినిమాలు వస్తూనే ఉంటాయన్నారు. సినిమా కార్మికులకు అండగా ఉండేందుకు తెలుగు ఫిలిం ఛాంబర్ ఎన్నికల్లో పోటీచేయన్నుట్టు ఆయన తెలిపారు.

# డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది...



ఆర్యహీరోగా నటించిన తాజా చిత్రం 'కెప్టెన్'.. ఐశ్వర్యలక్ష్మి, సిమ్రాన్, హరీష్ ఉత్తమన్, కావ్యశెట్టి, గోకుల్ నాధ్ ఇతర తారాగణం. శక్తి సౌందర్ రాజన్ దర్శకత్వం వహించారు.. థింక్ స్టూడియోస్ అసోసియేషన్‌తో నిర్మాణ సంస్థ ది స్నో పీపుల్ పతాకంపై ఆర్య నిర్మించారు. తెలుగులో ఈసినిమాను శ్రేష్ట్ మూవీస్ ద్వారా సుధాకర్‌రెడ్డి విడుదల చేస్తు న్నారు. సెప్టెంబర్ 8న ఈసినిమా ప్రేక్షకుల మందుకు వస్తోందన్నారు. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో ఆర్య మాట్లాడుతూ తెలుగు నా తొలిసినిమా వరుడు అన్నారు. అందులో అల్లు అర్జున్‌గారితో నటించినట్టు తెలిపారు. డిఫరెంట్ ఫిల్మ్‌చేయాలని అనుకుం టానని, ప్రేక్షకులు కూడ డిఫరెంట్ ఫిల్మ్స్‌ను చూడటానికి ఇష్టపడుతున్నారని అన్నారు.. ఇది చాలా స్పెషల్ ఫిల్మ్ అని అన్నారు. పాటలతోపాటు అద్భుతమైన నేపథ్య సంగీతం ఉంటుం దన్నారు. సుదాకర్‌రెడ్డి మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులు ఇవాళ కోరకునే అన్నిఅంశాలు ఇందులో ఉంటాయన్నారు.. నిర్మాత రాజ్‌కుమార్ మాట్లాడుతూ, కథల ఎంపికలో ఆర్యకు గొప్ప అభిరుచి ఉందన్నారు. ఈసారి ఆయన సైన్స్‌ఫిక్షన్ ఎంపిక చేసుకున్నారని అన్నారు.. కార్యక్రమంలో గీత రచయిత రామజోగయ్యశాస్త్రి, దర్శకుడు సుబ్బు మాట్లాడారు. మాళికా అవినాష్, గోకుల్ ఆనంద్, భరత్‌రాజ్, ఆదిత్యమీనన్, సురేష్ మీనన్ తదితరులు నటించారు.

# 'ఆడియెన్స్‌కు కచ్చితంగా సంతృప్తి'



ఆర్.విజయ్‌కుమార్ సమర్పణలో విఘ్నేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై అరుణ్ విజయ్, పల్లక్ లల్వాని , కాళీ వెంకట్, ఆర్ఎస్ఆర్, మనోహర్ కెఎస్‌జి వెంకటేష్, మరుమలార్చి భారతి నటీనటులుగా టిఎన్ఆర్ కుమారవేలన్ దర్శకత్వంలో తమిళంలో ఆర్.విజయ్ కుమార్ నిర్మించిన చిత్రం 'సినం' తెలుగులో ఆక్రోశం పేరుతో సిహెచ్ సతీష్‌కుమార్, శ్రీమతి జగన్మో హిని కొలాబిరేషన్‌తో ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈసినిమాకు షబీర్ తబరే ఆలం సంగీతం అందించారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని త్వరలో ఈచిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. చిత్ర నిర్మాతలు మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులు ఎపుడూ ఎమోషన్ సినిమాను బాగా ఇష్ట పడతారని , అందుకే ఇంతకు ముందు మా బ్యానర్‌లో మంచి కమర్షియల్ కంటెంట్ తో వచ్చిన ఏనుగు చిత్రం తెలుగు ప్రేక్షకుల ఆధరాభిమానులను పొందిందన్నారు.. నిర్మాతగా కాకుండా ఒక ప్రేక్షకుడిగా తమిళ సినై ట్రైలర్‌ను చూసి ఆశ్చర్యపోయానని అన్నారు. వెంటనే ఈచిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందించాలని అపుడే నిర్ణయించుకున్నట్టు తెలిపారు. ఈసినిమా చూసి బయటకు వచ్చిన ప్రేక్షకుడు నవరసాలు కలగలిపిన చిత్రాన్ని చూశానని సంతృప్తిని కచ్చితంగా పొందుతారన్నారు.

# ఓటిటిలోకి రాబోతోంది..



దుల్కర్ సల్మాన్, మృణాళి ఠాకూర్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం 'సీతారామం'. హనురాఘవపూడి దర్శకత్వం వహించారు. ఈచిత్రానికి అద్భుతమైన ప్రశంసలు దక్కిన విషయం తెలిసిందే.. అంతేకాదు బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్లు రాబట్టింది..ఈచిత్రం స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటిటి అమెజాన్ ప్రైమ్ వీడియో పొందింది. ఈచిత్రం సెప్టెంబర్ 9న వీక్షించటానికి అందుబాటులో ఉంటుంది.వైజయంతీ మూవీస్ బ్యానర్ నిర్మించిన ఈచిత్రంలో రష్మిక మందన్న, సుమంత్, తరుణ్‌భాస్కర్ నటించారు.

# 'మిస్టర్ కింగ్' నుంచి 'నేనెరగని దారేదో'

ప్రముఖ మహిళా దర్శకుడు,. గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత దివంగత విజయనిర్మల మనుమడు శరత్‌కుమార్ హీరోగా పరిచయం అవుతున్నారు. సీనియర్ నరేశ్ అల్లుడు శరణ్‌కుమార్ హీరోగా మిస్టర్ కింగ్ చిత్రం తెరకెక్కుతోంది.. ఈచిత్రాన్ని హన్విక క్రియేషన్స్ పతాకంపై బిఎన్‌రావు




నిర్మిస్తున్నారు. శశిధర్ చావలి దర్శకత్వం వహిస్తున్నారు.. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం నుంచి నేనెరగని దారెదో.. పాటను యూనిట్ విడుదలచేసింది.. యూత్‌ఫుల్ మెలోడీ నెంబర్‌గా ఈ పాటను అద్భుతంగా మణిశర్మ స్వరపరిచారు.. హారిక నారాయణ్ ఆలపించారు.. ఈపాటకు కడలి అందించిన సాహిత్యం ఆకట్టుకుంది.. లవ్లీ మెలోడీగా ఆకట్టుకున్న పాట ఇన్‌స్టెంట్ హిట్‌గా నిలిచింది.. ఈచిత్రం షూటింగ్‌పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది..

# సాయిధన్సిక ప్రధాన పాత్రలో 'దక్షిణ'



కబాలి ఫేం సాయిధన్సిక ప్రధానపాత్రలో రూపొందుతున్న చిత్రం 'దక్షిణ'. లేడీ ఓరియెంటెడ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది.. ఓషో తులసీరామ్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రాన్ని కల్ట్ కాన్సెప్ట్స్ పతాకంపై అశోక్ షిండే నిర్మిస్తున్నారు. బుధవారం పూజా కార్యక్రమాలతో ఈచిత్రం ప్రారంభమైంది.. రెగ్యులర్ షూటింగ్ సైతం స్టార్ట్‌చేశారు. హైదరాబాద్‌లోని నరసింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈచిత్రంపూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.. ముఖ్యఅతిథిగా ప్రముఖ నిర్మాత వంశీకృష్ణ తొలి సన్నివేశానికి కెమెరా స్విచ్చాన్ చేశారు.. ప్రణతి, శ్వేతాభావన క్లాప్ ఇచ్చారు.. ఈచిత్ర నిర్మాత అశోక్ షిండే మాట్లాడారు. సాయిధన్సిక, ఓషో తులసీరామ్ కలయికలో సినిమా చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. మూడు షెడ్యూల్స్‌లో చిత్రీకరణ పూర్తిచేయటానికి సన్నాహాలు చేశామని అన్నారు. తొలి షెడ్యూల్ ప్రారంభమైందని, హైదరాబాద్‌లో ఈనెల 24 వరకు జరగుతుందన్నారు. రెండో షెడ్యూల్ గోవాలో అక్టోబర్ 6 వరకు ప్లాన్‌చేసినట్టు తెలిపారు. మూడో షెడ్యూల్ హైదరాబాద్‌లో నవంబర్ 1 నుంచి 10 వరకు ఉంటుందన్నారు. దీంతో సినిమా మొత్తం పూర్తవుతుందని తెలిపారు. ఇతర వివరాలను త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

# సస్పెన్స్, థ్రిల్లర్ , మిస్టరీ అంశాలు

ఎస్ఎస్ఎస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నివాస్ శిష్ఠు, సారా అచార్ జంటగా రూపొందుతున్న చిత్రం 'రహస్య'.. శివశ్రీ మీగడ దర్శకత్వం వహిస్తున్నారు.. గౌతమి ఎస్ ఈచిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే ఈసినిమా నుంచి విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు, గ్లిమ్స్‌కు , పాటలకు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈనెల 9న ప్రేక్షకుల ముందుకు ఈచిత్రం రాబోతోంది.. ఈసందర్భంగా హీరో నివాస్ శిష్ఠు మీడియాతో మాట్లాడారు.



మాది వైజాగ్ వద్ద పాలకొండ చిన్నతనం నుంచి సినిమా అంటే ఇష్టం.. అయితే నాకు యాక్టింగ్ చేయాలనే డ్రీమ్ ఉన్నా సరైన దారి దొరకలేదు.. నిట్‌లో నా చదువు అయన తర్వాత నా ఫ్రెండ్ హెల్ప్‌తో కెనడా వెళ్లి అక్కడ సెటిల్ అయిన తనకు పాండమిక్ టైంలో థ్రిల్లర్ నేపథ్యంలోని రహస్య కథ నా దగ్గరకు రావటం జరిగింది. ఇది నా మొదటి చిత్రం ఇక్కడ చాలా మంది నటులు ఉన్నా ఇలాంటి మంచి సినిమాలో హీరోగా విశ్వతేజ అనే పాత్రలో ఎన్ఐఎ అధికారిగా నటించటం చాలా అదృష్టంగా భావిస్తున్నాను.. లక్కీగా ఈ అవకాశం రావటంతో ఇండియాకు రావటం జరిగింది..నేను నటనలో ఎలాంటి ట్రైనింగ్ తీసుకోలేదు.. టీం అంతా ఫుల్ సపోర్ట్ చేయటంతో నాకు నటన ఈజీ అయ్యింది.. ఇద్దరి ఐపిఎస్ ఆఫీసర్స్ వర్క్ చేసే సమంలో వారి మద్యఎలాంటి ఇగోస్ ఉంటాయి. అలాగే వారు ఒక కేసును ఛేజ్ చేసే క్రమంలో వారి మధ్య ఎలాంటి క్లోజ్ నెస్ పెరుగుతుది ఇంకొకటి ఛేజింగ్ మిస్టరీ ఇలా ఈసినిమాలోరెండు వేరియేషన్స్ చూపించటం జరిగింది.. ఈసినిమా స్క్రిప్టును గురుచరణ్ చాలా అద్భుతంగా రాశారు.. ఆడియెన్స్ ఈ సినిమాకు కనెక్ట్ అయ్యేలా ఉంటుంది.. అలాగే మంచి సాంగ్స్ ఉంటాయి.. సునీల్ కశ్యప్ అద్భుతమైన బ్యాగ్రౌండ్ స్కోర్ అందించారు.. థ్రిల్లర్ నేపథ్యంలో రూపొదుతున్న ఈసినిమాలో డిఫరెంట్ కోణాలను టచ్ చేస్తూ సస్పెన్స్, థ్రిల్లర్ మిస్టరీని కథను దర్శకుడు అనుకున్నట్టేబాగా తీశారు. డాన్స్ మాస్టర్ చంద్ర కిరణ్ హీరో, హీరోయిన్స్ తోచాలా బాగా డాన్స్ చేయించారు.. తెలుగు అప్‌కమింగ్ హీరోయిన్ సారా చాలా చక్కని నటన కనబర్చింది..ఈనెల 9న ప్రేక్షకుల ముందుకు ఈచిత్రం రాబోతోంది.. అందరూ మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను..

# అదృష్టంగా భావిస్తున్నా:

**కోడి దివ్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై హీరో కిరణ్ అబ్బవరం , సంజన ఆనంద్, సిద్ధార్థ్‌మీనన్ తదితరులు నటించిన చిత్రం నేను మీకు బాగా కావాల్సిన వాడిని'... ప్రముఖ దర్శకుడు శ్రీధర్ గాదె దర్శకత్వం వహించారు. దివంగత దర్శకుడు కోడి రామకృష్ణ కుమార్తె కోడి దివ్య దీప్తి నిర్మిస్తున్నారు.. మెలొడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.. ఈనెల 16న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సందర్భంగా ఈచిత్రంలో లీడ్‌రోల్‌లో నటించిన ప్రముఖ కొరియోగ్రాఫర్ బాబా భాస్కర్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**



కొరియోగ్రాఫర్, డ్యాన్సర్, యాక్టర్ ,...ఇలా ఏదైనా సరే నాకు సినిమానే జీవితం.. సినిమానే నా డ్రీమ్.. ఈ సినిమాలో హీరోకి స్నేహితుడుగా కీలక పాత్రలో నటించా.. ఆయనతో పని చేయటం చాలా సులువుగా ఉంది.. తను అందరితో బాగా కలిసి పోతాడు.. చిత్ర దర్శకుడు శ్రీధర్‌కు కథ విషయంలో మంచి స్పష్టత ఉంది.. ఈసినిమా కోసం చాలా హార్డ్‌వర్క‌చేశాను.. ఎంతో మందికి లైఫ్ ఇచ్చిన కోడి రామకృష్ణ బ్యానర్‌లో నటించటం చాలా హ్యాపీగా ఉంది.. ఈసినిమాలో నటిస్తూనే లాయర్ పాప సాంగ్‌కు కొరియోగ్రఫీ చేశాను.. ఈ పాటకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. నాకు కొరియోగ్రఫీ, యాక్టింగ్ అనేవాటిని వేరుగా చూడకుండా రెండూ సేమ్ అని భావిస్తాను.. అయితే నాకు ఎవరు ఏ అవకాశం ఇచ్చినా చేస్తాను.. చివరికి చిన్న క్యారెక్టర్ అయినా చేయ్యాలనే కోరిక ఉంది.. నేను ఒక సినిమా డైరెక్షన్ చేశాను.. ఆ తర్వాత కూడ డైరెక్షన్ చేయాలనిచాలా కథలు సెలక్ట్ చేసు కుంటున్నాను.. టైమ్ సెట్ అయితే వెంటనే సినిమా చేస్తాను. కొరియోగ్రాఫర్‌గా రాష్ట్ర, జాతీయ పురస్కారాలు అందుకోవాలనేది నా కోరిక.. దాని కోసం చాలా కష్టడ్డాను.. ఇకపై కూడ కష్టపడతాను.. మంచి కంటెంట్‌తో వస్తున్న ఈసినిమాను ఫ్యామిలీ అందరూ వచ్చి చూసేలా ఉంటుంది. ఈసినిమా తర్వాత తెలుగులో నీలకంఠంగారు చేసే సినిమాలో మంచి క్యారెక్టర్‌లో చేయబోతున్నాను.. తమిళంలో ఒక సినిమాకు కొరియోగ్రఫీ చేస్తున్నాను ఈ నెల 16న ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈచిత్రం బిగ్‌హిట్ అవ్వాలి..

# ఆధునీకరించిన కర్తవ్యపథ్ రెడీ



## నేడు ప్రారంభించనున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** దేశరాజధానిలో రాష్ట్రపతి భవన్‌నుంచి ఇండియా గేట్‌వరకూ ఉన్న మార్గాన్ని ఆధునీకరించిన తర్వాత కర్తవ్యపథ్‌గా నామకరణం చేసారు. ఈ మార్గాన్ని గురువారం ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించనున్నారు. కొత్తగా ఆధునీకరించిన ఈ మార్గంలో రాజ్‌పథ్ మార్గాన్నే ఇపుడు కర్తవ్యపథ్‌గా నామకరణంచేసినట్లు తెలుస్తోంది. ప్రజల సాధికారత, యాజమాన్యానికి గుర్తుగా ఈపేరు పెట్టారని కేంద్ర ప్రభుత్వ అధికార వర్గాలు వెల్లడించాయి. అంతేకాకుండా ఇండియాగేట్ వద్ద నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహాన్ని కూడా ప్రధాని ఆవిష్కరిస్తారు. నవీనభారతావని అమృత్‌కాల్ సందర్భంగా ప్రధానమంత్రి రెండో పంచ్‌ప్రాణ్‌ప్రణాళిక అమలు సందర్భంగా వీటిని ఏర్పాటుచేస్తున్నట్లు తెలుస్తోంది. వీటి ఏర్పాటుద్వారా వలసవాద ఆలోచనలనుంచి మొత్తం భారతావనిని తప్పించేందుకు వీలవుతుందని అంచనా. కేంద్ర ప్రజా పనులశాఖ ఇందుకు సంబంధించి ఐదు విక్రయజోన్లు ఏర్పాటుచేసింది. ఒక్కొక్కజోన్‌లోను 40 మంది విక్రేతలను అనుమతిస్తారు. ఇండియా గేట్‌వద్ద రెండు బ్లాక్‌లు ఏర్పాటుచేసారు. ఒక్కొక్క బ్లాక్‌లోను ఎనిమిది షాపులుంటాయి. కొన్ని రాష్ట్రాలు ఈ షాపుల్లో ఫుడ్‌స్టాల్స్‌ల ఏర్పాటుకు ముందుకువచ్చాయి. మోడీ ప్రభుత్వ సెంట్రల్ విస్టా పునరుద్ధరణ ప్రాజెక్టుకింద ఈ ప్రాంతం ఆధునీకరించింది. పిఎంఒ ఆఫీసుకు వచ్చే రాజ్‌పథ్, సరిపరాల ప్రాంతాల్లో సందర్శకుల తాకిడి ఎక్కువయిందని అందువల్లనే మౌలికవనరులు పెంచాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. మరుగుదొడ్లు, తాగునీటి వసతి, వీధుల్లో ఫర్నిచర్, పార్కింగ్‌వసతిని కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఇపుడు కొత్తగా ఆధునీకరించిన కర్తవ్యపథ్ సుందరీకరించిన పరిసరాలు, లాన్లు, పాదచారుల మార్గాలు హరిత వనాలు, పిల్లకాలువలు, విక్రేతలకోసం ఏర్పాటు చేసిన కియోస్క్‌లను ఏర్పాటుచేసారు. మొత్తం 19 ఎకరాల్లో కాలువల వ్యవస్థను పునరుద్ధరించారు. ఏరియేటర్ల వంటి వాటితో వాటికి మౌలికవనరులు సమకూర్చారు. మొత్తం 16 వంతెనలు కూడా ఉన్నాయి. రెండు కాలువల్లోను పడవల్లో వెళ్లేందుకు కూడా అనుమతించారు. ఒకటి కృషిభవన్‌వద్ద మరొటి వాణిజ్యభవన్‌వద్ద ఉంటాయి. రాజ్‌పథ్ వెంబడి మొత్తం 3.90 లక్షల చదరపు మీటర్లు అభివృద్ధిచేసారు. కొత్తగా ఎర్రటి గ్రానైట్ నడక మార్గాలు 15.5 కిలోమీటర్లమేర ఏర్పాటుచేసారు. పార్కింగ్ వాహనాలు 1125 వరకూ ఏర్పాటు చేసుకునే వీలుంటుంది. మొత్తం 35 బస్సులు కూడా పార్కింగ్‌చేసుకునే వసతిని ఇండియా గేట్‌వద్ద ఏర్పాటుచేసారు. 74కిపైగా విద్యుత్ స్తంభాలు పునరుద్ధరించారు. మరో 900కిపైగా కొత్త విద్యుత్‌దీపస్తంభాలు ఏర్పాటు అయ్యాయి. సుమారు 400కుపైగా బెంచ్‌లు, 150కిపైగా డస్ట్ బిన్‌లు, 650కిపైగా కొత్త సూచికల పలకాలు ఏర్పాటుచేసారు. పార్లమెంటు సెంట్రల్‌విస్టాలో భాగంగానే ఈకర్తవ్యపాత్‌ను అధునీకరించినట్లు ప్రజాపనులవిభాగం అధికారులు తెలిపారు.



## మేధోమథన సంస్థ

# సిపిఆర్‌పై ఐటి దాడులు

### ఢిల్లీ, హర్యానా, మహారాష్ట్ర, గుజరాత్‌లలో ఒకేసారి సోదాలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** దేశరాజధాని కేంద్రంగా నడుస్తున్న స్వతంత్ర మేధోమథన సంస్థ సెంటర్‌ఫర్ పాలసీ రీసెర్చిపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు దాడులు జరిపారు. హర్యానా, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లోని 20 ప్రాంతాల్లో ఐటి అధికారులు ఏకకాలంలో దాడులు జరిపారు. 20కిపైగా రిజిష్టరు అయిన ఎన్నికల సంఘం గుర్తింపులేని రాజకీయ పార్టీలకు లెక్కకుమించి నిధులు వచ్చినట్లు ఐటిశాఖ గుర్తించింది. సుమారు పదిమంది అధికారులు సిపిఆర్ కార్యాలయంలో మొత్తం ఖాతాల రికార్డులనుపరిశీలిస్తున్నారు. మధ్యాహ్నం నుంచి అధికారులు ఇక్కడేమకాం వేసి మొత్తం సమగ్ర పరిశీలనచేస్తున్నారు. ఈసంస్థను ఒకప్పుడు విద్యావేత్త ప్రతాప్‌భానుమెహతా నడిపించారు. బిజెపిపై తరచూ విమర్శలుచేసే ఆయన తర్వాత ఇపుడు మీనాక్షి గోపీనాథ్ నిర్వహిస్తున్నారు. జెఎన్‌యులో ఆమె పొలిటకల్ సైంటిస్ట్‌గా పనిచేస్తున్నారు. అంతేకాకుండా లేడీ శ్రీరామ్ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా కూడా పనిచేసారు. సంస్థ అధ్యక్షురాలు, ఛీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా యామిని అయ్యర్ కొనసాగుతున్నారు. మాజీ విదేశాంగ కార్యదర్శి శ్యామ్‌సారన్, ఐఐఎం ప్రొఫెసర్ రమా బిజాపుర్కార్‌లు కూడా ఉన్నారు. తమ సంస్థను కేంద్ర ప్రభుత్వం లాభాపేక్షలేని సంస్థగా గుర్తించిందని, సంస్థకు వచ్చే విరాళాలకు పన్ను మినహాయింపు ఉందని సంస్థ వాదిస్తోంది. సిపిఆర్ దేశీ, అంతర్జాతీయ వనరులనుంచి నిధులు స్వీకరిస్తోంది. ఫౌండేషన్స్, కార్పొరేట్ విరాళాలు, ప్రభుత్వాలు, విదేశీ అంతర్జాతీయ సంస్థలనుంచికూడా సిపిఆర్‌కు విరాళాలు అందుతాయి. అన్ని లావాదేవీలకు ఖచ్చితమైన రికార్డులునిర్వహిస్తున్నట్లు అన్నింటినీ తమ సంస్థ వెబ్‌సైట్‌లోనే పొందుపరుస్తున్నట్లు వివరించింది.

1973లో స్థాపించిన ఈసంస్థ లాభాపేక్ష లేని, పక్షపాత వైఖరిలేని, స్వతంత్ర సంస్థగా పనిచేస్తోందని వాదించింది. గుర్తింపులేని రాజకీయ పార్టీలనుంచి నిధులు వచ్చాయన్న అభియోగాలు ఐటి అధికారులుచెపుతున్నారు. వాస్తవానికి కేంద్రం వివరాలప్రకారం మొత్తం 2858 పార్టీలు రిజిష్టరు అయి ఉన్నాయి. వాటిలో 2796 పార్టీలు గుర్తింపు లేని పార్టీలుగానే ఉన్నాయి. అంటే కనీస ప్రామాణికాలను కూడా పాటించనందున వాటిని స్వతంత్ర పార్టీలుగా గుర్తింపు ఇవ్వలేదని ఎన్నికలసంఘం ప్రకటించింది. ఇటువంటి వాటినుంచి నిధులు ఎలా అందాయో చెప్పాల్సిందేనని ఇపుడు ఐటిశాఖ దాడులు సోదాలునిర్వహిస్తోంది.



## రామ్‌నాథ్ కోవింద్‌కు

# జడ్‌ప్లస్ భద్రత

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** భారతమాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్‌కు జడ్‌ప్లస్ కేటగిరీ భద్రతను ఏర్పాటుచేసారు. సిఆర్‌పిఎఫ్ సిబ్బందితోకూడిన భద్రతాదళం రామ్‌నాథ్ వెంట ఉంటుంది. అఖిల భారత స్థాయిలో కోవింద్‌కు సిఆర్‌పిఎఫ్ సాయుధ భద్రతను ఏర్పాటుచేసారు. విఐపి సెక్యూరిటీ కమాండో యూనిట్‌కు రామ్‌నాథ్ కోవింద్ భద్రత బాధ్యతలు అప్పగించారు. కేంద్ర నిఘా సంస్థల నివేదికలను పరిశీలించిన హోంశాఖ ఇందుకు సంబంధించి కొత్తగా సెక్యూరిటీ కవర్ ఏర్పాటు చేసింది. మధ్య ఢిల్లీలో మాజీ రాష్ట్రపతి ఇల్లు జన్‌పథ్‌రోడ్డులో ఉంది. 14వ రాష్ట్రపతిగా 76 ఏళ్ల రామ్‌నాథ్‌కోవింద్ జులైలోనే ఆ పదవినుంచి దిగిపోయారు. కొత్త రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము బాధ్యతలుస్వీకరించిన తర్వాత కోవింద్ తన కొత్తనివాసానికి మారారు. ఇందుకోసం ఇపుడు ఆయనకు కొత్తగా సిఆర్‌పిఎఫ్ భద్రతను పెంచారు.

# కర్ణాటక మాజీ సిఎంపై అవినీతి ఆరోపణలు

### ప్రైవేటు ఫిర్యాదును విచారించిన కర్ణాటక హైకోర్టు



**బెంగళూరు,సెప్టెంబరు 7:** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యెడియూరప్పపై దాఖలయిన ప్రైవేటు ఫిర్యాదును పరిగణనలోనికి తీసుకున్న కర్ణాటక హైకోర్టు మాజీ ముఖ్యమంత్రిపై కేసునమోదుచేయాలని ఆదేశాలు జారీచేసింది. యెడియూరప్ప కుమారుడు విజయేంద్ర, మనుమడు శశిధర్ మరాడి, అల్లుడు సంజయ్‌శ్రీలకు కూడా ఈ అవినీతిలోప్రమేయం ఉందని ఫిర్యాది కోర్టుకు పిటిషన్ దాఖలుచేసారు. ప్రభుత్వ కాంట్రాక్టులు మంజూరుకోసం లంచాలు స్వీకరించారని ఆయనపై ప్రైవేటు ఫిర్యాదు దాఖలయింది. టిజె అబ్రహాం అనే సామాజిక కార్యకర్త ఈ ఫిర్యాదును దాఖలుచేసారు. యెడియూరప్ప ఆయన కుటుంబ సభ్యులు రామలింగం కన్‌స్ట్రక్షన్ కంపెనీ, ఇతర డొల్లకంపెనీలనుంచి కాంట్రాక్టులు మంజూరు చేసినందుకుగాను లంచాలు భారీ ఎత్తున తీసుకున్నారని, బెంగళూరు డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోని కాంట్రాక్టుల్లో అవినీతిచోటుచేసుకుందని ఆరోపణలుచేస్తూ ప్రైవేటు ఫిర్యాదు దాఖలుచేసారు. ఈ ఆరోపణలపై ప్రత్యేక దర్యాప్తుబృందం ఏర్పాటుచేసి విచారణజరిపించాలని కోరారు. రాష్ట్ర గవర్నర్, జిల్లా సెషన్స్‌కోర్టులు ఈ ఫిర్యాదుపై దర్యాప్తునకు తిరస్కరిస్తే హైకోర్టు మాత్రం ఒక పోలీస్ అధికారితో దర్యాప్తుచేయించాలని కోరారని గుర్తుచేసింది. దర్యాప్తునకు గవర్నర్ తిరస్కరించడాన్ని పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఒక పోలీస్ అధికారి ఒక దర్యాప్తుసంస్థకుచెందిన అధికారి చేసినఫిర్యాదుపై స్పందించాల్సిందేనని, అందువల్లనే టిజె అబ్రహాం గవర్నర్ అనుమతికోసం కోరారని, దీనిపై సెషన్స్‌కోర్టు తిరస్కరించేందుకు ప్రధాన ఆధారం కాదని అభిప్రాయపడింది. యెడియూరప్ప తనయులు, కుటుంబ సభ్యులతోపాటు బిడిఎ ఛైర్పర్సన్ చంద్రకాంత్ రామలింగం, ఎమ్మెల్యే ఎస్‌టి సోమశేఖర్; ఐఎఎస్ అధికారి జిసిప్రకాష్; కె.రవి, విరుపాక్షప్పలపై దర్యాప్తుచేయించాలనికోరారు. గత ఏడాది జులై 8వ తేదీ సెషన్స్‌కోర్టు డిస్మిచేసిన తర్వాత అబ్రహాం హైకోర్టును ఆశ్రయించాడు. జస్టిస్ సునీల్‌దత్‌యాదవ్ విచారణకు స్వీకరించి ఉత్తర్వులు రిజర్వులో ఉంచారు. విచారణలో సెషన్స్‌కోర్టు ఉత్తర్వులను పక్కనపెడుతూ మళ్లీ తిరిగి విచారణచేయాలని సెషన్స్‌కోర్టును ఆదేశించింది. అవినీతినిరోధక చట్టం, ఐపిసి, మనీలాండరింగ్ నిరోధక చట్టాలపరిధిలో విచారణచేయాలని ఫిర్యాది కోరిన అభ్యర్థనను పరిశీలించాలని ఆదేశించింది. అబ్రహాం తన ఫిర్యాదులో రామలింగం కన్‌స్ట్రక్షన్ కంపెనీకి బిడిఎ ప్రాజెక్టు మంజూరుచేసినందుకుగాను ఐఎఎస్ అధికారి జిసిప్రకాష్ 12కోట్లు లంచం డిమాండ్‌చేసారని ఈ మొత్తం యెడియూరప్పకోసం అని చెప్పినట్లు పేర్కొన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 5368, 16 మందిమృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5368 కేసులు నమోదయ్యాయి.16మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారినపడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,69,661కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,38,93,590మంది కోలుకోగా 48,014మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,057కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి రేటు 98.70 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.

## ప్రపంచంలో రోజురోజుకూ పెరుగుతున్న

# కరోనా బాధితులు

### 61.15 కోట్లకుపెరిగిన వైరస్ బాధితులు

### 65.07 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, సెప్టెంబరు 7:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 3.31 లక్షలకేసులు వెలుగులోకిరాగా ప్రతి పదిలక్షల జనాభాలో 78,458 మందికి కరోనాసోకి 835 మంది చనిపోతున్నారు. ప్రపంచదేశాల్లో బుధవారం నాటికి మొత్తం 61.15 కోట్లమందికికరోనాసోకి 65.07 లక్షలమంది చనిపోయారు. మరో 41,956 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 58.92 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.58 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 22.27 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.06 లక్షలమంది చనిపోయారు. మరో 9069 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.67 కోట్లకుపైగా నమోదుకాగా మరో 40.59 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు.

ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.48 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.26 లక్షలమంది చనిపోయారు. 9038 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 10.87 కోట్లకుపైగా నమోదుకాగా మరో 44.84 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.54 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.71 లక్షలమంది చనిపోయారు. మరో 12,263 మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 17.79 లక్షలవరకూ ఉన్నాయి. మరో 60.39 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రు ల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.37 కోట్లమందికి పైగా కరోనా బాధితులుంటే వారిలో 13.26 లక్షలమంది చనిపోయారు. మరో 10,424 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.8 కోట్లకుపైగానమోదుకాగా మరో 6.09 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 1.26 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2.57 లక్షలమంది చనిపోయారు.

రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా 4.16 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.22 కోట్లమందికి వైరస్‌సోకి 19,798 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా 1.84 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

## ఉజ్బెకిస్థాన్‌లో షాంఘై సహకార శిఖరాగ్ర సదస్సు

### భేటీ కానున్న చైనా, రష్యా అధినేతలు జిన్‌పింగ్, పుతిన్

**బీజింగ్, సెప్టెంబరు 7:** ఉజ్బెకిస్థాన్‌లో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) శిఖరాగ్ర సదస్సు సందర్భంగా వచ్చే వారం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక భేటీ కానున్నారు. ఈ చర్చల్లో భారత ప్రధాని నరేంద్ర మోడీ కూడా పాల్గొంటారు. దాదాపు పది రోజుల లోపే సమర్‌కండ్‌లో నిర్వహించే ఎస్‌సిఒ నేతలతో సాధారణ సమావేశానికి సన్నద్ధం అవుతున్నామని బీజింగ్‌లోని రష్యా రాయబారి అండ్రీ డినిసోవ్ బుధవారం తెలిపారు. మహమ్మారి కొవిడ్ మొదలైనప్పటి నుంచి తొలిసారిగా పూర్తిస్థాయి శిఖరాగ్ర సమావేశం జరుగుతున్నదని, ఈ సదస్సు ఆసక్తికరంగా ఉంటుందని ఆయన అన్నారు. వివరణాత్మకమైన అజెండాతో ఎస్‌సిఒ నేతలు వివిధ రకాల బృంద సమావేశాలు, ప్లీనరీ సెషన్లు, పూర్తి సమావేశాలు నిర్వహించేందుకు తీవ్రమైన కసరత్తులు చేస్తున్నారని అండ్రీ డెనిసోవ్‌ను వెల్లడించినట్లు రష్యా టాస్ న్యూస్ ఏజెన్సీ వివరించింది. నిజం చెప్పాలంటే చైనా భాగస్వాములతో ఇప్పుడే తాము కలిసిమెలిసి పనిచేయగలగుతున్నామని చైనాలోని రష్యా రాయబారి వివరించారు. బీజింగ్‌లో గత ఫిబ్రవరిలో జరిగిన చర్చల తర్వాత ఇరువురు అగ్రదేశాల అధ్యక్షులు సమావేశం కావడం ఇదే తొలిసారి. తమ రెండు దేశాల బంధం శాశ్వతమైనదని వారు అప్పటి చర్చల సందర్భంగా అన్నారు. మూడేళ్ల తర్వాత చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మొదటిసారి వేరే దేశంలో జరిగే ఎస్‌సిఒ శిఖరాగ్ర సదస్సు హాజరయ్యే నిమిత్తం ఆయన ఈ నెల 14 కజకిస్తాన్‌కు బయలుదేరుతున్నారు.

ఆ మరుసటి రెండు రోజులు (15, 16వ తేదీల్లో) శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటారు. ఇదిలా ఉండగా.. చైనా అధ్యక్షుడి విదేశీ పర్యటనను ఆ దేశ విదేశాంగ మంత్రిత్వ శాఖ బుధవారంనాటికి ధ్రువీకరించలేదు. కాగా, ఎస్‌సిఒ సదస్సుకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ కూడా హాజరు కానున్నారని, అలాగే రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో చర్చలు జరిపే అవకాశం ఉందని విదేశాంగశాఖ వర్గాలు తెలిపాయి.

## బెంగాల్ మంత్రి నివాసాల్లో సిబిఐ సోదాలు



**కోల్‌కతా, సెప్టెంబరు 7:** దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని ఒక పక్క ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్న వేళ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా మరో బెంగాల్ మంత్రి మొలోయ్ ఘటక్ నివాసాల్లో సిబిఐ తనిఖీలు చేపట్టింది. బొగ్గు కుంభకోణం కేసులో ఈ దాడులు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సోదాల నిమిత్తం సిబిఐ భారీ బలగంతో వచ్చింది. కొందరు మహిళా సిబ్బంది కూడా బృందంలో ఉన్నారు. కోల్‌కతాలోని లేక్ గార్డెన్ ప్రాంతం, అసన్‌సోల్‌లోని మంత్రి నివాసాల్లో తనిఖీలు జరిపారు. ఇదే బొగ్గు కుంభకోణం కేసులో మరో నాలుగు ప్రాంతాల్లో సోదాలు జరిగాయి. కాగా మొలోయ్ ఈ కేసులో ఇదివరకే ఇడి విచారణను ఎదుర్కొన్నారు. బొగ్గు కుంభకోణం కేసులు ఆయన పేరు వినిపించినందున మేం వాస్తవాలను గుర్తించాల్సి ఉంది. ఈ కేసులో ఆయన పాత్ర ఉన్నట్లు మా వద్ద ఆధారాలున్నాయి అని సిబిఐ అధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు. ఈ మధ్యకాలంలో ఉపాధ్యాయుల నియామక కుంభకోణంలో బెంగాల్ మాజీ మంత్రి పార్థా ఛటర్జీని ఇడి అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అలాగే పశువుల అక్రమ రవాణా కేసులో తృణమూల్ కాంగ్రెస్ నేత అనుబ్రతా మండల్‌ను సిబిఐ అదుపులోకి తీసుకుంది. ఇటీవల ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీని ఇడి ఎనిమిది గంటలపాటు ప్రశ్నించిన సంగతి తెలిసిందే. విచారణ అనంతరం ఆయన కేంద్రంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

దర్యాప్తు సంస్థలను వినియోగించకుండా బిజెపి అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు రాజకీయాలు చేయడం రాదని మండిపడ్డారు. బొగ్గు కుంభకోణం కేసులో 41 మందిపై సిబిఐ చార్జిషీట్ దాఖలు చేసింది. అయితే అందులో అభిషేక్ పేరు లేకపోవడం గమనార్హం.

# పోలీసుల అదుపులో చర్ల ఎల్‌ఒఎస్ రజిత



చర్ల ఎల్ఒసీ రజిత

- ఈమె మావోయిస్టు అగ్రనేత దామోదర్‌భార్య
- మరో దళ సభ్యురాలితో పాటు నలుగురు ఉన్నట్లు సమాచారం
- దోకుపాడు అటవీ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్న భద్రతా బలగాలు
- పట్టుబడినవారిలో 20 మంది గ్రామస్తులు?
- రజితను తక్షణమే కోర్టులో హాజరుపరచాలి
- ఏదైనా హాని తలపెడితే టిఆర్ఎస్ నాయకులదే బాధ్యత
- తగిన మూల్యం చెల్లించుకోకతప్పదు
- ఆజాద్‌పేరిట పత్రికలకు లేఖ విడుదల

**చర్ల, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** మావోయిస్టు చర్ల ఎల్‌ఒఎస్ కమాండర్ (లోకల్ ఆర్గనైజింగ్ స్క్వాడ్) రజితను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఛత్తీస్‌ఘడ్ అటవీ ప్రాంత గ్రామమైన డోకుపాడు గ్రామంలో అనారోగ్యం కారణంగా ఇబ్బంది పడుతున్న రజిత సమాచారాన్ని ముందుగానే తెలుసుకున్న పోలీసులు గ్రామాన్ని చుట్టుముట్టి ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

మావోయిస్టు అగ్రనేత దామోదర్ (బడే చొక్కారావు) భార్య కాగా మరో దళ సభ్యురాలు దనితో పాటు మరో ముగ్గురు కూడా ఉన్నట్లు తెలుస్తుంది. గ్రామస్తులను సైతం బందీగా తీసుకు వచ్చినట్లు ఆరోపణలు వస్తున్నాయి. సరిహద్దు ప్రాంతంలో ఇటీవల మావోయిస్టు కార్యక్రమాలు ఉధృతం చేశారు. అందులో భాగంగా ఆగస్టు 21న మాజీ మావోయిస్టు జీవన్‌ను కిష్టారంపాడులో అదుపులోకి తీసుకుని మూడు రోజుల అనంతరం ప్రజాకోర్టు నిర్వహించి ఆయన చేసిన తప్పులను గ్రామస్తుల సమక్షంలో ప్రజాకోర్టు నిర్వహించి బేషరతుగా విడుదల చేశారు.

అనంతరం తాజాగా ఆగస్టు 30న కుర్నపల్లి ఉపసర్పంచ్ ఇర్పా రాముడును ఇన్‌ఫార్మర్ నెపంతో హత్యచేశారు. ఘటన ప్రదేశంలో లేఖ సైతం విడుదల చేశారు. మావోయిస్టు పార్టీ చేస్తున్న వరుస సంఘటనలతో అప్రమత్తమైన పోలీసులు వారి చర్యలను ధీటుగా ఎదుర్కొనేందుకు ఉపక్రమించారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ డా.వినీత్ .జీ ఏఎస్పీ రోహిత్‌రాజ్, చర్ల సి.ఐ అశోక్‌లు మావోయిస్టులు ఆదివాసీ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ వారిని నయనోభయనో లొంగదీసుకుని సంఘ విద్రోహ చర్యలకు వాడుకుంటున్నారని, అనంతరం హత్యలకు పాల్పడుతున్నారని పత్రికలకు పలు ప్రకటనలు విడుదల చేయడంతో పాటు మావోయిస్టులే లక్ష్యంగా వారం రోజులుగా అటవీ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు.

ఈ సమయంలో రజిత సమాచారాన్ని ముందుగానే తెలుసుకున్న భద్రతా బలగాలు డోకపాడు అటవీ ప్రాంతంలో ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

**రజితను తక్షణమే కోర్టులో హాజరుపరచాలి : ఆజాద్**

పోలీసుల అదుపులో ఉన్న చర్ల ఎల్‌ఒఎస్ కమాండర్ రజితను తక్షణమే కోర్టులో హాజరుపరచాలని పోలీసుల అదుపులో ఉన్న వారికి ఎలాంటి హానీ తలపెట్టినా అధికార పార్టీ నాయకులు మూల్యం చెల్లించుకోక తప్పదని భద్రాద్రికొత్తగూడెం జిల్లా, అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ పత్రికలకు లేఖ విడుదల చేశారు. బుధవారం తెల్లవారుజామున తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ పోలీసులు మూకుమ్మడిగా డోకుపాడు, కుర్నపల్లి, కూనవాయి గ్రామాలపై దాడి చేసి అనారోగ్యంతో ఉన్న చర్ల ఎల్‌వోఎస్ కమాండర్ రజిత, దళ సభ్యురాలు దనితో పాటు మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

పోలీసుల అదుపులో ఉన్న మావోయిస్టు సభ్యులను తక్షణమే కోర్టులో హాజరుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారిని బూటకపు ఎన్‌కౌంటర్ చేసే ప్రమాదం ఉందని, అరెస్టు చేసిన వారికి ఎలాంటి ప్రాణహానీ తలపెట్టినా ప్రభుత్వం, పోలీసులు పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. పోలీసుల అదుపులో ఉన్న వారికి ఎలాంటి హానీ కలిగినా అధికార పార్టీ నేతలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆజాద్ పేరిట పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. పోలీసులు రజిత అరెస్ట్‌ను ధృవికరించలేదు.

## ఒక పక్క లాక్‌డౌన్, మరోపక్క భూకంపం

# చైనాలో వణికిపోతున్న ప్రజలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** చైనాలోని సిచువాన్ ప్రావిన్స్‌లో సోమవారం వచ్చిన భూకంపం ప్రజలకు ప్రాణాంతకంగా మారింది. ఓ పక్క కఠిన లాక్‌డౌన్ కారణంగా బయటకు వెళ్లలేని పరిస్థితుల్లో భూకంపం వచ్చింది. దీనిలో ఇప్పటి వరకు కనీసం 65 మంది మృతి చెందినట్లు సమాచారం. సిచువాన్ ప్రావిన్స్ రాజధాని చెంగ్డూ నగరంలో భూకంప సమయంలో ప్రాణాలు కాపాడుకోవడానికి ఇళ్ల బయటకు పారిపోతున్న ప్రజలను అధికారులు అడ్డుకొన్నారు. చాలాచోట్ల ఇళ్ల బయటకు వెళ్లే మార్గాలను అధికారులు ముందుగానే మూసివేసి ఉంచడంతో ఇబ్బంది పడ్డారు. దాదాపు 2.1 కోట్ల మంది ప్రజలు ఉన్న ఈ నగరంలో కఠిన లాక్‌డౌన్‌ను అమలు చేస్తున్నారు. ప్రస్తుతం చైనాలో జీరో కొవిడ్ పాలసీని అమలు చేస్తున్నారు. ఒక్కకొవిడ్ కేసు బయటపడినా ఆ ప్రాంతం మొత్తాన్ని మూసి వేస్తున్నారు. అపార్ట్‌మెంట్ భవనాల్లో కొవిడ్ కేసులు బయటపడితే మొత్తం భవనాన్ని సీల్ చేస్తున్నారు. ఇలాంటి సమయంలో భూకంపం రావడంతో ప్రజలు భయంతో భవనంతలుపులవద్దకు వచ్చి పెద్దపెద్దగా కేకలు వేస్తూ కనిపించారు. ఈ ఘటనలపై చెంగ్డూ హెల్త్ కమిషన్ వీఛాట్‌లో స్పందించింది. 'భూకంపాలు, వరదలు, అగ్నిప్రమాదాలు ఇతర విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను రక్షించడానికే ప్రాధాన్యం ఇస్తాము అని పేర్కొంది.

# పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర అలసత్వం

### మోడీ కుటిలత్వం, జగన్ బలహీనత, కేంద్రాన్ని నిగ్గదీయలేని ప్రతిపక్షాలు, పోలవరానికి శాపంగా పరిణమించాయి

**- ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు టి.లక్ష్మీనారాయణ**

**అనంతపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో** దేశ ప్రధాని నరేంద్రమోదీ కుటిలత్వం, ఆంధ్రప్రదేశ్ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బలహీనతతో పాటు కేంద్రాన్ని నిలదీయలేని స్థితిలో ఉన్న ప్రతిపక్షాల అసమర్థత పోలవరంకి శాపంగా మారాయని ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు, నీటి పారుదల నిపుణుడు టి.లక్ష్మీనారాయణ అభిప్రాయ పడ్డారు. ఆయన మంగళవారం ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడారు.. గోదావరి నదీ జలాల వివాదాల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బచావత్ ట్రిబ్యూనల్ 1980లోనే పోలవరం ప్రాజెక్టును 150 అడుగుల ఎత్తుతో నిర్మించుకోవడానికి ఆమోదించి, కేంద్ర జల సంఘానికి కూడా సిఫార్సు చేసింది. 150 అడుగుల ఎత్తుతో పోలవరం నిర్మాణానికి కేంద్ర జల సంఘంతో పాటు పర్యావరణ, అటవీ శాఖలతో సహా అన్ని అనుమతులు 2005-2009 సంవత్సరంల మధ్య కాలంలో మంజూరైనాయి. జాతీయ ప్రాజెక్టుగా నిర్మాణంలో ఉన్నది. ముంపుకు సంబంధించిన పునరావాసం, నష్ట పరిహారం, ఇతర రాష్ట్రాలతో ముడిపడిన ముంపు సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. పోలవరం నిర్మాణానికి అయ్యే వ్యయాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరించాలి. యుద్ధ ప్రాతిపదికపై నిర్మించాలి. 150 అడుగుల ఎత్తుతో పోలవరం నిర్మాణంలో ఉంటే 177 అడుగులకు పెంచేశారన్న అర్థరహితమైన ఆరోపణలను సుప్రీం కోర్టులో ఒడిస్సా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలు వాదనలు వినిపించాయని ప్రసార మాధ్యమాల్లో వార్త లొచ్చాయి. వాటిని తిప్పి కొట్టలేని దౌర్భాగ్య స్థితిలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఉన్నాయంటే ఏమనాలి..?



పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసి, మొదటి దశలో 41.15 మీ. అంటే 135 అడుగుల కాంటూర్ వరకే పునరావాసం పథకాన్ని అమలు చేసి, నీటిని నిల్వ చేసే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం రూ.10,500 కోట్ల ఇమ్మని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించింది. రెండవ దశలో 45.72 మీ. అంటే 150 అడుగుల గరిష్ట ఎత్తులో నీటి నిల్వ చేయడానికి వ్యయ అంచనా మరో రూ.20,000 కోట్లు అవుతుందని నివేదించుకున్నది. 135 అడుగుల ఎత్తులో కుడి, ఎడమ కాలువలకు గ్రావిటీ మీద నీరు సరఫరా కాదు. అందుకే కాబోలు, రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ఎత్తిపోతల పథకాన్ని చేపట్టింది. అంతే, తన కాళ్లు తానే నరుకొన్నట్లు వ్యవహరిస్తోంది. పైపెచ్చు, నిర్మాణంలో ఉన్న డయాఫ్రమ్ వాల్ దెబ్బతిని, ప్రధాన జలాశయం నిర్మాణమే ఆగి పోయింది. డిపిఆర్-2కు మోడీ ప్రభుత్వం మోకాలడ్డి కూర్చున్నది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణమే ప్రస్తుతం సంక్షోభంలోకి నెట్టింది. పోలవరం ప్రాజెక్టు ప్రధాన జలాశయం నిర్మాణమే జరగలేదు. నీటి నిల్వ చేయలేదు. పోలవరం ప్రాజెక్టు వద్ద ఇటీవల సంభవించిన వరదల వల్ల ముంపుకు మా ప్రాంతాలు గురైనాయని పొరుగు రాష్ట్రాలు చేస్తున్న ఆరోపణలను ఎందుకు సమర్థవతంగా తిప్పికొట్టలేక పోతున్నారు..? సుప్రీం కోర్టులో ఒడిస్సా, ఛత్తీస్‌ఘర్ ప్రభుత్వాలు, తెలంగాణకు చెందిన వ్యక్తులు దాఖలు చేసిన వ్యాఖ్యలపై విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున బలమైన వాదనలు వినిపించడంలో వైఫల్యం కనబడుతోంది. కేంద్ర ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోంది.

## సిపిఎస్ విధానం అమలులో సాంకేతిక ఇబ్బందులు

**విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ**

**సచివాలయం సెప్టెంబర్07, ప్రభాతవార్త:** పాత ఫించన్ విధానంతో సాంకేతిక ఇబ్బందులు ఉన్నాయని ఆ కారణంగానే రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ పెన్షన్ స్కీం అమలు చేసి ఉద్యోగులకు మేలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తుందని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. మంగళవారం కేబినెట్ భేటి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ రద్దుపై హామీ ఇచ్చిన మాట వాస్తవమేనని అయితే ఆర్థిక పరమైన ఇబ్బందులు, సాంకేతిక ఇబ్బందులు ఉన్నతాధికారుల బృందం పరిశీలించి జీపీఎస్ సూచించారని తెలిపారు. ఇప్పటివరకు పెన్షన్ స్కీమ్‌లో లేని ఉద్యోగులందరికీ న్యాయం జరిగేలా రూపొందించనట్టు తెలిపారు. దీనిపై ఉద్యోగ సంఘాలు కనీసం చర్చించేందుకు కూడా రాకపోవడం సీపీఎస్‌లోని ఉద్యోగులపై ఏ మాత్రం ప్రేమ లేదనేది అర్థం అవుతుందన్నారు. సీపీఎస్ రద్దు చేసే డిమాండ్‌లో 2004కు ముందు ఉన్న ఉద్యోగస్తులు ఉంటున్నారని ఇది సరైన విధానం కాదన్నారు. సీపీఎస్‌కు నోచుకొని ఉద్యోగులు రాష్ట్రంలో ఎక్కువగా ఉన్నారని వారిందరికి మేలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలకు కొన్ని ఉద్యోగ సంఘాలు అడ్డుపడడం జరుగుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలలో 95 శాతం అమలు చేశామని మరో 5 శాతం మాత్రమే మిగిలిఉన్నాయని వాటిలో సీపీఎస్ ప్రధానమైనదన్నారు. దీనికి సంబంధించి కూడా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నప్పటికి, ఇది కేంద్రంతో ముడిపడి ఉన్న అంశం అయినప్పటికి, వారు సానుకూలంగా లేనందున జీపీఎస్‌పై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని దీనికే కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఉద్యోగ సంఘాల డిమాండ్లు అర్థం లేనివని.. ఉద్యోగుల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చిత్తశుద్ధి ఉన్నారన్న విషయాన్ని ఉద్యోగులు గుర్తుంచుకోవాలన్నారు. ఈ విషయంలో ఎప్పుడో సీపీఎస్ రద్దు సాధ్యం కాదని ఉద్యోగ సంఘాలు ప్రత్యక్షంగా తెలియజేసినప్పటికీ దీనిపైనే పట్టుబట్టి ప్రభుత్వంపై నిందలు మోపడం సరికాదని తెలిపారు.

## దుర్గమ్మకు బంగారు హారం

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైయున్న కనకదుర్గమ్మకు విశాఖపట్నంకు చెందిన సారిపల్లి ఉమాదేవి మరియు కుటుంబ సభ్యులు అలంకరణ నిమిత్తం 51.5 గ్రాముల బరువు గల బంగారు ఫ్యాన్సీ హారమును ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబకు అందచేశారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు గావించి, అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేసి, అమ్మవారి శేషవస్త్రము ప్రసాదములు అందచేశారు.



ఇఒకు బంగారు హారం అందచేస్తున్న దాతలు

**- దుర్గమ్మ హుండీలు లెక్కింపు :** శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మ తల్లి ఆలయంలో మొత్తం 45 హుండీలకు గాను 40హుండీలు లెక్కించగా వచ్చిన ఆదాయాన్ని బుధవారం లెక్కించగా గడచిన 14 రోజులకు గాను రోజుకు రూ.13.25లక్షలు చొప్పున, రూ.1,85, 55,426లు నగదుగాను, 488 గ్రాములు బంగారం రూపకంగాను, 4,215 గ్రాములు వెండిరూపకం గాను, ఆన్‌లైన్ హుండీ ద్వారా రు.75,601లు లభించిందని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.

## డయాఫ్రమ్‌వాల్ దెబ్బతినడంపై నిర్ధారణ వచ్చేంతవరకు పోలవరం డ్యామ్ నిర్మాణం జరగదు:అంబటి రాంబాబు

**విజయవాడ,సెప్టెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట డయాఫ్రమ్‌వాల్ దెబ్బతినడానికి తెలుగుదేశం ప్రభుత్వం అనుసరించిన విధానాలు కారణమని ఏపీ జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు. డయాఫ్రమ్‌వాల్ ఎంతవరకు దెబ్బతినడంపై నిర్ధారణకు వచ్చేంత వరకు పోలవరం ఎర్త్‌కమ్ రాక్ ఫిల్ డ్యామ్ నిర్మాణం జరగదని స్పష్టం చేసారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రాజెక్ట్ నిర్మాణాంశాలకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేసారు. డయాఫ్రమ్‌వాల్ ఏ మేరకు దెబ్బతిన్నది ఇంకా నిర్ధారించలేదన్నారు. ఇందుకు సమయం పడుతుందన్నారు. నేషనల్ హైడ్రో పవర్ కార్పోరేషన్ సంస్థ నిర్ధారణ చేయడానికి సమయం పడుతుందని తలిపిందన్నారు. ఈ నివేదిక వచ్చిన తరువాతే డయాఫ్రమ్‌వాల్ కొత్తది కట్టాలా ?, మరమ్మత్తులు చేయాలా అనేది ఆలోచిస్తామన్నారు. పోలవరంపై ఇతర రాష్ట్రాలు సుప్రీం కోర్టుకు వెళ్ళాయి. దాంతో ఏదో జరిగినట్లు తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారన్నారు. పోలవరం సహా ఏ ఒక్క సాగునీటి ప్రాజెక్ట్ పూర్తి కాకూడదని టీడీపీ కోరుకుందుందన్నారు. పోలవరం నామినేషన్ విధానంలో వర్కులు ఇచ్చి అవినీతికి పాల్పడిందన్నారు. చంద్రబాబు ప్రభుత్వ తప్పిదాల వలనే ప్రాజెక్ట్ నిర్మాణంలో జాప్యం జరుగుతుందన్నారు. డయాఫ్రమ్ విషయంలో చంద్రబాబు చేసిన తప్పిదానికి వేరే దేశంలో అయితే ఉరి తీసేవారన్నారు. కాపర్ డ్యామ్ కట్టకుండా డయాఫ్రమ్‌కు వాల్ కట్టడానికి ఎందుకు అనుమతించారని పీపీఏను, సీడబ్ల్యూసీని. కేంద్రాన్ని అడుగుతామన్నారు. సంగం బ్యారేజ్‌ను తన రెక్కల కష్టమని చంద్రబాబు, తెలుగుదేశం సిగ్గులేకుండా మాట్లాడుతుందన్నారు.

# అంగరంగ వైభవంగా కాణిపాకం రథోత్సవం - పోటెత్తిన భక్తజనం



**కాణిపాకం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారికి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈమేరకు ఉదయం దేవస్దానం వారిచే అర్చకస్వాములు స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలను నిర్వహించి ధూపదీప నైవేద్యాలను సమర్పించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే ఉభయదారులు వరుస ఉభయం తీసుకురాగా సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను మంగళవాయిద్యాల నడుమ ఆలయం నుండి తీసుకువచ్చి రథంపై ప్రతిష్టించి శాస్త్రోక్తంగా స్వామి అమ్మవార్లకు అర్చకస్వాములు ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం మంగళవాయిద్యాలు, అశేషంగా తరలివచ్చిన భక్తజనం గణేష్ నామస్మరణల నడుమ కొంత దూరం లాగి వదిలిపెట్టారు. ఈసందర్భంగా రథంపై భక్తులు బొరుగులు, మిరియాలు, ఉప్పు చల్లి మొక్కులను తీర్చుకున్నారు. తిరిగి మధ్యాహ్నం 3.25 గంటలకు జోరున వర్షం కురుస్తున్నా ఉభయదారులు ఉభయం తీసుకురాగా రథానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా.... పదాతి దళాలు, విచిత్ర వేషదారణలు, కోలాటాలు, చెక్కభజనలు, లంబాడి నృత్యాలు వంటి పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు భక్తుల గణేష్ నామస్మరణలు మిన్నంటుతుండగా స్వామివారు రథంపై కాణిపాకం పురవీదుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. రథోత్సవాన్ని తిలకించడానికి వివిధ ప్రాంతాలనుండి తరలి వచ్చిన అశేష భక్తజనంతో కాణిపాకం పురవీధులన్ని కిక్కిరిశాయి. రథోత్సవం సందర్భంగా ప్రఖ్యాత కళాకారులచే ప్రదర్శించిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చిత్తూరు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి, రూరల్ వెస్ట్ సీఐ శ్రీనివాసులురెడ్డిల ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు, ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఈఈ వెంకట నారాయణ, ఏసీ కస్తూరి, ఏఈఓలు విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హేమమాలిని, హరిమాధవరెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు, రమేష్, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డిలతో పాటు ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.



## విద్యారంగంలో సంస్కరణకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం

**- రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అమ్మఒడి, ఆంగ్లమాధ్యమం అమలు**

**- డినోటిఫైడ్, సంచార, పాక్షిక సంచార జాతీయ అభివృద్ధి సంక్షేమ మండలి సభ్యులు**

**చిత్తూరు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం విద్యారంగంలో పలు సంస్కరణలు తీసుకొని రావడం జరిగిందని డినోటిఫైడ్, సంచార, పాక్షిక సంచార జాతీయ అభివృద్ధి సంక్షేమ మండలి(కేంద్ర సామాజిక, న్యాయ మంత్రిత్వశాఖ) సభ్యులు తుర్క నరసింహ పేర్కొన్నారు. జిల్లా సచివాలయంలో బుధవారం ఆయన నూతన జాతీయ విద్యావిధానం అమలుకు సంబంధించి ఉపా ధ్యాయులు, వైద్య ఆరోగ్యశాఖ, అటవీశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో ఆయన మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా తెలు గు, మాథ్స్, సైన్స్, సోషి యల్ సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులతో పాఠ్యాం శాలలోని అంశాలపై విస్తృతంగా చర్చించి సంబంధిత ఉపాధ్యాయులందరు ఈ అంశాలకు సంబంధించి అవసరమైన సూచనలు, సలహాలు అంద జేయాలన్నారు. విద్యార్థులకు సులభంగా పాఠ్యంశాలు అర్థమయ్యేలా విద్యాబోధన జరు గాలన్నారు. ఇందుకు ఉపాధ్యాయులు విద్యా బోధనకు ముందుగానే సంబంధిత పాఠ్యాంశాలపై పూర్తి సన్నద్ధత కావాల్సిన అవసరం వుందన్నారు. భారత దేశంలో భిన్నత్వంలో ఏకత్వం కలదని దేశ సమగ్రత, సమైక్యతను పెంపొందించేలా విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. అలాగే మన దేశ సంస్కృతి సాంప్రదాయాలు వాటి విశిష్టతలను భావి తరాలకు తెలియజేసేలా పాఠ్యాంశాల్లో గల అంశాలను మరింత వివరంగా విద్యార్థులకు బోధించాలన్నారు. దేశ బాషలందు తెలుగు లెస్సా అన్న నానుడిని దాని విశిష్టతను తెలుగు భాష ఔన్నత్యంను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేయాలన్నారు. విద్యార్థులకు పాఠ్యాం శాలకు సంబంధించి ప్రశ్నించే ధోరణి రావడం ద్వారానే కొత్త అంశాలపై వారికి ఆసక్తి పెరుగుతుందన్నారు. విద్యార్థులకు ఆ అంశాలతో పాటు తెలుసుకొనేలా ఆసక్తి పెంపొందించుకొనేలా వారిని ఉత్సాహ పరుస్తూ ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ హరినారాయణన్, డిఆర్ఓ రాజశేఖర్, చిత్తూరు ఆర్డీఓ డాక్టర్ రేణుక, విద్యాశాఖ ఎడి విజయానంద, డిఎస్పీ శ్రీనివాసమూర్తి, ఎస్సీ కార్పొరేషన్ ఇడి మూర్తి, బిసి కార్పొరేషన్ ఇడి సుబ్ర మణ్యం, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ యశ్వంతపూర్‌ల మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే నర్సాపూర్-యశ్వంతపూర్- నర్సాపూర్‌ల మధ్య ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నర్సాపూర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07153 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 09, 11 తేదీలలో శుక్ర, శని వారాల్లో, నర్సాపూర్ నుంచి మధ్యాహ్నం 3:20 గటలకు బయల్దేరి, పాలకొల్లు 3:40/42, భీమవరం టౌన్ 4:00/02, ఆకివీడు 04:25/27, కైకలూరు 4:45/47, గుడివాడ 5:38/40, విజయవాడ 6:55/7:05, గుంటూరు 7:50/55, నరసరావుపేట రాత్రి 8:40/41, దొనకొండ 9:37/38, మార్కాపురం 10:02/03, గిద్దలూరు 10:50/11:00, నంద్యాల 01:15/20, ద్రోణాచలం 4:45/50, అనంతపురం 6:33/35, ధర్మవరం 7:18/20, పెనుకొండ 08:40/42, యలహంక 10:04/06, యశ్వంతపూర్‌కు శని, సోమవారాల్లో ఉదయం 10:50 గటలకు చేరుకుటుంది. తిరిగు ప్రయా ణంలో యశ్వంతపూర్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07154 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 10, 12 తేదీల్లో శని, సోమవారాల్లో యశ్వం తపూర్ నుంచి మధ్యాహ్నం 3:50, గంటలకు బయల్దేరి, యలహంక 4:06/08, హిందూపురం 05:20/22, పెనుకొండ 05:40/41, ధర్మవరం 6:20/25, అనంతపురం 6:48/59, ద్రోణాచలం రాత్రి 8:55/9:00, నంద్యాల 10:25/30, గిద్దలూరు 11:29/30, మార్కాపురం అర్ధరాత్రి 12:20/21, నరసరావుపేట 12:45/46, గుంటూరు తెల్లవారుజామున 3:35/40, విజయవాడ 4:45/5:00, గుడివాడ 5:48/50, కైకలూరు 6:20/22, ఆకివీడు 6:43/45, భీమవరం టౌన్ 07:05/07, పాలకొల్లు 7:38/39, నర్సాపూర్‌కు ఆది, మంగళవారాల్లో ఉదయం చేరుకుంటుంది.

## రాష్ట్రంలో 22 నుంచి వైఎస్సార్సీ మహిళా చేయూత పథకం

**సమాచార శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ(వేణు)**

**విజయవాడ,సెప్టెంబర్7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన స్త్రీల కోసం ఈ నెల 22 నుంచి వారం రోజుల పాటు వైఎస్సాఆర్ మహిళా చేయూత పథకం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సమాచార శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ(వేణు) తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఆ మేరకు ఏకగ్రీవ నిర్ణయం జరిగినట్లు తెలిపారు. ఈ పథకం కింద ఏటా 45 నుంచి 60 ఏళ్ళలోపు వయస్సున్న ఏపీలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన ఏటా వారి, వారి బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం ఏటా రూ.18,750కోట్లు జమచేస్తోందన్నారు. వీటిని బ్యాంకులు పాత రుణాలకు జమచేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. విశాఖ జిల్లాలో 96,250 ఇళ్ళు, అనకాపల్లిలో 3,750ల ఇళ్ళు నిర్మించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 21,3లక్షల మందికి గృహనిర్మాణ దారులకు ఇళ్ళు మంజూరు చేసే పథకానికి మంత్రి మండలి సమావేశం ఆమోదం తెలిపిందన్నారు. విశ్వవిద్యాలయాలకు సంబంధించిన పలు చట్ట సవరణలను అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న డ్రాఫ్ట్ బిల్లుకు కేబినేట్ ఆమోదం తెలిపిందన్నారు. యూనివర్శిటీల్లో అధ్యాపకుల నియామక ప్రక్రియలో ఎస్ఈటీ కచ్చితంగా పాస్ అవ్వాలని సీఎం జగన్ చేసిన ప్రతిపాదనకు కేబినేట్ ఆమోదం తెలిపిందన్నారు. 8వ తరగతి విద్యారు లకు ఈ ఏడాది నుంచే ట్యాబులు ఇవ్వాలని మంత్రిమండలి నిర్ణయం చేసిందన్నారు. ప్రభుత్వం అన్ని అంశాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తోందన్నారు. మంత్రి మండలి సమావేశంలో నూతన గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటు ద్వారా అనేక వేలమందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు. మంత్రిమండలి సమావేశంలో 57 అజెండా అంశాలపై చర్చించి ఆమోదం తెలపడం జరిగిందన్నారు.



## రాష్ట్రంలో అన్న క్యాంటీన్లపై దాడులు దారుణం

**- పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు**

**- పేదలకు అన్నం పెడితే కొడతారా..**

**- ఒక్క క్యాంటిన్‌పై దాడి చేస్తే వంద తెరుస్తాం!**

**కుప్పం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** రాష్ట్రంలో గతంలో తెలుగుదేశం పార్టీ ప్రారంభించిన అన్న క్యాంటీన్లను మూడేళ్లపాటు వైకాపా ప్రభుత్వం మూసేయడంతో మరలా తెలుగుదేశం పార్టీ శ్రేణులు అన్న క్యాంటీన్లను పలుచోట్ల నిర్వహిస్తుంటే వైకాపా కార్యకర్తలు దాడులు నిర్వహించడం దారుణమని పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు విమర్శించారు. బుధవారం చిత్తూరు జిల్లా కుప్పంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద తాత్కాలిక అన్న క్యాంటీన్ ద్వారా చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూడు, గూడు, గుడ్డ అనేది దివంగత ఎన్టీఆర్ ఆశయమన్నారు. గత ప్రభుత్వ పాలనలో మాజీ సిఎం చంద్రబాబునాయుడు పేదలకు ఒక్కపూటకే 5రూ.లతో కడుపునిండా భోజనాలు పెట్టాలని అన్న క్యాంటీన్లు ప్రారంభించారన్నారు. అయితే వైకాపా ప్రభుత్వం అధికారంలో వచ్చాక సిఎం జగన్‌రెడ్డి అన్న క్యాంటీన్లపై కక్షసాధింపుకు దిగారన్నారు. అన్న క్యాంటీన్లను మరలా కొనసాగిస్తామని మంత్రి బొత్స సత్యనారాయణ అసెంబ్లీలో పేర్కొన్నా మరలా తెరవలేదన్నారు. దీంతో తెలుగుదేశం శ్రేణులు అన్నక్యాంటీన్లను నిర్వహిస్తుంటే దాడులు చేయడం తగదన్నారు. తమిళనాడులో జయలలిత పెట్టిన అమ్మ క్యాంటీన్లను నేటికి కూడా అక్కడి సిఎం స్టాలిన్ కొనసాగిస్తున్నారన్నారు. కుప్పం, నందిగామ, తెనాలి, సత్తెనపల్లిలో అన్న క్యాంటీన్లపై వైకాపా శ్రేణులు దాడులకు పాల్పడ్డాయన్నారు. కుప్పంలో పోలీసుల సమక్షంలోనే తెదేపా నేతలపై వైకాపా గూండాలు దాడులకు దిగి కొట్టారని ఆరోపించారు. దేశం శ్రేణులను కొట్టి దాడులు చేసి ఇప్పుడు కేసులు పెట్టి బెయిల్ రాకుండా చేస్తూ వైకాపా నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. ఒక్క అన్న క్యాంటీన్‌పై దాడి చేస్తే వంద అన్న క్యాంటీన్లు తెరుస్తామని పేర్కొన్నారు. టిడిపి ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ వైకాపా శ్రేణుల దౌర్జన్యాలను ప్రజలు గమనిస్తున్నారని, తమపై ఎన్ని కేసులు పెట్టినా ప్రజలకు భోజనం పెట్టేది ఆపేది లేదన్నారు. ఎమ్మెల్సీ దొరబాబు మాట్లాడుతూ కుప్పంలో 82మంది దేశం శ్రేణులపై కేసులు పెట్టడం శోచనీయమన్నారు. తమవారినే కొట్టి వైకాపా నేతలు కేసులు పెట్టారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపిఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, ఎమ్మెల్సీ దొరబాబు, నేతలు డా॥ వెంకటేష్, ఆర్ముగం, డికెపల్లి మణి, బగ్గిడి వెంకటేష్, సతీష్, హర్ష, వసంతమ్మ, సుగుణమ్మ, నరేష్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# ఇంకొల్లు మండలంలో అప్పుల బాధతో రైతుల ఆత్మహత్యలు

### ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టాలు - ఆందోళనలో రైతు కుటుంబాలు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలంలో రైతుల ఆత్మహత్యలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. అప్పుల బాధతో రైతులు ఏమి చేయక సమాధానం చెప్పుకోలేక రకరకాలుగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దీంతో రైతు కుటుంబాల్లో విషాధం నెలకొనడమే కాకుండా ఆ కుటుంబాలు దిక్కుదారి లేకుండా పోతున్నాయి. గడిచిన ఆరు నెలల్లో ఇంకొల్లు మండలంలో వరుసగా నలుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. తాజాగా ఇంకొల్లు మండలం కొత్తపాలెం గ్రామంలో బాచిన శ్రీనివాసరావు(49) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. సొంతంగా మూడు ఎకరాలు ఉండగా కౌలుకు మరో 15 ఎకరాలకు పైగా తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. గత నాలుగు సంవత్సరాలుగా పంటలలో నష్టాలు రావడంతో రైతులు అనేక విధాలుగా నష్టపోతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, అధిక వర్షాలు, తెగుళ్ళ, ఎర్రనల్లి, పురుగుల ప్రభావంతో పంటలు నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం ఇంకొల్లు మండలంలో తొలుత పత్తి పంటను పీకివేసి ఆ తరువాత మిర్చి పంటను వేశారు. మిర్చి పంటలో అధిక తెగుళ్ళు రావడంతో ఆ పంటను పీకివేసి శనగ పంటను రైతులు అధికంగా సాగు చేశారు. దీంతో మిరపలో గడిచిన మూడేళ్లలో అధికంగా నష్టాలు రావడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలని రైతులు ఆందోళనకు గురై మనస్తాపం చెంది ఇంట్లో కూడా చెప్పకుండా పురుగు మందు తాగడం, లేదా ఉరివేసుకుని ఆత్మహత్యలకు రైతులు పాల్పడుతున్నారు. దీంతో కుటుంబాల్లో విషాధం నెలకొంటుంది. ఇంకొల్లు మండలంలోని కొనికి గ్రామంలో మార్చి నెలలో ఇద్దరు మృతిచెందగా మరో నెలకు ఇంకొల్లు మండలం వంకాయలపాడు గ్రామంలో దంపతులు ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. అయితే మెరుగైన వైద్యం అందడంతో భార్య బ్రతకడం, భర్త చనిపోవడం జరిఇంది. కొత్తపాలెంలో మృతిచెందిన బాచిన శ్రీనివాసరావుకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. సంఘటన స్థలాన్ని ఎస్సై నాయబ్‌రసూల్ పరిశీలించి మృతదేహాంకు పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించినట్లు ఆయన తెలిపారు. తండ్రి నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, మృతుడి యొక్క తండ్రి ఫిర్యాదులో మృతిచెందిన శ్రీనివాసరావుకు సుమారు రూ.40లక్షలకు పైగా అప్పులు ఉన్నట్లు ఆయన తెలియజేశారు. అయితే రైతే రాజు రైతే దేశానికి వెన్నుముక అని చెప్తున్న ప్రభుత్వాలు ఆ రైతు పండించిన పంటకు పూర్తి స్థాయిలో గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు గత ఐదు సంవత్సరాలకు పైగా కోల్డ్ స్టోరేజీలలోనే నిల్వలు ఉంచి గిట్టుబాటు ధర వస్తాయోనని ఆశగా ఎదురు చూస్తున్నారు. ఐదు సంవత్సరాలుగా శనగలు కోల్డ్ స్టోరేజీల్లోనే మగ్గుతున్నాయి. శనగలకు ఆశించిన మేర గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులకు ఒక శాపంగామారింది. పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడంతో రైతులు నిరాశకు గురవుతున్నారు. రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో రైతులు మనస్తాపానికి గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్లు తెరిచి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదే విధంగా ఆ కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ఉంది.

## ప్రిన్సిపాల్ సునీతకు ఘన సత్కారం

**గుంటూరు విద్య, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** గుంటూరు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గర్నేపూడి సునీతను అదే కళాశాల అధ్యాపకులు విద్యార్థులు బుధవారం కళాశాల ప్రాంగణంలో ఘన రీతిలో



సత్కరించారు. టీచర్స్ డే సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేతుల మీదుగా బంగారు పతకాన్ని ప్రశంసాపత్రాన్ని, మెమోంటోను అందుకొని కళాశాల కీర్తి ప్రతిష్టలను రాష్ట్రస్థాయిలో నిలిపిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆయా అధ్యాపకులు పెద్దఎత్తున సన్మాన సత్కారాన్ని గావించారు.. కె. పద్మ, సిహెచ్ పద్మావతి, దాసు, పాండురంగారావు, రమేష్, బి. జానకీ రామారావు, విజయ, జయశీల, ఫణి కామేశ్వరరావు, మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 'ర్యాగింగ్‌తో జీవితాలు చిన్నాభిన్నం'

**గుంటూరు మెడికల్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** ర్యాగింగ్ సమాజానికి పట్టిన జాడ్యం లాంటిదని, ర్యాగింగ్‌తో ఎన్నో జీవితాలు చిన్నాభిన్నమవుతున్నాయని దంత వైద్యమండలి సభ్యులు డాక్టర్ షేక్ మెహబూబ్ పేర్కొన్నారు. బుధవారం కేర్ డెంటల్ కాలేజీ ర్యాగింగ్ వల్ల కలిగే అనార్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా డాక్టర మహబూబ్ మాట్లాడుతూ ఉన్నత విద్యా వ్యవస్థలో ర్యాగింగ్ భూతం కలవరపెడుతోందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ర్యాగింగ్ కారణంగా వందలాది మంది అమాయక విద్యార్థుల ప్రాణాలు బలిగొన్న సంఘటనలు అనేకం



జరిగాయన్నారు. ర్యాగింగ్ మహమ్మారిని సమాజం నుండి పారద్రోలాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలకనుగుణంగా విద్యార్థులు నడుచుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. కళాశాల ఉపాధ్యక్షులు డాక్టర్ మోజాహిద్ అలీ, ప్రిన్సిపాల్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, డైరెక్టర్ మోహిద్దీన్, వివిధ బోధనా విభాగాల అధిపతులు, బోధనా సిబ్బంది, పెద్దఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ చండీ రుద్ర హోమాలు

**గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని ధార్మిక ప్రాంగణంలో గణేష్ ఉత్సవ మండలి నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాల్లో భాగంగా యాగశాలలో బుధవారం ఉదయం భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ అధ్యక్షుడు బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతులు నిర్వహణలో గణపతి, చండి, రుద్ర హోమాలు రుత్విక్కుల వేదమంత్రాల నడుమ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూర్ణాహుతి ఆశీర్వాదం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు తదితర కార్యవర్గం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ మండలి నిర్వాహకులు మాట్లాడుతూ గురువారం ఉదయం పూజల అనంతరం గణేష్ నిమజ్జనం జరుగుతాయని తెలిపారు.

## వరసిద్ధి వినాయకునికి ప్రత్యేక పూజలు

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** పట్టణంలోని 13వ వార్డు శ్రీరంగనాయక స్వామి ఆలయ వీధిలో వరసిద్ధి వినాయకుని మండపాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పలువురు టిడిపి నాయకులు,



కౌన్సిలర్లతో కలిసి బుధవారం సందర్శించి ప్రత్యేక పూజలుచేశారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పారిశ్రామికవేత్త పెనుగొండ సతీష్, 18వ వార్డు కౌన్సిలర్ సంగెపు బుజ్జిబాబు, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ పున్నా ఉపేంద్ర, కాటగాని స్వామిగౌడ్, భారత జగన్మోహనరావు, చౌడం వెంకటేష్‌నాయుడు, గరికపాటి శ్రీకర్‌బాబు, గోసి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## దోస్త్ స్పెషల్ కేటగిరీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ 12కు వాయిదా

### రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో దోస్త్ ద్వారా చేపడుతున్న డిగ్రీ అడ్మిషన్లకు సంబంధించి ఫేజ్-3లో ఈ నెల 9న నిర్వహించనున్న స్పెషల్ కేటగిరీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను వాయిదా వేశారు. అదే రోజు వినాయక నిమజ్జనం ఉన్నందున.. అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి రావడానికి రవాణా సమస్యలు ఉత్పన్నం అవుతాయని భావించిన రాష్ట్ర ఉన్నత విద్యామండలి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను 9కి బదులుగా 12వ తేదీకి మార్చినట్టు దోస్త్-2022 కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి బుధవారం తెలిపారు. ఆ దృష్ట్యా దోస్త్-3వ ఫేజ్‌లో 9న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉన్న పీహెచ్, సీఏపీ, ఎన్‌సీసీ, ఎక్స్‌ట్రా కరికులమ్ యాక్టివిటీస్ అభ్యర్థులు 12న యూనివర్సిటీ హెల్ప్‌లైన్ సెంటర్లలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కావాలని సూచించారు.

# తెలంగాణ విద్యుత్ కేంద్రానికి రుణం ఇవ్వండి

### యాదాద్రి పవర్ ప్రాజెక్టుకు పెండింగ్‌లో రూ.1000 కోట్లు

### చర్చనీయాంశంగా కేంద్ర మంత్రుల వ్యవహారం

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల విషయంలో కేంద్ర మంత్రులు పరస్పర విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు రుణాల మంజూరును నిలిపివేయవద్దని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్‌పాండే మరో కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్‌కె సింగ్‌కు తాజాగా రాసిన లేఖ చర్చ నీయాంశమవుతోంది. తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ (టిఎస్ జెన్‌కో)కు గతంలో మంజూరు చేసిన రుణాలను విడుదల చేయాలని, వాటిని ఆపివేయవద్దని, ఇందువల్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాకు సంబంధించిన పనులు చేస్తున్న కాంట్రాక్టు సంస్థలు ఇబ్బందులు పడుతున్నాయని ఆ లేఖలో పేర్కొన్నారు.

కాగా ప్రధానంగా తెలంగాణలోని యాదాద్రి విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి సంబంధించి గత నెలాఖరు నాటికి 1,000 కోట్ల రూపాయల మేర బకాయిలు కేంద్ర విద్యుత్ ఆర్థిక సంస్థల నుండి తెలంగాణ జెన్‌కోకు రావాల్సి ఉన్నట్లు అంచనా. మణుగూరు వద్ద 1080 మెగావాట్ల సామర్థ్యంతో భద్రాద్రి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం, మరో 4 వేల మెగావాట్లతో నల్లగొండ జిల్లా దామెరచర్ల వద్ద యాదాద్రి, కొత్తగూడెంలో ఇంకో 800 మెగావాట్ల సామర్థ్యంతో 7వ దశ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణాన్ని జెన్‌కో చేపట్టింది. ఈ మూడు కేంద్రాల నిర్మాణం పనుల నిమిత్తం 30 వేల కోట్ల రూపాయలతో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ భెల్‌కు అప్పగించారు. అయితే ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో యాదాద్రి పవర్ ప్రాజెక్టుకు దాదాపు 1,000 కోట్ల రూపాయల మేర నిధులు విడుదల చేయక పెండింగ్‌లో ఉన్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని మంత్రి మహేంద్రనాథ్‌పాండే మరో మంత్రి ఆర్‌కె సింగ్‌కు లేఖ రాశారు. కాగా ఈ లేఖకు కేంద్ర విద్యుత్ శాఖ స్పందిస్తూ రుణం ఎందువల్ల నిలిపివేయబడిందనేదానిపై వివరాలు ఇవ్వాల్సిందిగా తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థకు లేఖ రాసింది. కాగా తెలంగాణలోని భద్రాద్రి, యాదాద్రి విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల పనులకు గాను రూరల్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్ (ఈఆర్‌సీ), పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పిఎఫ్‌సి)లతో రుణాల నిమిత్తం టిఎస్ జెన్‌కో ఒప్పందాలు చేసుకుంది.

అయితే కేంద్రం రుణాలపై ఫిజికల్ రెస్పాన్సిబిలిటీ మేనేజ్‌మెంట్ (ఎఫ్‌ఆర్‌ఎంబి) ఆంక్షలు అమలు చేస్తున్న నేపథ్యంలో రుణాలను విడుదల చేయకుండా ఆయా విద్యుత్ ఫైనాన్స్ సంస్థలు నిలిపివేశాయి. రాష్ట్ర ప్రభుత్వ పూచీకత్తు ఇస్తూ మరల ఒప్పందాన్ని చేసుకుంటేనే మిగిలిన రుణం విడుదల చేస్తామని ఇటీవల విద్యుత్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్ జెన్‌కోకు రాసిన లేఖలో స్పష్టం చేసింది. దీనిపై జెన్‌కో స్పందించక పోవడంతోనే బకాయిలను పెండింగ్‌లో ఉంచినట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

## సభాపతి గౌరవాన్ని తగ్గిస్తున్నది టిఆర్ఎస్ నేతలే

- తాను ఏనాడు స్పీకర్‌ను అవమానించేలా మాట్లాడలేదు
- బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** తాను ఎప్పుడు కూడా స్పీకర్‌ను అవమానించేలా మాట్లాడలేదని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. టిఆర్ఎస్ నేతలే సభాపతి గౌరవాన్ని తగ్గిస్తున్నారన్నారు. 20 సంవత్సరాలలో స్పీకర్‌ను అవమానించిన ఘటనలు లేవన్నారు. మరమనిసి అన్నందుకు తనపై ఇష్టారీతిన విమర్శలు చేస్తున్నారన్నారు. అసెంబ్లీ సమావేశాలు రెండు రోజులే నిర్వహించడమేంటి అంటూ ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై పోరాడేందుకు వెనక్కితగ్గేది లేదని స్పష్టం



చేశారు. బిఏసి సమావేశానికి బిజెపి ఎమ్మెల్యేలను ఆహ్వానించడకపోవడంపై ఈటల అభ్యంతరం వ్యక్తం చేశారు. చావుకు సిద్ధపడతానే తప్ప రాజీ పడేది లేదన్నారు. దమ్ముంటే సిఎంను తన ముఖాన్ని చూడమనండి అన్నారు. ఇప్పటికి ఛాలెంజ్ చేస్తున్న ఎక్కడి నుంచి పోటీ చేయమంటారో చెప్పాలంటూ సవాల్ విసిరారు. స్పీకర్ సభకు అధిపతి అని, అందరి హక్కులు కాపాడాలన్నారు. స్పీకర్ తనకు తండ్రిలాంటివారని పేర్కొన్నారు. హుందగా బతికిన వ్యక్తి స్పీకర్ అని అటువంటి వ్యక్తి అగౌరపరిచింది తాను కాదన్నారు. ప్రజా సమస్యలు మీద 20 సంవత్సరాలుగా ఏవిధంగా ప్రస్తావించానో అదేవిధంగా ప్రస్తావించానన్నారు. ప్రతిపక్షాలకు కాళేశ్వరంనప్రాజెక్టు పర్యటనకు ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

పార్టీలకు అతీతంగా సభ్యులకు అవకాశం కల్పించడం శాసనసభ స్పీకర్ పని అన్నారు. శాసనసభ అనేది ప్రజల సమస్యలు చర్చించి నిర్ణయాలు తీసుకునే గొప్ప వేదిక అన్నారు. పోలీసు పహారాల మధ్య అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తూ వస్తున్నారన్నారు. ఇనుపకంచెల మధ్య ప్రగతిభవన్‌లో ఉంటున్నా రన్నారు. మంత్రులకు వాళ్ల శాఖలపై అధికారాలు లేవన్నారు. నలుగురు సిఎం దగ్గర పనిచేశానన్నారు. ఎప్పుడు ఇలా వాళ్లు వ్యవహరించలేదన్నారు. స్పీకర్ ఇటువంటి చర్యలకు పాల్పడలేదన్నారు. స్పీకర్ తనకు తండ్రి లాంటి వారని, టిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం ఒక్కటేనన్నారు.

## రాహుల్‌గాంధీకి పదవులపై ఆశ లేదు

## దేశం కోసం పాటుపడుతున్న వ్యక్తి

### పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర కన్యాకుమారి నుంచి ప్రారంభం అయిందని, అయితే రాహుల్‌గాంధీకి పదవుల మీద ఆశ లేదని, దేశం కోసం పాటు పడుతున్న వ్యక్తి అని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సెప్టెం బరు 7 ప్రతిష్టాత్మకం దినం అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభమైన దినోత్సవం అన్నారు. భారత్ జోడో యాత్ర దేశాన్ని ఒక్కటిగా అఖండంగా ఉంచడానికి పోరాడుతున్నారన్నారు. కులాలు, మతాల పేరుతో రాజకీయాలు చేస్తున్న పార్టీలకు గుణపాఠం చెప్పాలన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు విభిన్న తత్వాలు ఉన్న భారతదేశ ఒక్కటే అని చెప్పే ఉద్దేశంతో 3500 కిలోమీటర్లు నడిచే సాహసోపేతమైన యాత్ర అన్నారు. తెలంగాణలో మక్తల్ నుంచి జుక్కల్ వరకు 13 రోజులుపాటు వివిధ ప్రాంతాల్లో కొనసాగు తుందన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత కూడా జిల్లాలు, ప్రాంతాల వారీగా విడగొట్టి ప్రయత్నం జరుగుతుందన్నారు. అన్ని విధాల అభివృద్ధి చేయాలని సాగే యాత్ర అన్నారు. రాహుల్‌గాంధీ ఈ రోజు రాజీవ్‌గాంధీ మరణించిన చోట నివాళులు అర్పించి మొదలవు తుందన్నారు. ప్రజలు ఈ యాత్రను మనస్ఫూర్తిగా ఆదరించాలని కోరుకుం టున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా రాహుల్ గాంధీ లౌకికతత్వాన్ని కోరుకునే నాయకులు, ప్రజలు కాంగ్రెస్ పార్టీతో కలిసి రావాలన్నారు. పొంగులేటి సుధాకర్‌రెడ్డి పరిపూర్ణమైన కాంగ్రెస్ వాదిగా కొనసాగుతారన్నారు. భారత్ జోడో యాత్రను కాంగ్రెస్ జోడో అనడం సరైంది కాదని, ఆయన ఎన్ఎస్‌యుఐ నుంచి వచ్చిన నాయకుడు అన్నారు.



## సిఎల్‌పి నేత భట్టి విక్రమార్కతో గద్దర్ భేటీ

### నూతన పార్లమెంటు భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** నూతన పార్లమెంటు భవనానికి రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్ అంబేద్కర్ పేరు పెట్టేందుకు ఒత్తిడి తీసుకుని రావాలని కోరుతూ ప్రజాయుద్ధ నౌక గద్దర్ సిఎల్‌పి నేత భట్టి విక్రమార్కను కోరారు. బుధవారం సిఎల్‌పి కార్యాలయంలో భట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రం అందించారు. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చి, అసెంబ్లీలో తీర్మనం జరిగే విధంగా ఒత్తిడి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్‌రావు, మహేష్‌రాజ్, దయానంద్, పవన్‌కుమార్, హనుమంతరావులు ఉన్నారు.

**నూతన పార్లమెంటు భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి: మల్లు రవి**

కేంద్ర ప్రభుత్వం దేశ రాజధానిలో నూతనంగా నిర్మించిన పార్లమెంటు భవనానికి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరు పెట్టాలని పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. ఈ విషయంలో కేంద్రం సానుకూలంగా స్పందించాలన్నారు. త్వరలో నిర్వహించనున్న కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాల అర్హత పరీక్షల్లో బిసి, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రిజర్వేషన్ల ప్రకారం మార్కులను నిర్ణయించాలని ఆయన అన్నారు.

## గ్యాస్ సిలిండర్, యూరియా బస్తాలపై ప్రధానమంత్రి మోడీ ఫొటోలు పెడతాం

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**నిజామాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్లు, యూరి యా బస్తాలపై ప్రధానమంత్రి మోడీ ఫొటోలను పెడతామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. రేషన్‌షాపుల్లో మోడీ ఫొటోలు ఎందుకు పెట్టడం లేదని కేంద్రం మంత్రి నిర్మలాసీతారామన్ ప్రశ్నించడాన్ని కవిత తప్పు పట్టారు. కేవలం తెలం గాణలో పంచాయితీలు పెట్టడానికి, టిఆర్ఎస్‌ను ఆగం పట్టించేందుకు కేంద్ర మంత్రులు ఇక్కడకు వస్తున్నారని ఆమె అన్నారు. నిజామాబాద్‌లో బుధవారం ఆసరా పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో కవిత పాల్గొన్నారు. 57 సంవత్సరాలు దాటిన వారికి పింఛన్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయంతో నిజామాబాద్ పట్టణంలో 9వేల మందికి, జిల్లాలో 50 వేల మందికి అదనంగా పింఛన్లు అందుతున్నాయని అన్నారు. దేశంలో మరెక్కడా ఇంత భారీ మొత్తం లో పింఛన్లు అమలుచేయడం లేదని ఆమె అన్నారు. నిజామాబాద్ పట్టణంలో 60 వేల గృహాలు ఉంటే 40 వేల మందికి పింఛన్లు ఇస్తున్నామని ఆమె అన్నారు. నిరుపేదలకు, వృద్ధులకు, బీడీ కార్మికులకు, మానసిక పరిస్థితి సరిగ్గా లేని వారికి కూడా పింఛన్లు ఇస్తున్నట్లు ఆమె వివరించారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత వెయ్యి రూపాయల పింఛన్ ఇవ్వడం మొదలు పెట్టామని ఆమె అన్నారు. నిరుపేదలకు పింఛన్ ఇస్తేనే వాళ్ల ఆశీర్వాదంతో తెలంగాణ బంగారు తెలంగాణ అవుతుందని, సంపద సృష్టించే తెలంగాణ అవుతుందని ఆమె అన్నారు. అంతేకాదు ప్రతి ఇంట్లో ఒక్కరికి కాదు ఇద్దరికి పింఛన్ ఇచ్చే స్థాయికి తెలంగాణ సంపద పెరగాలని కోరుకుంటున్నట్లు ఆమె చెప్పారు. ఒకవైపు తెలంగాణ రాష్ట్రం సంక్షేమ పథకాల అమలులో దేశంలో అగ్రస్థానంలో ఉండగా మరోవైపు పేదలకు ఇస్తున్న ఉచితాలను ఆపాలంటూ కేంద్రంలోని బిజెపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కవిత విచారం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ బ్యాంకులకు డబ్బులు ఎగ్గొట్టి పోయిన వాళ్ల మిత్రులకు పది లక్షల కోట్లు పంచుతున్నాడని, నిరుపేదలకు మాత్రం ఉచితాలు ఇవ్వవద్దని చెబుతున్నారని ఆరోపించారు. పేదలకు రేషన్, పింఛన్, షాదీముబారక్, స్కాలర్‌షిప్ వంటివి ఇస్తునామని ఆమె అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో కరోనా వచ్చినా పింఛన్ ఇవ్వడం ఆపలేదని అన్నారు. రేషన్, కరెంట్, వ్యవసాయం ఏదీ ఆపలేదని ఆమె అన్నారు. అనంతరం పింఛన్ లబ్దిదారులతో కలిసి ఎమ్మెల్సీ కవిత సంహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాజేశ్వర్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా, మేయర్ నీతూకిరణ్, నుడా చైర్మన్ ప్రభాకర్, ప్రభుత్వ అధికారులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

## భార్యాభర్తలను విడదీస్తున్న ప్రభుత్వం

- 13 జిల్లాల్లో స్పౌజ్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి
- స్టేట్ స్పౌజ్ ఫోరమ్ నాయకుల డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భార్యాభర్తలుగా ఉన్న ఉపాధ్యాయులను ప్రభుత్వం జిఒ 317 పేరుతో విడదీసిందని తెలంగాణ స్టేట్ స్పౌజ్ ఫోరమ్ ఆందోళన వ్యక్తం చేసింది. వెంటనే రాష్ట్రంలోని 13 జిల్లాల్లోని స్పౌజ్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ స్పౌజ్ ఫోరమ్ నాయకులు డిమాండ్ చేశారు. జిఒ 317 కారణంగా భర్త ఒక జిల్లాలో.. భార్య ఒక జిల్లాలో విధులను నిర్వహించాల్సి వస్తోందని.. గత 8 నెలలుగా నరక యాతన అనుభవిస్తున్నామని ఫోరమ్ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించి తమ పిల్లలకు దూరం కాకుండా చూడాల న్నారు. స్పౌజ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్పౌజ్ బాధితులు ఉపాధ్యాయ దినోత్సవం రోజున పాఠశాల విద్య డైరెక్టర్ కార్యాలయం ముందు మౌన దీక్షను చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేద న్నారు. జనవరిలో ఉపాధ్యాయుల జిల్లాల కేటాయింపు ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని.. ఈ ప్రక్రియకన్నా ముందే మెమో 1655 ప్రకారం దంపతులకు వారు కోరుకున్న జిల్లాలు కేటా యించాల్సి ఉంది.. కానీ అలా జరగలేదన్నారు. సీనియారిటీని పరిగణనలోకి తీసుకొని దంపతులను వేర్వేరు జిల్లాలకు కేటాయించారని చెప్పారు. అప్పీల్ చేసుకోమని.. ఒకే జిల్లాకు కేటాయిస్తామని అధికారులు చెప్పారని.. కానీ అప్పీల్ చేసుకున్నాక 19 జిల్లాల్లో స్పౌజ్ బదలీలు చేపట్టారని.. 13 జిల్లాల్లో స్పౌజ్ బదలీలను బ్లాక్‌లిస్టులో పెట్టారని.. ఎందుకు బ్లాక్ లిస్టులో చేర్చారో చెప్పడంలేదని స్పౌజ్ బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం 1900 మంది తీవ్రమానసిక ఆందోళనలో ఉన్నారని తెలిపారు.

## ఎన్‌డిఎ ఎనిమిదేళ్లలో ఒక్క వాగ్దానం పూర్తిచేయలేదు

### కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** కేంద్రంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ ఒక్క దానిని పూర్తి చేయలేదని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మండి పడ్డారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లా డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌డిఏ ఎనిమిది సంవత్స రాలలో ఏ వాగ్దానం పూర్తిచేసిందని ప్రశ్నించారు. పబ్లిక్ సెక్టార్ సంస్థలను అదానీ, అంబానీలకు అప్పగిస్తున్నారన్నారు. సిబిఐ, ఈడి దాడులతో ప్రతి పక్షాలను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడోతో ప్రజలను ఐక్యం చేయడానికి బయలుదేరారని అన్నారు. రాహుల్‌గాంధీ తండ్రి రాజీవ్‌గాంధీ హిందూ-ముస్లిం ఐక్యత కోసం సద్భావన యాత్ర చేశారన్నారు. బిజెపి నేతలు అమిత్ షా, నడ్డా, బండి అందరూ కెసిఆర్ అవినీతి అంటారే తప్ప ఒక్క కేసు ఉండదన్నారు. తెలంగాలో భారత్ జోడో యాత్రను ఘనంగా స్వాగతించాలన్నారు.

# దక్షిణ తెలంగాణపై సిఎం కెసిఆర్ తీవ్రవివక్ష



నాగర్‌కర్నూల్ బహిరంగ సభలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

- నల్లమట్టి దోపిడీతో కోట్లు గడించిన ఎమ్మెల్యే జనార్దన్‌రెడ్డి
- వైఎస్సార్ ప్రవేశపెట్టిన ప్రతి పథకం ఓ అద్భుతం
- నాగర్‌కర్నూల్ బహిరంగసభలో షర్మిల

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** మరణంలేని మహానేత వైఎస్సార్ అని ఆయన ఏ పథకం ప్రారంభించినా అది అద్భుతమేనని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు షర్మిల అన్నారు. కెసిఆర్ దక్షిణ తెలంగాణ పట్ల తీవ్రవివక్ష చూపుతున్నారని, ఇక నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి దోపిడీకి కేరాఫ్‌గా మారి నల్లమట్టి జనార్దన్‌రెడ్డిగా మారారని దుయ్యబట్టారు. వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నిర్వహిస్తున్న ప్రజా ప్రస్థానయాత్ర సందర్భంగా బుధవారం నాగర్‌కర్నూల్ బస్టాండ్ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో ఆమె మాట్లాడుతూ కెసిఆర్‌తోపాటు స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డిపై తీవ్రంగా ధ్వజమెత్తారు. తెలంగాణాలో కెసిఆర్ వైఫల్యాలతో ప్రజలుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ప్రశ్నించే ప్రతిపక్షమే లేకుండా పోయిందన్నారు. కెసిఆర్ అన్ని వర్గాలను మోసం చేశాడని విమర్శించారు. ఇక స్థానిక రాజకీయాలపై మాట్లాడుతూ నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మెడికల్ కళాశాలపేరిట దళితుల భూములను లాక్కుని వారిని రోడ్డుపై వేశారని వారికి సరైన పరిహారం ఇవ్వకుండా కుటుంభాలను మోసి చేశాడని ఆరోపిం చారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేకు దళితులు మనుషుల్లా కనిపించడంలేదని అన్నారు. మెడికల్ కళాశాల భూనిర్వాసిత దళితులు పోరాటం చేస్తే వారికి అండగా తెలంగాణా వైఎస్సార్ పార్టీ ఉంటుందని హామీ ఇచ్చారు. మీ ఎమ్మెల్యే ఎవరని ప్రజలను ప్రశ్నించిన ఆమెకు మర్రిజనార్ధన్‌రెడ్డి అంటూ ప్రజలనుండి సమాధానం వచ్చింది. ప్రతిగా షర్మిల స్పందిస్తూ ఆయన పేరు మర్రి జనార్ధన్ రెడ్డికాదు నల్లమట్టి జనార్దన్‌రెడ్డి అన్నారు. పాలమూరు రంగా రెడ్డికి నల్లమట్టి సరఫరా చేసి కోట్లు గడించారని, నాగర్‌కర్నూల్ ట్యాంక్‌బండ్ కేసరి సముద్రం పనుల్లోకూడా నల్లమట్టి జనార్దన్‌రెడ్డి చేతివాటం చూపా రన్నారు. మార్కెట్‌యార్డ్ తరలింపులో డబ్బులు దండుకున్నారని, అవినీతికి కేరాఫ్‌గా నల్లమట్టి జనార్దన్‌రెడ్డి మారారన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకుని ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. కెసిఆర్ 55ఏండ్లవారికి పించన్లు ఇవ్వాలంటే నల్లమట్టి జనార్ధన్‌రెడ్డి మాత్రం తన అనుచరులకు నలభై ఏండ్లకే పించన్లు ఇప్పించుకున్న ఘనుడ న్నారు. ఈ విషయం బయటపడేసరికి ఆయనకు ముఖం ఎక్కడ పెట్టుకోవాలో తెలియడం లేదన్నారు. ఇలాంటి అవినీతిపరులు మనకు ఎమ్మెల్యేలుగా అవసరమా అంటూ ప్రశ్నించారు. దొంగ చేతికి తాళాలు ఇచ్చినట్లు టిఆర్ఎస్‌కు అధికారం ఇస్తే రాష్ట్రంలో కెసిఆర్ నాగర్‌కర్నూల్‌లో నల్లమట్టి జనార్దన్‌రెడ్డి ప్రజల సొత్తు దోచుకుంటున్నారని దుయ్యబట్టారు.

### నర్సాపూర్-యశ్వంత్‌పూర్-నర్సాపూర్ మధ్య

## నాలుగు ప్రత్యేక రైళ్లు: ద.మ.రైల్వే

**హైదరాబాద్ సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** నర్సాపూర్-యశ్వంత్‌పూర్-నర్సాపూర్‌ల మధ్యన నాలుగు ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే బుధవారం నాడొక ప్రకటనలో పేర్కొంది. ఈ నెల 9న నర్సాపూర్ - యశ్వంత్‌పూర్ మధ్యన ట్రైన్ నెంబర్ 07153 మధ్యాహ్నం 3.20కి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 10.50కి చేరుకోనుంది. అలాగే తిరుగు ప్రయాణంగా యశ్వంత్‌పూర్ నుండి మధ్యాహ్నం 3.50కి బయలుదేరి నర్సాపూర్‌కు ఆమారునాడు ఉదయం 8.30 గంటలకు చేరుకుంటుందని దమ రైల్వే వెల్లడించింది. ఈ ప్రత్యేక రైళ్లు వివిధ స్టేషన్లలో ఆగనుంది. ముఖ్యంగా పాలకొల్లు, భీమవరం టౌన్, ఆకివీడు, కౌకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, నర్సరావుపేట, దొనకొండ, మార్కాపూర్ రోడ్, నంద్యాల, డోన్, అనంతపురం, ధర్మవరం పెనుకొండ, హిందూపూర్, ఎలకొండ స్టేషన్లలో ఆగనుందని తెలిపింది. ముఖ్యంగా ఈ ట్రైన్‌లలో స్లీపర్ క్లాస్‌తో పాటు 2 ఏసి, 3 ఏసి, జనరల్, సెకెండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయని వెల్లడించింది.

## 'దేశద్రోహి' అర్షదీప్‌సింగ్ ఫ్యాన్స్‌ఘోష

**దుబాయి:** భారత పేసర్ అర్షదీప్‌సింగ్‌ని ఒక అభిమాని దేశద్రోహి అంటూ దూషించాడు. భారత్ శ్రీలంకలమధ్య జరిగిన మ్యాచ్‌లో చివరి ఓవర్ బౌలింగ్‌చేసిన అర్షదీప్ ఔఐదో బంతికి శ్రీలంక కెప్టెన్ దసున షనకను రనౌట్‌చేసే అవకాశం చేజార్చాడని ఈ దూషణపర్వం సాగించాడు. పిచ్ మధ్యలో నుంచి బంతిని వికెట్లపైకి విసరడంతో అర్షదీప్ విఫలం కాగా లంకకి అదనంగా మరో పరు



గుకూడా వచ్చింది. దాంతో ఒక బంతి మిగిలి ఉండగానే శ్రీలంక గెలిచింది. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లోను అర్షదీప్ చివరిలో ఒక తప్పుచేసాడు. పవర్‌హిట్టర్ ఆసిఫ్ ఆలీ ఇచ్చిన సులువైన క్యాచ్‌ని నేలపాలుచేసాడు. దాంతో లైఫ్‌తర్వాత ఆసిఫ్ ఒకఫోర్, సిక్స్ బాది పాక్‌ని గెలిపించాడు. అర్షదీప్‌సింగ్‌పై వివాదాస్పద రాతలు హోరెత్తాయి. పేరు మార్చడమే కాకుండా ఖలిస్థాన్ ఉద్యమంతో ఆతడికిముడిపెట్టారు. అయితే 15 నిమిషాల్లోనే ఆసమాచారాన్ని ఆ సంస్థ తొలగించింది. అర్షదీప్ ఎంతో బాధపడ్డాడు. శ్రీలంకతో మ్యాచ్‌ముగిసిన తర్వాత స్టేడియం నుంచి హోటల్‌కి వెళ్లేందుకు బస్‌లోకి వెళుతుండగా ఆతడిని దేశద్రోహి అంటూ ఓ అభిమాని దూషించాడు. దాంతో అర్షదీప్‌సింగ్ కోపంగా ఆతనివైపుచూసి బస్‌లోపలికి వెళ్లిపోయాడు. అకక్కడే ఉన్న ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధికారి ఆ అభిమానికి బుద్ధిచెప్పే ప్రయత్నం చేస్తున్న విడియో ఇపుడు నెట్టింట వైరల్ అయింది.



# భారత్‌కు కలిసిరాని సూపర్‌ఫోర్‌లు

### 19వ ఓవర్‌లో టీమిండియాకు తప్పని ఒత్తిడి

### అయినా ఇప్పటికీ ఫైనల్స్ ఛాన్స్

**దుబాయి:** ఆసియాకప్‌లో భారత్ టీమ్ లెక్కలు తప్పాయి. సూపర్‌ఫోర్‌లో మ్యాచ్‌లు కలిసిరాలేదు. తొలిమ్యాచ్‌పాకిస్తాన్ చేతిలోను రెండోమ్యాచ్ శ్రీలంకచేతిలోను ఓటమి చవిచూసిన భారత్ దాదాపు ఫైనల్స్ ఛాన్స్ మిస్సయ్యేలా చేసుకుంది. అయినా కూడా ఫైనల్‌కు చేరే అవకాశం లేక పోలేదన్న అంచనాలతో ఉంది. గ్రూప్‌దశలో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోను నెగ్గిన టీమిండియా దర్జాగా సూపర్4కు చేరింది. అయితే సూపర్‌ఫోర్‌లో మాత్రం భారత్‌కు ఏదీ కలిసిరావడంలేదు. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోను ఊడింది. తొలిపోరులో పాకిస్థాన్‌చేతిలో ఖంగుతింటే తాజాగా శ్రీలంకచేతిలోనూ ఓడిపోయింది. శ్రీలంకతోమంగళవారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో భారత్ ఆరువికెట్లతేడాతో ఓటమి పాలయింది. భారత్ 173 పరుగులుచేస్తే శ్రీలంక మరో బంతి మిగిలిఉండగానే 174 పరుగులుచేసిగెలిచింది. భారత్ పాయింట్లపట్టికలో మూడోస్థానంలో ఉంది. నాలుగు పాయింట్లతో అగ్రస్థానంలో ఉంటే పాకిస్థాన్ రెండుపాయింట్లతోరెండో స్థానంలో ఉంది. ఆఫ్ఘనిస్తాన్ నాలుగోస్థానంలో ఉంది. శ్రీలంకచేతిలో ఓడినా ఆసియకప్ ఫైనల్ రేసునుంచి భారత్ ఇంకా తప్పుకోలేదు. కలిసివస్తే భారత్ ఫైనల్‌చేరే ఛాన్స్‌కూడా ఉంది. ఆటతీరుపైనే కాకుండా ఇతర గెలుపు ఓటములపై కూడా ఆధారపడి ఉంది. సూపర్‌ఫోర్‌లో మరో మూడు మ్యాచ్‌లున్నాయి. బుధవారం పాకిస్థాన్ ఆఫ్ఘనిస్తాన్‌లు తలపడిన తర్వాత ఎనిమిదిన భారత్ వర్సెస్ ఆఫ్ఘనిస్తాన్, తొమ్మిదిన పాకిస్థాన్ వర్సెస్ శ్రీలంక జట్లు తలపడతాయి. ఈ క్రమంలో భారత్ ఫైనల్‌చేరాలంటే ముందు పాకిస్థాన్‌పై ఆఫ్ఘన్ భారీ విజయంతో గెలవాలి. ఆ తర్వాత ఆఫ్ఘన్‌పై భారత్ భారీ తేడాతో గెలవాల్సి ఉంటుంది. ఇక తొమ్మిదోతేదీ జరిగే చివరి సూపర్‌ఫోర్ మ్యాచ్‌లో పాక్‌పై శ్రీలంక గెలవాల్సి ఉంటుంది. అలా జరిగితే అప్పుడు శ్రీలంక మూడు మ్యాచ్‌ల్లోనూ నెగ్గి ఆరుపాయింట్లతో ఫైనల్‌చేరుతుంది. ఇకభారత్, పాక్, ఆఫ్ఘన్ జట్లు చెరో విజయంతో రెండుపాయింట్లతో సమంఅవుతాయి. అప్పుడు భారత్ నెట్‌రన్‌రేట్ ఆఫ్ఘన్, పాకిస్థాన్‌కంటే కూడా మెరుగ్గా ఉంటుంది. దాంతో ఫైనల్‌కు చేరే అవకాశం ఉంటుందని క్రికెట్‌పండితుల విశ్లేషణగా ఉంది.

## పంత్‌ను పక్కనపెట్టి పాండ్యాకు ప్రమోషన్

### రోహిత్ వైఖరిపై నొచ్చుకున్న పంత్



**దుబాయి:** శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడా తో భారత్ ఓటమి పాలయిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ ఓటమికి గల కారణాలను క్రికెట్‌ఫ్యాన్స్ విశ్లేషణలు జోరందుకున్నాయి. శ్రీలంకతో టీమిండియా మ్యాచ్‌లో ఐదో స్థానంలో రిషబ్‌పంత్ బ్యాటింగ్‌కు సిద్ధం అయినా ఆతడిని కెప్టెన్ రోహిత్‌శర్మ పక్కనపెట్టాడు. దుబాయ్ వేదికగాజరిగిన ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన భారత జట్టు 110 పరుగులవద్ద రోహిత్‌శర్మరూపంలో మూడో వికెట్‌నష్టపోయింది. దాంతో రిషబ్‌పంత్ ఐదో స్థానంలో బ్యాటింగ్‌కి వస్తాడని అందరూ భావించారు. అప్పటికే రిషబ్‌పంత్ ప్యాడ్స్‌కట్టుకుని గ్లోవ్స్ ముందు పెట్టుకుని రెడీగా ఉన్నాడు. కానీ రోహిత్ ఔటయిన తర్వాత సడెన్‌గా హార్ధిక్ పాండ్యాకు బ్యాటింగ్ ఇచ్చాడు. దాంతో రిషబ్‌పంత్ నొచ్చుకుంటూ కనిపిస్తున్న విడియో బైటకు వచ్చింది. పెవిలియన్‌కి వస్తున్న రోహిత్‌శర్మ హార్ధిక్ పాండ్యవైపు వేలుచూపిస్తూ నువ్వే బ్యాటింగ్‌కివెళ్లు అనేలా సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. విడియోలో మాత్రం హార్ధిక్ పాండ్య నేను బ్యాటింగ్‌కి రావాలా ఓకే అన్నట్లు సిగ్నల్ ఇస్తూ కనిపించాడు. దాంతో ఆతనిపక్కనే ఉన్న రిషబ్‌పంత్ రియాక్షన్స్‌పై నెటిజన్లు ఫన్నీకామెంట్లు హోరెత్తించారు. మ్యాచ్‌లో పాండ్యా 13 బంతుల్లో ఒకసిక్స్‌తో 17 పరుగులచేసినా రిషబ్‌పంత్‌కూడా 13 బంతుల్లో 17 పరుగులేచేసి ఔట్ అయ్యాడు. కానీ పంత్ ఇన్నింగ్స్‌లో మూడు బౌండరీలున్నాయి. రిషబ్‌పంత్ నెంబర్‌ఫైవ్‌లోను, పాండ్యానెంబర్‌సిక్స్‌లో బ్యాటింగ్‌చేస్తారు. కానీశ్రీలంకతోజరిగిన మ్యాచ్‌లో హార్ధిక్‌కి బ్యాటింగ్ ఆర్డర్‌లో రోహిత్‌ప్రమోషన్ ఇచ్చాడు. ఈ మ్యాచ్‌లో భారత్ జట్టు చివరికి ఆరువికెట్ల తేడాతో ఓటమి చవిచూసింది.

## టేబుల్ టెన్నిస్‌లో భారత డబుల్స్‌కు 'స్వర్ణం'



**న్యూఢిల్లీ:** ఆసియా జూనియర్ క్యాడెట్ టేబుల్‌టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు తొలిపసారి స్వర్ణపతకం లభించింది. లావోస్‌లో మంగళవారం జరిగిన ఈ టోర్నీలో జూనియర్ మిక్స్‌డ్ డబుల్స్‌లో పాయస్‌జైన్; యశస్విని జోడీ విజేతగా నిలిచింది. ఫైనల్‌లో పాయస్ యశస్విని ద్వయం 11:9, 11:1, 10:12,7:11, 11:8తో హాన్‌జిన్‌యువాన్,కిన్‌యుజువాన్ (చైనా) జోడీపై విజయం సాధించింది. అండర్19 బాలుర డబుల్స్‌లో అండర్19 బాలికల సింగిల్స్‌లో అండర్19 బాలుర టీమ్ ఈవెంట్‌లోభారత్‌కు కాంస్యపతకాలు లభించాయి.

## అర్ష్‌దీప్‌కు రోహిత్ ప్రశంసలు

### సోషల్‌మీడియా ట్రోలింగ్స్‌పై ఫైర్!



**దుబాయి:** భారత్ శ్రీలంక మ్యాచ్‌ల్లో చివరి ఓవర్లలో అద్భుతంగా బౌలింగ్‌చేస్తున్న అర్షదీప్‌ను టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ ప్రశంసిస్తూనే సోషల్‌మీడియా ట్రోలింగ్‌ను జట్టుసభ్యులు ఎవ్వరూ కూడా పట్టించుకోమని చెప్పాడు. శ్రీలంకతో జరిగిన ఉత్కంఠపోరులోభారత్ ఓటమి పాలయిన సంగతి తెలిసిందే. అనంతరం రోహిత్ మీడియాతోమాట్లాడుతూ చివరి ఓవర్‌లో ఏడుపరుగులను కాపాడేందుకు అర్షదీప్ చక్కగా ప్రయత్నించాడన్నాడు. అలాగే పాక్‌పైనా ఇదేవిధంగా అద్భుతంగా బంతులు సంధించాడని అయితే క్యాచ్ వదిలేయడంతో సోషల్‌మీడియా ట్రోలింగ్ ఎదుర్కొన్నాడని అన్నాడు. నిజాయితీగా చెప్పాలంటే సోసల్‌మీడియా ట్రోల్స్‌ను అస్సలు పట్టిం చుకోం. ప్రస్తుతకాలంలో మరీ చెత్తగా వస్తున్నాయి. క్రికెట్‌లో గెలుపు ఓటములు సహజం. కొన్నిసార్లుమనం గెలుస్తాం,. మరికొన్నిసార్లు ప్రత్యర్థులు గెలుస్తారు. ఒత్తిడిసమయంలో క్యాచ్‌లు నేలపాలవుతుంటాయి. అలాగే అర్షదీప్‌కూడా క్యాచ్‌ను వదిలేసాడు. అయితే చాలా నిరుత్సాహం చెందాడు. చివరి ఓవర్‌వేసేందుకు చాలా ఆత్మవిశ్వాసంతో వచ్చాడు. ఆసిఫ్ ఆలీ వికెట్‌కూడా తీసాడు. అందుకే మానసికంగా బలంగా లేకపోతే ఆడటం కష్టం అవుతుంది. లంకపైనా ఎంతో చక్కగా బౌలింగ్‌చేసాడని రోహిత్ కితాబునిచ్చాడు. చివరి ఓవర్‌లో ఏడుపరుగులను ఇవ్వకుండా కట్టడిచేసేందుకు అర్షదీప్ ఎంతో శ్రమించాడని, ఐదో బంతివరకూ లంకను అడ్డుకున్నాడని, 19.5 ఓవర్లలో లంక 174/4 స్కోరుచేసి విజయం సాధించిందని అన్నాడు. అలాగే లంకపై 72 పరుగులుచేసిన రోహిత్‌శర్మ ఒక రికార్డు తనఖాతాలో వేసుకున్నాడు. ఆసియా కప్‌లో వెయ్యిపరుగులుచేసిన మూడో బ్యాటర్‌గా రోహిత్ 31 మ్యాచ్‌ల్లో 1016 పరుగులుసాధించాడు. రోహిత్‌కంటే ముందు సనత్‌జయసూర్య 25 మ్యాచ్‌ల్లో 1220 పరుగులు, కుమార సంగక్కర 24 మ్యాచ్‌ల్లో 1075 పరుగులు చేసారు. ఈ క్రమంలో టీమిండియా తరపున సచిన్‌సాధించిన 23 మ్యాచ్‌ల్లో 971 పరుగులు రికార్డు అధిగమించాడు.

## ప్లీజ్ నన్ను పెళ్లిచేసుకో అర్షదీప్

### ట్విట్టర్‌లో పోస్టుపెట్టిన హిమాలయ బ్యూటీ

**దుబాయి:** పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో యువపేసర్ అర్షదీప్‌సింగ్ కీలకటైమ్‌లో క్యాచ్‌మిస్‌చేయడంతో వార్తల్లో హెడ్‌లైన్స్‌లో నిలిచాడు ఆసిఫ్ ఆలీక్యాచ్‌ను వదిలేయడంతోమ్యాచ్‌మలుపు తిరిగింది. పాకిస్థాన్ ఐదు వికెట్లతో మ్యాచ్‌గెలిచింది. అనంతరం అర్షదీప్ విపరీతంగా ట్రోలింగ్‌కు గురయ్యాడు. అయితే అర్షదీప్ బౌలింగ్ పట్ల ఓ అందాల ముద్దుగుమ్మ ఫిదా అయింది. మిస్ హిమాలయ 2017 విజేత మోడల్ అయిన ప్రేక్షరాణా అనే హిమాచల్‌బ్యూటీ అర్షదీప్ అంటే పిచ్చి అభిమానం పెంచుకుంది. ఎంతంటటే ఏకంగా ట్విట్టర్‌వేదికగా ప్లీజ్ అర్షదీప్ మ్యారీమీ అంటూ కోరింది. ప్లీజ్ అర్షదీప్‌నన్ను పెళ్లిచేసుకో అంటూ అభ్యర్థించింది. అంతకు ముందుకూడా అర్షను మెచ్చుకుంటూ పోస్టులు పెట్టింది. నెటిజన్లు మాత్రం రకరకాలుగా కామెంట్లు చేస్తున్నారు. అర్షదీప్‌కు ఈ సమాచారం తెలిసిందోలేదో కానీ ఈ ముద్దుగుమ్మను చూసి నెటిజన్లు కూడా మనసు పారేసుకుంటున్నారు. అర్షదీప్ లయతప్పడంలో తప్పేముందని కామెంట్లు వెల్లువెత్తాయి. ప్రేక్ష రాణా ఇండియన్ సోషల్ మీడియా సెలబ్రిటీ. మిస్ హిమాలయ 2017లో విజేతగా వచ్చింది. స్టైలిష్ ఫోజులతో ఇన్‌స్టాలో తనపోటోలు పోస్టు చేస్తుంటుంది. ఇన్‌స్టామోడల్‌తో పాటు ఆమె యూట్యూబర్ కూడా. తన డ్యాన్స్ వీడియోలు, సాంగ్‌కవర్ విడియోలను ప్రేక్షరాణా అనే యూట్యూబ్‌ఛానల్‌లో అప్‌లోడ్‌చేస్తుంది. తన టిక్‌టాక్‌ఖాతాలో లిప్‌సింక్, డ్యాన్స్ విడియోలు కూడా అప్‌లోడ్‌చేస్తుంటుంది.



# తగ్గుతున్న భారత్ ఎగుమతులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** అమెరికా, ఐరోపా సమాఖ్య సహా ఇతర అభివృద్ధి చెందిన దేశాల నుంచి గిరాకీ తగ్గడం, భారత ఎగుమతులపై ప్రభావం చూపుతోందని పలువురు నిపుణులు తెలిపారు. ఇంజినీరింగ్, రత్నాభరణాలు వంటి రంగాలపై ఈ ప్రభావం అధికంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో పరిస్థితులు మెరుగుపడకపోతే భారత ఎగుమతులు దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ముదురుతున్న చైనా-తైవాన్ సంక్షోభం, సరఫరా వ్యవస్థలో అడ్డంకులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఆటంకంగా మారాయని వాణిజ్య నిపుణులు తెలిపారు. ఫలితంగా డిమాండ్ నెమ్మదిస్తోందని పేర్కొన్నారు. 2022లో ప్రపంచవ్యాప్తంగా సరకుల వాణిజ్య వృద్ధి అంచనాలను ప్రపంచ వాణిజ్య సంస్థ 4.7నుంచి 3శాతానికి కుదించింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో జి-20 భాగస్వామ్య దేశాల వాణిజ్య వృద్ధి నెమ్మదించిందని ఒఇసిడి ఇటీవల పేర్కొంది. రానున్న రోజుల్లో పరిస్థితులు మెరుగుపడతాయన్న ఆశతో దేశీయ ఎగుమతిదారులు వేచి చూస్తున్నారని విశ్లేషకులు పేర్కొన్నారు. ఎగుమతులు తగ్గి, దిగుమతులు పెరగడం వల్ల వాణిజ్య లోటు పెరుగుతుంది. ఇది దేశీయ కరెన్సీపై ఒత్తిడిని పెంచుతుంది. ఉద్యోగ కల్పనపై కూడా ప్రభావం చూపుతుంది. ఆగస్టులో సరకుల ఎగుమతులు 1.15శాతం తగ్గి 33 బిలియన్ డాలర్లకు చేరింది. అదే సమయంలో దిగుమతుల బిల్లు37శాతం పెరిగింది. ఆగస్టులో ఇంజినీరింగ్, రత్నాభరణాలు, రెడీమేడ్ సహా ఇతర వస్త్రాల రంగంలో ఎగుమతుల వృద్ధి పడిపోయింది. 2021-22లో మొత్తం దేశీయ ఎగుమతుల విలువ 419బిలియన్ డాలర్లు. దీంట్లో 25 శాతం వాటా ఇంజినీరింగ్‌ఉత్పత్తులది. వరుసగా రెండో నెల అయిన ఆగస్టు వీటి ఎగుమతులు 14.5శాతం తగ్గి 8.25 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. అదే సమయంలో రత్నాభరణాల ఎగుమతులు 4శాతం తగ్గి 3.3 బిలియన్ డాలర్లకు చేరాయి.



## వాణిజ్యం

## 20శాతం దిగువకు మెటల్ సూచి


**ముంబై, సెప్టెంబరు 7:** మెటల్ స్టాక్‌ల మెరుపులు ఇటీవల చాలా వరకు క్షీణించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. గత మూడు నెలల్లో, బిఎస్ఇ మెటల్ ఇండెక్స్ 20శాతం కంటే ఎక్కువ పడిపోయింది. ఇదే సమయంలో బిఎస్ఇ సెన్సెక్స్ కేవలం 2శాతం మాత్రమే తగ్గడం విశేషం. ఈ నేపథ్యంలో జులై నెలలో ఈ రంగంలో కాస్త వెలుగు కనిపించినా ఈ రికవరీ ఎంత బలంగా ఉంది, ఇది ఎక్కువ కాలం కొనసాగుతుందా అనే అనుమానాలు అందరిలో ఉన్నాయి. మెటల్ స్టాక్స్ అమ్మేసుకోవడానికి చాలా కారణాలు ఉన్నాయి. అన్నింటిలోకి మొదటిది ద్రవ్యోల్బణం. చాలాదేశాలలో, ద్రవ్యోల్బణం రేటు దశాబ్దాల స్థాయి కంటే ఎక్కువగా ఉంది. వాస్తవానికి కరోనా తర్వాత గత రెండేళ్లలో చాలా దేశాలు ఆర్థిక వ్యవస్థలో నగదు ప్రవాహాన్ని పెంచాయి.



ఆర్థిక వ్యవస్థలో మందగమనం, చైనా నుంచి తక్కువ, అనిశ్చిత మెటల్ డిమాండ్, మాంద్యం పరిస్థితి వంటి అనేక కారణాల వల్ల గ్లోబల్ డిమాండ్ ప్రభావితమైంది. ఇదే సమయంలో యుఎస్ సెంట్రల్ బ్యాంకు అనేక సార్లు వడ్డీరేట్లను పెంచింది. సింపుల్‌గా చెప్పాలంటే వీటన్నింటి వల్ల లోహాల ధరలు తగ్గుముఖం పట్టాయి. దీంతో మెటల్ కంపెనీల షేర్లు ఒక్కసారిగా కుప్పకూలాయి.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 7:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఉదయం ప్రతికూలంగా ట్రేడింగ్‌ను ప్రారంభించిన సూచీలు ఏ దశలోనూ లాభాల్లోకి ఎగబాకపోయాయి. అయితే ఇంట్రాడే కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో నష్టాలు కొంతమేర పరిమితం అయ్యాయి. కానీ సూచీలకు పూర్తిస్థాయిలో లాభాల్లోకి వచ్చేంత కొనుగోళ్లు మాత్రం జరగ



లేదు. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు దేశీయ సూచీలపై ప్రభావం చూపాయి. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు రేట్లను పెంచడం, ఆర్థిక మందగమన భయాలు అలముకోవడం మార్కెట్లపై ప్రభావం చూపుతున్నాయి. చైనాలో మరోసారి లాక్‌డౌన్‌లు అమల్లోకి రావడం కూడా మార్కెట్లకు ప్రతికూలంగా మారింది. సెన్సెక్స్ ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో 58,789.26 పాయింట్ల వద్ద ఆరంభమై చివరికి 168.08 పాయింట్లు పుంజుకొని 59,028.91 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 31.20 పాయింట్లు నష్టపోయి 17,624.40 పాయింట్ల వద్ద స్థిరపడింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, విప్రో, సన్ ఫార్మా, బజాజ్ ఫైనాన్స్, టిసిఎస్, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, టైటాన్ కంపెనీ, నెస్లే ఇండియా, డాక్టర్ రెడ్డీస్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి, స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా స్టీల్, హెచ్‌డిఎఫ్‌సి, ఎన్‌టిపిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, టెక్ మహీంద్రా వంటి షేర్లు క్షీణించాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.79.88 వద్ద నిలిచింది.

## వడ్డీరేట్లు పెంచిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు

**ముంబై, సెప్టెంబరు 7:** ప్రైవేట్ రంగానికి చెందిన దేశీయ దిగ్గజ బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. రుణ రేట్ల పెంచుతున్నట్లు వెల్లడించింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు (ఎంసిఎల్ఆర్)ను పెంచేసింది. అన్ని టెన్యూర్లలోని రుణాలకు ఇది వర్తిస్తుంది. ఎంసిఎల్ఆర్ రేటు 10 బేసిస్ పాయింట్ల మేర పెరిగింది. రేట్ల పెంపు నిర్ణయం 2022 సెప్టెంబరు 7 అంటే బుధవారం నుంచే అమల్లోకి వస్తుంది. బ్యాంకు ఎంసిఎల్ఆర్ రేటు పెంచడం వల్ల రుణ గ్రహీతలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది. కొత్తగా లోన్ తీసుకునే వారిపై ఎఫెక్ట్ ఉంటుంది. అలాగే ఇప్పటికే హెచ్‌డిఎఫ్‌సి



బ్యాంకు నుంచి లోన్ పొందిన వారిపై కూడా ప్రభావం ఉంటుంది. హోమ్‌లోన్స్, వెహికల్ లోన్స్ సహా ఎంసిఎల్ఆర్ రేటు ప్రాతిపదికన రుణం పొందిన వారం దరిపైనా తాజా నిర్ణయంతో ప్రభావం పడబోతోంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు యేడాది ఎంసిఎల్ఆర్ రేటు 8.2 శాతానికి చేరింది. ఓవర్‌నైట్ ఎంసిఎల్ఆర్ 7.9శాతానికి పెరిగింది. సాధారణంగా యేడాది ఎంసిఎల్ఆర్ రేటుకు అధిక ప్రాధాన్యం ఉంటుంది. బ్యాంకులు ఈ రేటు ప్రాతిపదికనే రుణ రేట్లను నిర్ణయిస్తాయి. ఈ రేటుకు కొంత ప్రీమియం కలిపి రుణాలపై వడ్డీరేట్లను డిసైడ్ చేస్తాయి. కాగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు గత నాలుగు నెలలుగా వడ్డీరేట్లను పెంచుకుంటూనే వచ్చింది. ఈ కాలంలో రేట్ల పెంపు 10 నుంచి 15 బేసిస్ పాయింట్ల వరకు ఉంది. మళ్లీ ఇప్పుడు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మరోసారి రుణ రేట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 106 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 128 |
| విత్ స్కిన్ | (with skin) | 186 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 211 |

## ఆర్‌సిఎఫ్ టార్గెట్ ప్రైస్ రూ.117 !

### ఐసిఐసిఐ అంచనా

**ముంబై, సెప్టెంబరు 7:** దేశీయ బ్రోకరేజ్, పరిశోధనా సంస్థ ఐసిఐసిఐ సెక్యూరిటీ ఓ పిఎస్‌యు స్టాక్‌పై డిటైల్డ్ రిసెర్చ్ రిపోర్ట్ విడుదల చేసింది. పిఎస్‌యు ఎరువులలో రాష్ట్రీయ కెమికల్ అండ్ ఫెర్టిలైజర్ (ఆర్‌సిఎఫ్)పై నిర్మాణాత్మకంగా ఉందని పేర్కొంది. ఎందుకంటే ఎరువుల స్టాక్ గత కొద్ది సంవత్సరాల నుంచి పడిపోతున్నా సరఫరా లైన్‌కంటే ఎక్కువ బ్రేక్ అవుట్‌ను సృష్టించిందని తెలిపింది. ఈ షేరు గత 18 నెలల శ్రేణి కంటే ఎక్కువ బ్రేక్ అవుట్‌ను ఉత్పత్తి చేసే దశలో ఉందని వివరించింది. తద్వారా కొత్త ప్రవేశ అవకాశాన్ని అందిస్తోందని, ఇటీవలి కన్సాలిడేషన్ ఆధారంగా 20 నెలల ఇఎంఎ వద్ద ఉందని తెలిపింది. దాదాపు మూడు నెలల కాలపరిమితులతో రూ.117 స్థాయిల వైపు వెళ్తుందని బ్రోకరేజ్ అంచనా వేస్తోంది. రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (ఆర్‌సిఎఫ్‌ఎల్) ప్రముఖ ఎరువులు, రసాయనాల తయారీ సంస్థగా ఉంది. దీనిలో భారత ప్రభుత్వం 75 శాతం వాటా కలిగి ఉంది. సంస్థ 1997లో మినీరత్న హోదాను పొందింది. దీనికి రెండు ఆపరేటింగ్ యూనిట్లు ఉన్నాయి. ఒకటి ముంబైలోని ట్రాంబేలో, మరొకటి రాయ్‌గఢ్ జిల్లా వద్ద ఉంది. ఆర్‌సిఎఫ్ యూరియా, కాంప్లెక్స్ ఎరువులు, బయో ఎరువులు, సూక్ష్మ పోషకాలు, నీటిలో కలిగే ఎరువులు, మట్టి కండీషన్లు మరియు అనేక రకాల పారిశ్రామిక రసాయనాలను తయారు చేస్తుంది. బుధవారం నాటికి ఆర్‌సిఎఫ్ షేరు ధర 102.80 రూపాయల వద్ద, కాగా ఐసిఐసిఐ సెక్యూరిటీస్ దీనికి టార్గెట్ ప్రైస్ 117 రూపాయలుగా అంచనా వేస్తోంది.



## క్లీన్ ఎనర్జీలో రూ.5.60లక్షల కోట్లు పెట్టుబడులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** 2030 నాటికి క్లీన్ ఎనర్జీ రంగంలో రూ.5.60 లక్షల కోట్ల పెట్టుబడుల్లో భాగంగా మూడు గిగా ఫ్యాక్టరీలను నిర్మించనున్నట్లు ఆసియా అత్యంత సంపన్నుడైన గౌతమ్ అదానీ బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. సోలార్ మాడ్యూల్స్, విండ్ టర్బైన్లు, హైడ్రోజన్ ఎలక్ట్రోలైజర్ల తయారీ కోసం ఈ గిగా ఫ్యాక్టరీలను ఏర్పాటు చేస్తామన్నారు. అదానీ గ్రూపు సంస్థ 2030 నాటికి ప్రపంచంలోనే అగ్రగామి పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిదారుగా మారాలని లక్ష్యంగా పెట్టుకున్న విషయం విదితమే. అ క్రమంలోనే క్లీన్ ఎనర్జీ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులను పెంచుతోంది. అదానీ గ్రూప్ ఇదివరకు ప్రకటించిన 70 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు కట్టుబడి ఉంది. కొత్తగా ఏర్పాటు చేయబోయే మూడు గిగా ఫ్యాక్టరీల ద్వారా ప్రపంచంలోనే అత్యంత విలువైన గ్రీన్ ఎనర్జీ సంస్థగా నిలువనున్నామని ఓ కార్యక్రమంలో అదానీ తెలిపారు. దీనివల్ల అదానీ గ్రూపునకు ప్రస్తుతం ఉన్న పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి 20 గిగావాట్ల సామర్థ్యం 45 గిగావాట్లకు పెరుగుతుందని, అంతేకాకుండా 2030 నాటికి 30 లక్షల టన్నుల హైడ్రోజన్ ఉత్పత్తి లక్ష్యం చేరకుంటామని ఆయన వివరించారు. కాగా దేశీయ రెండవ అత్యంత సంపన్నుడు, రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ కూడా ఇటీవల క్లీన్ ఎనర్జీ రంగం పెట్టుబడుల్లో భాగంగా ఐదో గిగా ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించిన విషయం విదితమే.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14